80

సృజన

జూన్ 1978

ఆధునిక సాహిత్య వేదిక

మాసపత్రిక

సరోజ్ దత్తా కవితలు

సాహిత్య విమర్శ

ప్రేమ్‌చంద్ - సైద్ధాంతిక అవగాహన

దళిత్ సాహిత్యోద్యమం

కథలు

రాజీ - అల్లం రాజయ్య

గుండెను చిక్కుళ్ళు - హ్యాంగ్ స్యా

చావు కూడా బతుకు కంటె విలువైన త్యాగంగా - కిరణ్

సినిమా

నీనా శివ్‌దాసానీ - 'ఛత్రిభంగ్'

ఇంకా అందరూ సరికొత్త కవుల పాటలు, కవితలు,
సమీక్షలు— విరసంపై చర్చ

నిర్వహణ

'సాహితీ మిత్రులు'

సంవత్సర చందా రు. 15

ఈ సంచిక రూ. 1-50

సృజన వద్ద ప్రస్తుతం దొరుకుతున్న పుస్తకాలు

1.	తెలంగాణ పోరాట పాటలు - 2వ భాగం	4-00
2.	గమ్యం - చెరబండరాజు	2-00
3.	మావో రచనలు - మొదటి భాగం	15-00
4.	అరసం కాయకల్ప చికిత్స? - కె.వి.ఆర్.	1-25
5.	పొలికేక - వంగపండు ప్రసాదరావు	2-50
6.	క్రాంతి కిరణాలు - పాటలు	1-50
7.	చైతన్య - విముక్తి పాటలు	1-00
8.	తెలంగాణ వీరయోధులు - బుర్రకథ - తిరునగరి రామాంజనేయులు	0-60
9.	చెల్లీ చెంద్రమ్మ - ఒగ్గుకథ - ఎ. ఎల్. చిత్రలేఖ	0-40
10.	ప్రజలు విప్లవాన్ని కోరుతున్నారు - విప్లవం కుట్రకాదు ప్రభుత్వంపై విప్లవ రచయితల చార్జిషీటు	0-30
11.	పోరాటాల శ్రీరాములు - పరిటాల శ్రీరాములు రచనల సంకలనం	0-75
12.	ప్రపంచ చరిత్ర ఎందుకు చదవాలి? చరిత్ర పాఠాలు	0-40
13.	జననం - కవితలు - నర్సింగరావు	2-50
14.	స్వేచ్ఛ - జెయిలు కవితలు - వరవరరావు	2-50
15.	మా పల్లె - నవల - చెరబండరాజు	4-00
16.	ప్రజా పంథా - మార్క్ సెల్డర్	0-50
17.	మావో మూడు ప్రపంచాల సిద్ధాంతం	1-50
18.	గోథా కార్యక్రమం	1-75
19.	క్రాంతి వ్యాసాలు	1-50
20.	సోవియట్‌లో పెట్టుబడిదారీ పునరుద్ధరణ	6-00
21.	విమర్శలు - ఆత్మవిమర్శ - కె.వి.ఆర్.	0-40
22.	జన్మహక్కు - చెరబండరాజు	1-50
23.	జైలు కోకిల - కె.వి.ఆర్	3-00
24.	డిటెన్యూ డైరీ - కె.వి.ఆర్	20-00
25.	గౌరమ్మ కలలు - చెరబండరాజు	1-00
26.	భూమిభాగోతం - నృత్య నాటకం - వంగపండు ప్రసాదరావు	1-00

4-00
2-00
15-00
1-25
2-50
1-50
1-00
0-60
0-40
0-30
0-75
0-40
2-50
2-50
4-00
0-50
1-50
1-75
1-50
6-00
0-40
1-50
3-00
20-00
1-00
1-00

సృజన

ఆధునిక సాహిత్య వేదిక

మాసపత్రిక

80

జూన్ 1978

రచనలకోసం విజ్ఞప్తి

ఆర్థిక ఇబ్బందులు, నిర్వహణా సమస్యలతోపాటు సృజన రచనల విషయంలో కూడ తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్నది. కళా విలువలులేని నినాదప్రాయమైన పాటలు, కవితలు, మూసలోపోసిన ఫార్ములా పద్ధతి కథలు, ఇతర భాషల్లోని మంచి రచనలకు (చెడ్డ) అనువాదాలు తప్ప మౌలికమైన, ఉత్తేజకరమైన కనీసం తృప్తికరమైన రచనలు రావడంలేదు. ముఖ్యంగా సాహిత్య విమర్శ, సమీక్షలు, మౌలికమైన సృజనాత్మక రచనలు కరువయినాయి. ఉత్తమమైన రచనలు పంపించి ప్రజా సాహిత్య ప్రమాణాలు ఉన్నతంగా కాపాడడంలో సృజనకు ఇతోధికంగా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

— 'సాహితీ మిత్రులు'

SṚJANA is commended for use in Public Libraries in the State by the Director of Public Libraries, Andhra Pradesh, Hyd. Vide Ref. No. 182/A4/67, dated 22-9-1967.

నిర్వహణ

'సాహితీ మిత్రులు'

సంవత్సర చందా రు. 15 ఈ సంచిక రూ. 1-50

సృజన

జూన్ 1978 మాసపత్రిక 80

Edited, Printed & Published by P. Hemalatha for 'Sahithee Mithrulu'
Printed at Warangal Printing Press, J.P.N. Road, Warangal - 506 002
for Venkataramana Mudranalayam, Warangal
Working Editor: Varavararao

విరసం మహాసభలు

ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత తొలిసారిగా విప్లవ రచయితల సంఘం ఆరవ రాష్ట్ర మహాసభలను ప్రకాశం జిల్లా చీరాలలో మూడు రోజుల పాటు విజయవంతంగా జరుపుకున్నది. ఈ సభలలో పేర్కొనదగిన విశేషాలు– సాహిత్య సాంస్కృతిక రంగాల్లో కృషిచేస్తున్న ఇతర ప్రజాతంత్ర శక్తుల్ని వ్యక్తుల్ని కలుపుక రావాలన్న ప్రయత్నం. చరిత్రాత్మకమైన మేడే రోజు చీరాల చేనేత కార్మికులు, ఇతర కార్మికవర్గాలతో కలిసి విరసం నిర్వహించిన బహిరంగసభలో ప్రజాకవి కాళోజీ కూడ పాల్గొన్నాడు. విరసం కార్యవర్గ సమావేశాల్లోనూ, సర్వసభ్య సమావేశాల్లోనూ, చివరకు ప్రతినిధుల ముందు చదవబడిన కార్యదర్శి నివేదికలోనూ విమర్శకన్నా ఆత్మవిమర్శకు చిత్తశుద్ధితో కూడిన ప్రాధాన్య మివ్వబడింది. విప్లవ రచయితల సంఘాన్ని గ్రూపు రాజకీయాలకు బలి పెట్టకుండా విప్లవాశయం సమున్నతమయిన జెండాగా, గుండెకాయగా నిలుపుకోవాలన్నది నిజమయిన ఆకాంక్షగా వ్యక్తమయింది. ఈ ఆశయాన్నీ ఆకాంక్షనూ సైద్ధాంతిక అవగాహనతో పదనుపెట్టుకోవడానికా అన్నట్లు మూడు రోజులూ సాహిత్యము, ప్రజాపోరాటాలు, సంస్కృతి, చరిత్ర, ఆర్థిక రంగము, చారిత్రిక భౌతికవాదము, ప్రజాకళలు మొదలయిన అంశాలపై ప్రతినిధుల కోసం, 'సాహిత్య పాఠశాల'గా సభలు జరిగాయి. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ కొత్తవాళ్ళు యువకులూ. ఈ విశేషాల దృష్ట్యా విరసం విప్లవ సాహితీ సాంస్కృతిక రంగాల్లో ఈనాటి విప్లవ పరిస్థితుల కనుగుణమైన పాత్ర నిర్వహించడంలో బలంగా ముందడుగువేసే శక్తినీ, సామగ్రినీ సమకూర్చుకునే ప్రయత్నంలో ఆశావహమైన ఫలితాలను ఈ సభలద్వారా సాధించిందనే చెప్పవచ్చు.

భార్గవా కమీషన్

భార్గవా కమిషన్‌ను రద్దుచేయాలని చెన్నారెడ్డి ప్రభుత్వం కుట్రచేస్తున్నది. భార్గవా కమీషన్ నత్తనడక నడుస్తున్న మాట నిజమే– షా కమీషన్‌లాగానో, కనీసం ముక్తదార్ కమీషన్‌లాగానో చురుకుగా వేగవంతంగా ఒక కమీషన్‌లా కాకుండా ఏళ్లూ పూళ్లూ పట్టే కోర్టు కేసుల్లాగే నడుస్తూ దాదాపు ఒక ఏడాది గడువులో ఒక్క కేసుకూడ పూర్తిచేయని మాట కూడ నిజమే, కాని ఈ పద్ధతిలోనయితే భార్గవా కమీషన్ పని పూర్తి కావడానికి ఎన్నో ఏళ్లు పడుతుంది కాబట్టి అసలు కమీషన్‌నే రద్దుచేయాలనేది పరిష్కారం కాదు. ఆ మాటకొస్తే సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇతర కోర్టుల ముందు వేలాది కేసులు ఎన్నో ఏళ్ళుగా పడివున్నాయి. (స్పెషల్‌కోర్టు వేసి విచారణ జరుపు

తున్న సికిందరాబాదు కుట్రకేసు నాలుగు సంవత్సరాలుగా వేసిన చోట గొంగడిలా వుంది.) వీటికి పరిష్కారం ఆ కోర్టులను రద్దుచేయడమేనని చెన్నారెడ్డి అనగలడా? నిజానికి ఆయన ఉద్దేశమూ ఆశయమూ అది కాదుకూడ. రాష్ట్రంలో 1969 నుంచి 77 దాకా నక్సలైట్ల పేరుతో 'సంఘర్షణ' లో చనిపోయారన్న సాకుతో 350 మంది విప్లవకారులను, సానుభూతి పరులను, ప్రజలను కాల్చిచంపిన వెంగళరావు ప్రభుత్వం ఆయన పోలీసులు హంతకులని కనీసం 80 నుంచి 100 మంది విషయంలో తార్కుండే కమిటీ సాక్ష్యాధారాలతోసహా నిరూపించింది. ఇప్పటి వరకు విచారింపబడిన కామ్రేడ్స్ జనార్దన్, జంపాల ప్రసాద్‌ల 'ఎన్‌కౌంటర్'ల విషయంలో కూడ పోలీసులు హంతకులుగా దాదాపు రుజువయింది. ఇది పోలీసుల గుండెనిబ్బరాన్ని (పాశవిక అహంకారాన్ని) చెదరగొట్టడమే కాదు, అందువల్ల వాళ్లు ఈ దోపిడీ పాలకవర్గం కావలి కుక్కలుగా విశ్వాసంతో పని చేయలేరని, దానితో తమ సింహాసనాలు కూలిపోతాయని పాలకవర్గాలకు భయం పట్టుకున్నది. నల్లకుంట పోలీసు స్టేషన్‌లో రమేజాబీ మానభంగం, ఆమె భర్త అహ్మద్ హుస్సేన్ హత్య సంఘటనలపై నగరంలోనూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రదర్శించిన పోలీసు వ్యతిరేకతకూడా పాలకవర్గాల తాజాబంటు చెన్నారెడ్డి పిక్కబెదురుకు కారణమైంది. వెంగళరావును, ఆయన ఉసికొల్పిన వేట కుక్కలను కాపాడకపోతే ఇవాళ ఆ పోలీసు వ్యవస్థ తనకే సహకరించదని తేలిపోయింది. అందుకే భార్గవా కమీషన్‌ను రద్దుచేసి మళ్ళా పోలీసుల అత్యాచారాలకు, హత్యాచారాలకు లైసెన్సు ఇవ్వాలని సంకల్పించుకున్నాడు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వ వ్యతిరేక ప్రజాఉద్యమాల్లో ఉగ్రవాదుల 'చెయ్యి' వుందని 'ప్రతిపక్షా'లకు బెదురుపెట్టి ప్రజలమీద తన దౌర్జన్యహస్తం ప్రయోగిస్తున్నాడు. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత ఎమర్జెన్సీ అత్యాచారాల విచారణ గురించి, రాష్ట్రంలో ఎన్‌కౌంటర్‌లో నక్సలైట్ల మరణం పేరుతో జరిపిన పోలీసుల హత్యాకాండ గురించి, బేషరతుగా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, పోలీసు క్యాంపులు ఎత్తివేయాలని, కల్లోలిత ప్రాంతాలను రద్దుచేయాలని- మొదలయిన ప్రజాతంత్ర హక్కుల గురించి వచ్చిన ప్రజా ఉద్యమాన్ని పేరుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిందే అయినా ఆ ప్రజా ఉద్యమమూ, తార్కుండే కమిటీ కృషి కూడ కారణంగా ఏర్పడిన భార్గవా కమీషన్‌ను రద్దుచేయడం ద్వారా దెబ్బతీయ దల్చుకున్నది రాష్ట్ర ప్రభుత్వం. ఈ కుట్రను ఆరంభంలోనే ప్రజలు తమ సంఘటితమైన ప్రతిఘటనద్వారా బద్దలుచేయాలి.

– సంపాదకుడు

ప్రేమ్‌చంద్ - సైద్ధాంతిక అవగాహన

ప్రేమ్‌చంద్ రచనలను విశ్లేషించి స్పష్టమయిన అంచనా యివ్వడంలో హిందీ సాహిత్య విమర్శ విఫలమయింది. కొంతమంది విమర్శకులు వాస్తవ దృక్పథాన్ని అనుసరిస్తే, చాలమంది ముందే ఏర్పరుచుకున్న అభిప్రాయాలతో బేరీజు వేయబోయారు. ఒకవర్గం ఆయనను సంస్కరణవాది, భావవాది అని పిలిచింది. మరికొంతమంది ఆయన అచ్చమయిన గాంధేయుడు అని నిరూపించడానికి తమ కాలమంతా వెచ్చించారు. ఇద్దరినీ విలదీసి ప్రశ్నించినపుడు ఒక మధ్యేమార్గం చోటుచేసుకొని ఆయనను 'ఆదర్శ వాస్తవ వాది' అని చిత్రీకరించింది. ఈ ఆకర్షణీయమయిన పారిభాషిక తొడుగులన్నింటినీ పక్కనబెట్టి ప్రేమ్‌చంద్ సాహిత్యాన్ని అధ్యయనంచేస్తే ఈ అంచనాలేవీ నిలవవు. అయితే ఈ 'స్థాపించబడిన' దృక్పథాలు ప్రేమ్‌చంద్ సాహిత్యాన్ని సరిగా అర్థంచేసుకోకుండా వుండడానికి మాత్రం బాగా ఉపయోగపడతాయి. జాతీయ ఉద్యమం గురించి, అప్పటి ప్రజల జీవితం గురించి ఆయన అంచనా చాల శక్తివంతమయిన, సాధికారికమయిన అంచనాల్లో లెక్కించదగింది; ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, విజయాలు, అపజయాలు, అన్యాయం, దోపిడీ, ధైర్యం, పిరికితనం, ప్రత్యేకించి గ్రామీణ భారత సమష్టి జీవితం, రైతు వివేకం, వెనులుబాటుతనం (non-conformism), త్యాగం ఇవన్నీ వాస్తవికతపట్ల అత్యంత శ్రద్ధాసక్తులతో ఆయన చిత్రించాడు.

వివిధ వర్గాల స్వభావం గురించి ప్రేమ్‌చంద్ అవగాహనకు హిందీ సాహిత్యంలో సాటి రాగల రచనలు చాల తక్కువ. భూస్వాములు, రాజులు, పెట్టుబడిదారులు, వ్యాపారులు. భూస్వాముల ఏజెంట్లు, పట్వారీలు, పోలీసులు, చిన్న చిన్న కోర్టు అధికారులు, వలసవాద నిరంకుశాధికారులు– వీళ్ళంతా ఆయన రచనల్లో నిజ జీవితంలో వాళ్ళ వర్గాలకు ప్రతినిధులుగా సాక్షాత్కరిస్తారు. భిన్నమయిన సామాజిక స్థాయిల వర్గాల గురించి యింత సమగ్రమయిన పరిచయం భారతీయ రచయితల్లో చాల తక్కువ మందికి వున్నది. వర్గాల అంతస్సంబంధాల చిత్రఫలకం (క్యాన్వాస్) ను చిత్రించడానికి ఆయన చాల విశాల చట్రాన్ని నిర్మించుకుంటాడు. ఆయన నవలల్లో ధనిక, పేద రైతులు, భూమిలేని కష్టజీవులు, చిన్నచిన్న దుకాణాదారులు, వ్యాపారస్తులు– అందరూ తమకు ఉచితమయిన చోటు తాము పొందారు. వాళ్ల ధోరణిలో వాళ్ళు మనుషులు. వాస్తవంలో ప్రేమ్‌చంద్ దోపిడీకి గురయిన ప్రజలపట్ల కేవలం సానుభూతిపరుడు మాత్రమేకాదు, ఆయన వాళ్ళపక్షం వహిస్తాడు. అట్లని వాళ్ళ లోపాలపట్ల ఆయన అంధుడు కాదు.

ప్రేమ్‌చంద్‌ను నిజంగా అభ్యుదయ రచయిత అని పిలవవచ్చును. ఆయన సమకాలీనులతో పోల్చినపుడు (వాళ్ళకు భిన్నంగా) ఆయన సాహిత్యం రెండు దశాబ్దాలకు పరచుకొని స్పష్టమయిన పరిణతి స్వభావాన్ని సంతరించుకుంది. రానురాను శక్తివంతమూ, సమగ్రమూ అయింది. రచయిత సైద్ధాంతిక, రాజకీయ పరిణతిని ప్రదర్శిస్తూనే ఆయన సాహిత్యం 'సేవాసదన్' నుంచి 'గోదాన్'[1] దాకా జాతీయోద్యమం గురించి సాధికారికమయిన అంచనా నిస్తుంది. ఆయన ఆర్యసమాజం యింకా యితర సంస్కరణోద్యమాలతో ప్రారంభమై గాంధేయ రాజకీయాలు, తాత్వికసరళి అనీబిసెంట్ దివ్యజ్ఞానం (థియోసఫీ) గుండా గడచి చివరకు జమీందారీ విధానము, దానికి వ్యతిరేకంగా రైతాంగము, భూమిలేని వ్యవసాయ కార్మికులు చేసే పోరాటాలు అనే వాస్తవాన్ని కళ్ళముందు చూసాడు. దానితోపాటు దేశంలో పెట్టుబడిదారీ సంబంధాలు దినదినం పెరుగుతున్న వాస్తవం కూడ చూసాడు. దానితో వర్గరహిత సమాజ స్థాపనను సమర్థించే వైఖరికి అనుకూలంగా సాగిపోయాడు.

'సేవాసదన్' లో యింకా యితర చాల చిన్న కథల్లో ఆర్యసమాజ్ సంస్కరణోద్యమ కార్యకలాపాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. కాని సహాయ నిరాకరణోద్యమం తర్వాత ఆర్యసమాజ్ 'శుద్ధి' కార్యక్రమాన్ని పెద్దయెత్తున ప్రారంభించినపుడు అది జాతీయ ప్రయోజనానికి హానికరమని ఆయన బహిరంగంగా వ్యతిరేకించాడు. "నాకు సమయమే మాత్రం మిగలడం లేదు గనుక నేను దాదాపుగా ఉర్దూలో రాయడం ఆపేసాను; కాని 'మల్కాన శుద్ధి' ప్రయత్నం గురించి ఒక చిన్న రచన చేస్తున్నాను. నేనీ ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. మీకీ రచనను మూడు నాలుగు రోజుల్లో పంపిస్తాను. ఈ రచనను చూసి ఆర్య సమాజీయులు ఆందోళన చేస్తారన్న విషయంలో సందేహంలేదు. అయినా మీరు దీనికి 'జమానా'[2] లో చోటిస్తారని ఆశిస్తాను" అని ఆయన మున్షిదయాళ్ నారాయణ్‌కు రాసాడు.

యుగసంధి :

ఆయన 'కాయకల్ప్' నవలలో దివ్యజ్ఞాన సిద్ధాంత ప్రభావంకూడ కనిపిస్తుంది. కాని అందులో కేంద్ర వస్తువు మాత్రం జమీందారీ వ్యవస్థ తాత్కాలిక శైథిల్యానికి

1. ప్రేమ్‌చంద్ ప్రముఖ రచనలు, వాటి తేదీలు : సేవాసదన్ (1918), ప్రేమాశ్రమ్ (1920), కాయకల్ప్ (1925), రంగభూమి (1927), గబన్ (1930), కర్మభూమి (1932), గోదాన్ (1936)

2. ప్రేమ్‌చంద్ ఔర్ గోర్కీ - 1955 [పేజీ 26] సంపా: శచీరాణి గుర్తు.

సంబంధించింది. భూస్వాములకు భూమిలేని వారికి మధ్యన పోరాటానికి సంబంధించింది. దీనితో పోల్చినపుడు (ఈ ప్రధాన వస్తువుతో పోల్చినపుడు) రాణీ కమల, ఆమె భర్త పునర్జన్మల చిత్రణ చాల అతుకులుగాను అప్రధానంగానూ వెలవెల బోతుంది. మూడు వందల పేజీలు గడచిన తర్వాత ఇదేదో మధ్యన దూర్చిన దానివలె కనిపిస్తుంది. ఈ నవల మౌలిక నిర్మాణానికి యీ (పునర్జన్మల) వృత్తాంతంతో అసలు పెద్ద సంబంధ మేమీలేదు.

ప్రేమ్‌చంద్ గాంధీపైన, ఆయన రాజకీయాలపైన చాల గొప్ప ఆశలు పెట్టు కున్నాడు అనడంలో సందేహమేమీ లేదు. కాంగ్రెసు సభ్యుడుగా, గాంధీ యిచ్చిన పిలుపు నందుకొని, 22 సంవత్సరాలు చేసిన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులు కోవడానికి ఆయన అసలు సంకోచించనే లేదు. ఆయన గాంధీ వ్యక్తిత్వంతో కూడా బాగా ప్రభా వితుడయ్యాడు. కాని కాలం గడచినకొద్దీ ఆయన గాంధేయ రాజకీయాల్లో విశ్వాసాన్ని కోల్పోతూ వచ్చాడు. నిజానికి కార్మిక కర్షక విముక్తికి సత్యాగ్రహాన్ని ఒక ఆయుధంగా ఆయన ఎప్పుడూ అంగీకరించలేదు: "సత్యాగ్రహం అన్యాయాన్ని తొలగించ గలుగు తుందనే విశ్వాసం తప్పనే విషయం నిస్సందేహంగా నిరూపించబడింది." 3 అని ఆయన 1920 లోనే చెప్పాడు. జాతీయ స్వాతంత్ర్యం కోసం ఆయన గాంధీని బలపర చినా మౌలికాంశాలపై ఆయనెన్నడూ ఆయనతో అంగీకరించలేదు: (ఆమౌలికాంశాలు ఏమిటంటే) దేవుడు, మతము, అహింస, వర్గసామరస్యము, ధర్మకర్తృత్వమువంటి విషయాల్లో చిత్రమయిన గాంధేయ భావాలు పెట్టుబడి దారులకు కార్మికులకు మధ్యన గాంధీ ఉండదగునని ప్రతిపాదించిన (ఊహాత్మక) సంబంధాలు. మొదట్లో ప్రేమ్ చంద్ "హృదయ పరివర్తన" అనే గాంధేయ దృక్పథంపై ఖచ్చితంగా తక్కువ విశ్వా సమే ఉంచాడు, కాని ఇంకా తర్వాత రోజుల్లో దానర్థం వర్గసామరస్య రాజకీయాలు తప్ప మరేమీ కాదని గ్రహించాడు. అంతేకాదు ఆయన బహిరంగంగానే 'నేను గాంధేయుణ్ణి కాను' అని ప్రకటించాడు. 4

ఆయన సైద్ధాంతిక పరిణతి ఇంకా అస్పష్టంగానే వున్నదని చెప్పదగిన రోజుల్లో కూడ ఆయన సామ్యవాదం పట్ల ఖచ్చితంగా ఆకర్షింప బడ్డాడు. 1919 లో దయానారా

---

3. ప్రేమాశ్రమ్ [పేజీ 227]

4. మరాఠీ రచయిత టి. టికేకర్‌తో చర్చ - ప్రేమ్‌చంద్ ఏక్ అధ్యయన్ [ఒక అధ్యయనం] అనే రాజేశ్వరగురు పుస్తకం [1958] నుంచి [పేజీ 101]

యణ నిగమ్ కు రాసిన లేఖలో ఆయనిట్లా ప్రకటించాడు: "నేనిప్పుడు దాదాపుగా బోల్షివిక్కు విశ్వాసాలను ఆమోదిస్తున్నాను." 5

యుగ చైతన్యాన్ని స్పష్టంగా చిత్రించిన అరుదయిన రచయితల్లో ప్రేమ్‌చంద్ ఒకడు. ఒక యుగ ఔన్నత్యానికి, పతనానికి, దాని వివిధ రాజకీయ, ఆర్థిక, సాంఘిక, (పరిణామ) దశలకు ఆయన సాహిత్యం చారిత్రిక సాక్ష్యం. దోపిడి చేయబడుతున్న అణచివేయ బడుతున్న ప్రజలపట్ల సానుభూతిభావం మాత్రమేకాదు, దోపిడివర్గాలపట్ల ఆయన ప్రయోజనాత్మకమయిన ద్వేషాన్ని, అసహ్యాన్ని ప్రదర్శిస్తాడు. గ్రామీణ భారతంలో వర్గ పోరాట పురోగమనాన్ని చిత్రిస్తాడు. అంతేకాదు, ఈస్థితికి కారణా లేమిటో ఆయన సైద్ధాంతిక స్థాయిలో వెతకడానికి ప్రయత్నిస్తాడు. ఫలితంగా, కాలం గడచినకొద్దీ, దోపిడీనుంచి స్వేచ్ఛ పొందిన సమాజం, అనే లక్ష్యం ఆయన రచనల్లో ఆకృతిపొంది రాను రాను దృఢంగా వేళ్ళూనుతుంది.

"మనిషి తనశ్రమ ఆధారంగా జీవించాలన్నది నావిశ్వాసం. ఏ ఒక్కరికీ ఇతరుల సంపాదనను తన ఉనికికి ఆధారం చేసుకునే హక్కులేదు "6 అని 'ప్రేమాశ్రమ్' లో చెప్తాడు. ఇదేమీ యాదృచ్ఛిక మయిన అభిప్రాయం కాదు. ఆయన రాజకీయ నవల లన్నింట్లోనూ యీ దృక్పథం ఒక ఎర్రని దారపు పోగులా పరచుకొని వున్నది. చాలా ప్రారంభంలో కూడ, ఆయన పాత్రలు దోపిడికి, అన్యాయానికి తీవ్రమయిన వ్యతిరే కతను ప్రదర్శిస్తాయి.

భారత స్వాతంత్ర్య పంథా :

దోపిడినుంచి స్వేచ్ఛ పొందిన సమాజమంటే కార్మికుల, కర్షకుల ప్రభుత్వ మన్నది ఆయన ఉద్దేశం. దాని ఆదర్శం (నమూనా) అక్టోబర్ సామ్యవాద విప్లవం తర్వాత సోవియట్ రష్యాలో స్థాపించ బడిన వ్యవస్థ. ఆవ్యవస్థ ప్రేమ్‌చంద్‌పై గాఢ మైన, చెరిగిపోని ప్రభావం వేసింది. అందులో భారత దేశానికి ఆయన ప్రగతి పథాన్ని చూపాడు. రైతాంగం, అణగారిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాడు. ఆయన మొట్టమొదటి రాజకీయ నవల అయిన 'ప్రేమాశ్రమ్' లో రైతాంగ విప్లవ కారుడు. బలరాజ్ ఈ దేశంలో కూడా ఒకనాడు కార్మిక కర్షకుల 'పంచాయత్' అధికారంలోకి వస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తాడు. ఈ స్వప్నాన్ని రచయిత కూడ పంచు కున్నాడు. (ఇది రచయిత పంచుకున్న స్వప్నమే.)

5. అమృతరాయ్ - కలమ్‌కా సిపాహి - 1962 [పేజీ 202]
6. ప్రేమాశ్రమ్ [పేజీ 164]

"మీరు రైతులపట్ల వాళ్ళెందుకూ పనికి రారన్నట్లు చులకనభావం చూపుతారు, భూస్వాములకు వెట్టి చేయడానికి మాత్రమే పనికి వస్తారని అనుకుంటారు; కాని నాకు వస్తున్న పత్రిక నాకేం చెప్తున్నదంటే రష్యాలో రైతులు రాజ్యాన్ని పాలిస్తున్నారు. వాళ్ళకిష్టమైనట్లు నడుచుకుంటున్నారు. రష్యాకు సమీపంలో బల్గేరియా అని మరోదేశం వుంది. ఇటీవలనే అక్కడ రైతాంగం తమరాజును సింహాసనం నుంచి తొలగించి కార్మిక కర్షక ప్రభుత్వాన్ని స్థాపించారు." 7

అని ఆయన తన పాఠకుల్ని సవాల్ చేసాడు.

కాలం గడచినాకొద్దీ దోపిడీలేని సమాజం గురించిన దృక్పథం ప్రేమ్‌చంద్ సాహిత్యంలో మరింత స్పష్టతా, సమూల మార్పును సూచించే సుదూర దృష్టీ చోటు చేసుకున్నాయి. ఆయనకు 'స్వయం నిర్ణయాధికారం' అంటే జ్ఞాన్ స్థానంలో గోవింద్ రావడం కాదు.8 ఆమాట ఆయన అన్నాడు కూడ- 'స్వరాజ్' అంటే ఆయన ఉద్దేశంలో జాన్ సేవక్, రాజామహేంద్ర, వడ్డీవ్యాపారి, సమర్‌కంట్ (గోర్లు కత్తిరించుకొని అమరత్వం పొందాలని చూసినవాడు), తనకుతాను దేశభక్తుణ్ణని చెప్పుకునే ఔత్కర్షగల రాయ్అమర్‌పాల్‌సింగ్, జాతీయ పారిశ్రామిక వేత్త (బూర్జువా) ఖన్నాల అధికారం రావడం కాదు. మనోహర్, బాలరాజ్, సూర్‌దాస్, దేవి, గూడాల్, మున్ని, సలోని, హోరి, గోబర్, ధనియాలవంటి బానిత అణగారిన, పేదప్రజల ప్రతినిధులను విముక్తి చేయడమూ, వాళ్ళకు యివ్వవలసిన మానవ విలువలను గౌరవాన్ని యివ్వడమూనూ. (ప్రేమ్‌చంద్ ఉద్దేశించిన 'స్వయంనిర్ణయాధికారం')

ప్రేమ్‌చంద్ రైతాంగ విముక్తిని భూస్వామ్యాన్ని నాశనం చేయడంలోను, కార్మికుల విముక్తిని పెట్టుబడిదారీ విధానాన్ని కూలద్రోయడంలోనూ దర్శించాడు. "నేను కమ్యూనిస్టును- నా కమ్యూనిజానికి మామూలు అర్థం ఏమిటంటే రైతాంగాన్ని దోపిడీచేస్తున్న పెట్టుబడిదారులూ, భూస్వాములూ లేకుండాపోవడమే"9 అన్నాడాయన.

కొంతమంది విమర్శకులు ఎంతదూరం పోయారంటే ప్రేంచంద్ రచనలు ప్రచార సాహిత్యం (ప్రొపగండా)గా మారిపోతున్నదన్నారు.10 ఆయన యథాస్థితిని

---

7. ప్రేమాశ్రమ్
8. 'కఫన్ ఔర్ అన్య కహానియా,' 1956లో 'ఆహుతి' అనే చిన్న కథ (పేజీ 45)
9. ప్రేమ్‌చంద్ - ఏక్ అధ్యయన్ - రాజేశ్వరగురు [పేజీ 101]
10. హిందీ సాహిత్య బీస్వీశతాబ్ది, 1958 [పేజీ 88] నందదులారీ బాజ్‌పాయ్

బలపరచకపోగా, వర్గపోరాటాన్ని ప్రబోధించడం మొదలెట్టాడని వాళ్ళు విచారించారు. వాళ్ళ ప్రకారం, వర్గాల (భూస్వాములు, రైతాంగం, పెట్టుబడిదారులు- కార్మికులు) మధ్యన ఆయన ద్వేషాన్ని వ్యాపింప చేస్తున్నాడు.[11] ఆయన పత్రిక 'హంస్' డిసెంబర్ 1933 సంచికలో కపటము (హిపాక్రసీ), జిత్తులమారి తనము, అన్యాయం, మానభంగం, ఇంకా యితర సాంఘిక దురాచారాలు తొలగించబడాలంటే ముందుగా ఎవరికి వారు తమలో వీటిపట్ల తీవ్రమయిన వ్యతిరేకతను పెంచుకోవాలని ఒక రచనలో స్పష్టం చేసాడు. వర్గరహిత సమాజం పట్ల తన ఇష్టాన్ని (ప్రిఫరెన్స్) ప్రదర్శిస్తూ, దానిని ఎట్లా స్థాపిస్తామనే విషయాన్ని, నిర్ణయాన్ని మాత్రం తన పాఠకుని వివేకానికి వదిలేస్తాడు.[12]

ఎవరి పక్షం ?

ప్రేమ్‌చంద్ దృష్టిలో భూస్వామ్యం అణచివేత స్వభావం కలదయితే, పెట్టుబడిదారీ విధానం నిస్సిగ్గుగా అమానుష మయింది. "మనం మననుట్టూ పరికించినప్పుడు ప్రపంచం ఎంతగా మారిపోయిందో గమనిస్తాం, ఎంతగా మారిపోయిందంటే కార్మికులు కర్షకులు ప్రభుత్వం కళ్ళాలను తమ చేతుల్లోకి తీసుకున్నారు. అయినా ఇంకా కొంత మంది యీ విషయాలకు అంధులుగా వున్నారు. ఈ దేశంలో యీ వ్యవస్థ ఎన్నడు రూపు మాపబడుతుందో ఎవరికీ తెలియదు."[13] అని 'కాయకల్ప్' లో ఆయన ఆశ్చర్య పోతాడు.

పరిణామక్రమంలో సామ్యవాదం గెలుస్తుందనే యీ ఆశ ఆయన పాత్రల నోటి నుంచి ఆయన పలికించే మాటల్లోనే గాక, ఆయన దైనందిన జీవితంలో కూడ గమనించ వచ్చునని ప్రేమ్‌చంద్‌పై ఆయన భార్య రాసిన పుస్తకం ద్వారా గ్రహించవచ్చు.

"స్వరాజ్ వస్తే రక్తంపీల్చడం అంతటితో అంతమవుతుందా?

"ఏంతో కొంతనెత్తురు పీల్చడం ప్రతిచోట కొనసాగుతున్నది. బలహీనులను బలవంతులు దోపిడి చేయడమనేది బహుశా ప్రపంచరీతి అయినట్లున్నది. అవును, రష్యాలో వాళ్ళను బలంగా దెబ్బతీసి దోపిడిదార్లకు వాళ్ళు ఒక గుణపాఠం చెప్పారు.

---

11. రామకృష్ణ శిలీముఖ్ 'శిలీముఖ్'- విజయేంద్రస్నాతక్ (సంపా) 1851 [పేజీ 103 - 104]

12. ప్రేంచంద్ వివిధ ప్రసంగ్ - రెండవ భాగం, సంపా. అమృతరాయ్ 1863 [పేజీ 302]

13. కాయకల్ప్ 1973 (పేజీ 43)

ఇపుడక్కడ పేదప్రజలు సంతోషంగా వున్నారు. బహూశా ఇక్కడకూడా, రష్యాలో వున్నటువంటి రోజులొకరోజు వస్తాయి.

"ఆ ఆశ ఏమయినావుందా ?

"సమీప భవిష్యత్తులో ఆ ఆశ ఏమీలేదు.

"ఒకవేళ అది తొందర్లో వస్తుందనుకోండి, అప్పుడు మీరేపక్షం వుంటారు?

"కార్మికుల, కర్షకుల పక్షం." 14

ఆయన భార్యతో యీ సంభాషణ నవంబర్ 1928 లో జరిగింది.

1930 తర్వాత ప్రేమ్‌చంద్ ఆలోచనలో వచ్చిన మార్పును అర్థం చేసుకోవాలంటే ఆయన 'గోదాన్', 'మంగళసూత్ర' (అసంపూర్తి రచన) 'మహాజన సభ్యత' అనే నవలలను చాల శ్రద్ధగా అధ్యయనం చేయాలి. ఇక్కడ ప్రేమ్‌చంద్‌లో పెద్ద వైరుధ్యంగానీ, అస్పష్టత గానీ ఏమీలేదు. ఆయన అభిప్రాయం స్పష్టమే:

"అధికంగా వున్న సంపద, వ్యక్తిగత ఆస్తి అంతంగానున్నందుకు ఆసమానత్వానికి మొక్కాలి. తొందరగానో ,కొంచెం ఆలస్యంగానో, ప్రపంచం ఆ మార్గాన్ని తప్పకుండా అనుసరిస్తుంది. ఈ విధానం (సామ్యవాదం) ఏదో ఒకదేశ సాంఘిక నిర్మాణం మీదనో మతం మీదనో ఆధారపడిలేదు. అట్లే చాలమంది అంటున్నట్లుగా అదిఏదో ప్రత్యేక పరిస్థితులమీద కూడ ఆధారపడిలేదు. (ఒకదేశ ప్రత్యేక పరిస్థితులకే నప్పుతుందని కూడలేదు) ఒక దేశంలోని ప్రజలకు అనుకూలంగా వున్న సాంఘిక నిర్మాణము, సాంఘిక పరిస్థితి, ఇతర దేశాల్లోవున్న ప్రజలకు కూడ ప్రయోజన కరంగానే వుంటాయి. పెట్టుబడిదారీ సమాజము, దానిబంట్లూ తప్పకుండా తమ శక్తినంతా వినియోగించి దీనిని వ్యతిరేకిస్తారు. దీనిగురించి అబద్ధాలు ప్రచారంచేసి, గందరగోళాన్ని వ్యాపింపచేసి, సామాన్య ప్రజానీకాన్ని తప్పుదారి పట్టించడానికి వాళ్ళు ప్రయత్నం చేస్తారు. ప్రజల కళ్ళల్లో వాళ్ళు దుమ్ముకొట్టవచ్చు కాని అంతిమంగా సత్యం విజయవంత మవుతుంది."15

ఆయన ఆఖరినవల 'మంగళసూత్ర'లో నాయకుడు దేవకుమార్. నలభై సంవత్సరాలపాటు స్థిరంగా సత్యాహింసలను బలపరచిన తర్వాత చివరకొక అభిప్రాయానికి వస్తాడు. అది తనకాలం గురించి ప్రేమ్‌చంద్ ప్రమాణీకరణగా తీసుకోవచ్చు.

---

14. ప్రేమ్‌చంద్ ఘర్ మే.-శివ్‌రాణీదేవీ ప్రేమ్‌చంద్, 1956 [పేజీ 110]

15. మహాజన సభ్యత- ప్రేమ్‌చంద్‌స్మృతి- అమృతరాయ్(సంపా), 1959[పేజీ.264]

"ఇతర జంతువులను చంపితినే జంతువుతో పోరాడాలంటే ఆయుధాలు తీసుకోకతప్పదు. వాటి వాడిగోర్లకు ఎరగా మారుట సాధుత్వం కాదు, పిరికితనం మాత్రమే." 16

బూర్జువా ప్రజాస్వామ్య నిజస్వరూపం

ప్రేమ్‌చంద్ అసలయిన ప్రజా రచయిత. ప్రజలపట్ల ఆయన కమిట్‌మెంట్ (నిబద్ధత) వల్లనే కాలం గడిచినకొద్దీ ఆయన ప్రాపంచిక దృక్పథం సామ్యవాదదృక్పథమయింది. ఈ వాస్తవం మన కాయన ఆఖరి రచనల్లో స్పష్టమవుతుంది. వాటిలో బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆయన అభిప్రాయాలు స్పష్టంగా వున్నట్లు కూడ మనం గమనిస్తాం. 'గోదాన్'లో మీర్జా ఖుర్షీద్ కౌన్సిలర్‌గా తన అనుభవాన్ని చెప్తాడు: "ఏ లాభమూ లేకుండా మాటలెందుకు వృధా చేయాలి?.... మనం ప్రజాస్వామ్యం అని పిలుస్తున్నది వాస్తవములో బడావ్యాపారస్తుల, భూస్వాముల పరిపాలన తప్ప మరేమీ కాదు. ఎవడికి డబ్బుంటుందో వాడు ఎన్నికల్లో గెలుస్తాడు. డబ్బు బలం మీద అన్ని సౌకర్యాలూ పొందవచ్చు:"17

ఎన్నికల తంతులో ప్రజలు ప్రేక్షకులుగా మాత్రమే మిగిలే, ఆర్థిక అధికారంపై ఆధారపడిన 'ప్రజాస్వామ్యం'న్ని ప్రేమ్‌చంద్ స్పష్టంగా వ్యతిరేకిస్తాడు. ఆయన చిత్రీకరణలో సామాజిక వాస్తవాలు మరుగుపడి పోవడాన్ని కూడ ఆయన అనుమతించడు; అందుకే 'శాంతియుత పరివర్తన' అనే దృక్పథాన్ని క్రమంగా వదిలేసి విప్లవ పంథాను చేపట్టాడు. వర్తమానం ఎడల విమర్శనా వైఖరి, భవిష్యత్తుపట్ల సాహసికమైన ఆశలనే విప్లవ దృక్పథానికి అత్యంతావశ్యక మయినవి. ప్రేమ్‌చంద్ కార్మిక, కర్షక పాత్రలు తమ దోపిడిదార్లు తమపై దయ, సానుభూతి, మానవత్వం కలిగి వుండాలని ఎదురుచూడరు. పై పెచ్చు తమ హక్కులకోసం పోరాడడానికి, అన్యాయానికి, దోపిడికి వ్యతిరేకంగా పోరాడడానికి వాళ్ళు సంఘటిత మవుతారు.

అణచబడిన, చితుకకొట్టబడిన మానవ జాతిపట్ల లోతైన నిమగ్నతయే, నిజానికి, ఆయన తన అవగాహనలోని సైద్ధాంతిక దృక్పథంలోని వ్యక్తివాద ఛాయలన్నింటినీ అణచుకొని తనకుతాను (అర్పించుకునే) కమిట్ అయ్యేదశకు తెచ్చింది. ఫలితంగా, ఆయన ఆలోచన, మనం ఒక మార్క్సిస్టు రచయిత నుండి ఆశించే దానికన్న తక్కువేమీ

16. 'మంగళసూత్ర' [పేజీ 293]
17. గోదాన్, 1971 [పేజీ 137-148]:

లేదని చెప్పడానికి వీలవుతున్నది. దోపిడిలేని సమాజం గురించి స్థిరమైన దృక్పథాన్ని మనం (ఆయన రచనల్లో) చూస్తాం. ఈలక్ష్యాన్ని సాధించడానికి, ఆయనకు అందుబాటులో వున్న అన్ని మార్గాలు ప్రయత్నించాడు. ఆయన ఎక్కడికి చేరుకోవాలనుకున్నాడో అక్కడికి తీసుకుపోవడంలో అవిఅన్ని విఫలమయ్యాయి. ఈనాటికీ కూడ, ఆ గమ్యాన్ని చేరడానికి శాస్త్రీయ సామ్యవాదం ఒక్కటే మార్గం. అదికూడ మార్క్సిస్టు తాత్వికాలోచనా మాధ్యమం ద్వారానే. అది స్పష్టంగా మనకు ఏం ఎత్తి చూపుతుందంటే ప్రజల విముక్తికి మార్గం కార్మికవర్గం జెండా కిందనే వున్నది అని.

ప్రేమ్‌చంద్ స్వరాజ్ గురించి పెట్టుబడిదారీ వాగ్దానాల్లోని దొల్లను గుర్తించాడు. పెట్టుబడిదారీ విధాన అమానుషత్వాన్ని, నిర్దాక్షిణ్యాన్ని గుర్తించాడు. దానిగురించి ప్రజలను హెచ్చరించాడు. జాతీయ బూర్జువా దేశభక్తులకు అద్భుతమైన నమూనా అయిన ఖన్నా 'గోదాన్' లో యిట్లా ఒప్పుకుంటాడు. "చూడు నేను నా సిద్ధాంతాలను ఎట్లా బలిపెట్టానో, ఎన్నిలంచాలు యిచ్చాను, తీసుకున్నాను; రైతుల చెరుకు తూకం వేయడానికి నేను ఎటువంటి మనుషులను నియమించాను, ఎటువంటి తూకాలు వాడాను?" 18

నల్లదొరల స్వరాజ్యం

ఈ (పెట్టుబడిదారీ) దయారాహిత్యం మరింత తీవ్రంగా 'గబన్'లో చిత్రించబడింది. అందులో కలకత్తా జనపనార (జూట్) మిల్లుయజమాని తనదోపిడిని, క్రూరత్వాన్ని మరింతగా అమలు చేయడానికి మతమనే ఊతకర్రను వాడుకుంటాడు. బొత్తిగా మానవ విలువలులేని, ఏ సాంఘిక సంబంధాలపై కూడా గౌరవంలేని, యజమాని-బానిస సంబంధాలుతప్ప ఏమీపట్టని ఈ కోటీశ్వరుని నిజస్వభావాన్ని దేవీదీన్ ఖాటిక్ బాగా బట్టబయలు చేస్తాడు:

"అతణ్ణి పాపిఅని పిలవాలి. మహాపాపి. అతని వ్యక్తిత్వంలో దయఅనే స్వభావానికి చోటులేదు. అతనికో జనపనార మిల్లుంది అతని మిల్లులో కార్మికులపట్ల అమలు జరిగే నిర్దాక్షిణ్యానికి ఇంకెక్కడా సాటిలేదు. అక్కడ మనుషుల్ని కొరడాలతో కొడతారు. కొరడాలతో కొడతారు, వింటున్నావా నువ్వు? నెయ్యిలో జంతువుల కొవ్వుకలిపి ఆయన లక్షలు (కోట్లు) సంపాదించాడు. ఎవరైనా ఉద్యోగి ఒక్కనిముషం ఆలస్యంగా వచ్చినా ఆయన మీదపడి, అతని వేతనం కత్తిరిస్తాడు. ఆయన పాపిష్టి లాభాలనుంచి ప్రతిసంవత్సరం ఒకటి రెండు వేలయినా దానం చేయకపోతే, వాటినెట్లా అరిగించుకోగలడు?" 19

18. గోదాన్ [పేజీ 435]   19. గబన్ 1972 [పేజీ 160 - 161]

ఈ వర్గాలు అధికారానికి వస్తే జాతీయ నాయకత్వం స్వభావం ఎలావుంటుందో, ఎటువంటి రాజకీయ పరిస్థితులు ఏర్పడుతాయో కూడ ఆయనకేమీ సందేహంలేదు. ఈ అభిప్రాయాన్ని ఆయన దేవీదీన్ పాత్ర మాటల్లో చెప్తాడు. దేవీదీన్ కూరగాయ లమ్ము తాడు. కాంగ్రెస్ కార్యకర్త. ఉప్పు సత్యాగ్రహంలో యిద్దరు కొడుకులను పోగొట్టు కున్నాడు.

"ఈ పెద్దమనుషులు ఏదీ సాధించలేరు- వాళ్ళేమయినా అరవగలరు- అంతే, ఆడపిల్లలలాగా ఏడ్వడం కన్న ఏమీ చేయలేరు. విదేశీ మద్యం లేకుండా వాళ్ళు బతకలేరు. వాళ్ళ యిళ్ళకు వెళ్ళు, భారతీయమయిందేదీ అక్కడ చూడలేవు. జనం చూడడానికి వేసుకోవడానికి వాళ్ళకు పదో ఇరవయో చేనేత కుడ్తాలుంటాయి- కాని యింట్లో వినియోగించేవన్నీ దిగుమతి సరుకులే. చిన్న, పెద్ద విలాసాల్లో వాళ్లు దిగబడి వున్నారు. వాళ్లు దేశాన్ని రక్షిస్తామని చెప్పుకుంటారు. మీరేం రక్షించగలరు, ముందు మిమ్మల్ని మీరు రక్షించుకోండి!.... ఒక రోజిక్కడ ఒక పెద్ద సమావేశం జరిగింది. ఒక పెద్దమనిషి వేదికమీద ఉపన్యాసం యిస్తున్నాడు- ఆయన కిందికి వచ్చాక ఆయన నడిగాను: "అయ్యా నాకు నిజంగా చెప్పండి- మీరు స్వరాజ్ గురించి మాట్లాడేప్పుడు మీకళ్ళముందు మీరు చూసే దృశ్యమేమిటి? మీరూ ఇంగ్లీషువాళ్ల లాగే బంగళాలలో నివసిస్తారు; మీ వేసవి కాలాలను మీరు హిల్‌స్టేషన్లలో గడుపుతారు. ఇంగ్లీషు వాళ్ళ వేషాలే వేసుకొని ఆడంబరంగా తిరుగుతారు. మీ స్వరాజ్ నుంచి ప్రజలకు ఒరిగే మంచేమిటి? మీరు, మీలాంటి వారు మీ జీవితాలను సుఖంగా గడుపుతారు, కాని అందువల్ల దేశానికి ఒరిగే మంచేమీలేదు- మీరు రోజుకు అయిదుసార్లు తింటారు. అదికూడ మంచి ఆహారం. కాని పేదరైతుకు ఒక్కపూట తినడానికి కాయ ధాన్యాలు కూడ దొరుకవు. అతణ్ణి నెత్తురంతా పొడిసి పోయేలా (ఇంకిపోయేలా) పీల్చి పిప్పి చేసి ప్రభుత్వం నీ అవసరాలను తీరుస్తుంది. నువ్వెప్పుడయినా అది ఆలోచించావా? ఇవ్వాళ నువ్వు అధికారంలో లేవు. అయినా నువ్వు విలాసానికి అలవాటు పడ్డావు! నువ్వు అధికారానికి వచ్చినప్పుడు పేదలను నలగగొట్టి మింగేస్తావు."[20]

రాజ్యాంగయంత్రం కూడ పవిత్రంగా ఏమీలేదు. ప్రేమ్‌చంద్ కాలేజ్ లెక్చ రర్ మాటల్లో చెప్తాడు. బాబా రామచంద్ర నాయకత్వంలో రాయబెరైలీలో వచ్చిన రైతాంగ తిరుగుబాటులో ఉత్తేజం పొంది రాసిన నవల యిది: "ప్రభుత్వం అవసరం లేదు. పేదవాళ్ళను అణచి వుంచడానికి విద్యావంతుల సంఘటన అది. దాన్నే వాళ్లు

20. గబన్ [పేజీ 171 - 172]

ప్రభుత్వ మంటారు. ధనికులకు, పేదలకు మధ్యన వ్యత్యాసాన్ని తొలగించు (తొలగి పోనీ) ప్రభుత్వం పని తీసెస్తే !"21

వ్యత్యాసాలు :

ఇట్లా ప్రేమచంద్ పేదల ధనికుల మధ్యన వైరుధ్యాలను కప్పిపెట్టి వర్గ రహిత సమాజమనే సమస్యపై ఎన్నడూ రాజీపడలేదు. అది ఆయన ఆదర్శవాద కాలంకానీ, 'ఆదర్శ వాస్తవవాద' కాలంకానీ, సామ్యవాద వాస్తవికత కాలంకానీ, అందుకే ఆయన ప్రాపంచిక దృక్పథం మరింత పదునెక్కి ఆయన తర్వాత రచనల్లో మరింత రాజీలేని ధోరణి కనిపిస్తుంది. ఏముద్ర వేయకుండానే (ఏ లేబిల్ తగిలించ కుండానే) దాన్ని ప్రజలసాహిత్యమని, అదిప్రజల కోసమని చెప్పవచ్చు.

నేరుగా రైతాంగంనుంచి వచ్చినవాళ్ళ కనక ప్రేమ్‌చంద్ నవలల్లోని కార్మిక పాత్రలు తమరైతు స్వభావాన్ని నిలుపు కుంటాయి. కాని 1920, 30 లలో (20 ఉత్త రార్థం, 30 పూర్వార్థంలో) వచ్చిన సమ్మె ఉద్యమం 'గోదాన్' లో ప్రతిధ్వనిస్తుంది. అందులో గోబర్, రైతుకుండే అవకాశవాదం అంతా వుండికూడ, వీరోచితమైన శ్రామి కవర్గ దృక్పథాన్ని ప్రదర్శించి సమ్మెలో పాల్గొంటాడు. కార్మిక సంఘం (ట్రేడ్ యూనియన్) నాయకుడు మీర్జా ఖుర్షీద్‌ను కాపాడే ప్రయత్నంతో తీవ్రంగా గాయపడు తాడు. 22 'గోదాన్' లో సమ్మె ఉద్యమం విఫలం కావడానికి ట్రేడ్ యూనియన్ నాయ కత్వ అవకాశవాదం కారణంగానీ, కార్మిక వర్గంలో పోరాట చైతన్యం లోపించడంకాదు. ఈ విషయం, ట్రేడ్ యూనియన్ ఉద్యమం పట్ల మీర్జా ఖుర్షీద్ నిష్ప్రయోజనకరమైన వైఖరిలో ప్రముఖంగా చిత్రించబడింది. ఆయనకు ట్రేడ్ యూనియన్ ఉద్యమం కేవలం ఒక వ్యాపకం: చక్కెరమిల్లు కార్మికుల సమ్మె విఫలమయ్యాక అతడు వ్యభిచారుల బృందంతో నాటకం వేయించడానికి పోతాడు. 23 ఈ తిరిగి పోవడాన్ని, ఉత్తర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ ఉద్యమ అవకాశవాద నాయకత్వం రివిజనిస్ట్, ఆర్థిక వాద ఆచరణలపట్ల (ప్రేమ్‌చంద్) వెలిబుచ్చిన తీవ్రమైన అసహ్యానికి సంకేతంగా మనం గమనించాలి. అంతేకాని ఇది కార్మిక వర్గం పోరాటశక్తిపై దాడికాదు. అది గోబర్‌పాత్రలో చిత్రించినట్లుగా విజయాన్ని సాధిస్తుందనే ప్రేంచంద్ విశ్వాసం.

21. కర్మభూమి, మూడవ భాగం 1973 [పేజీ 226]

22. గోదాన్ 1971 [పేజీ 269] 23. గోదాన్ [పేజీ 310]

(కె. పి. సింగ్ - సోషల్ సైంటిస్ట్ - అక్టోబర్ 76 నుంచి అనువాదం)

మహారాష్ట్ర సాహిత్యంలో....

దళిత్ సాహిత్యోద్యమం

విద్యుత్ భగత్

దళిత్ సాహిత్యం ఆవిర్భవించి మహారాష్ట్రలో ఇంకా పదేళ్ళయినా కాలేదు. కాని అప్పుడే సంక్లిష్టమైన సాహిత్య, సాంఘిక, రాజకీయ దృక్కోణాల్లో అది ఒక పెద్ద 'ఘటన'గా మారిపోయింది. దాని ప్రభావంతో ఎన్నో ప్రశ్నలు తలయెత్తినవి.

ఎవరిని దళిత్ అని పిలవవచ్చును? దళిత్ అంటే అట్టడుగు అణగారిన జనం. వెళ్లెవరయినా కాని తమను తాము దళితులమని పిలుచుకోవడంలో ఎందుకు గర్వించాలి. సాహిత్యం గురించి మాట్లాడేప్పుడు దళిత్-దళితేతరమని మాట్లాడవచ్చునా? ఆపేరుతో చలామణి అయ్యేదంతా బుసగొట్టేకోపం, అసంతృప్తిగా కనిపిస్తుంది, కాని ఎంతకాలం ఇది యిట్లా నిలుస్తుంది? ఇది ఒక అన్నింటినీ పరాస్తంచేసే వాదం [నెగెటివిజం] గా, గతాన్ని నిరాకరించే ఉద్యమంగా, గీత, రామాయణం, మహాభారతంవంటి పురాణాలు పవిత్రంగా భావించబడే, పూజించబడే గ్రంథాలలోని కాపట్యాన్ని తిరస్కరించే తిరుగుబాటుగా మాత్రమే ముగుస్తుందా? దళిత్ సాహిత్యం భవిష్యత్తు ఏమిటి? విప్లవం గురించి చెప్పినవుడు, ఈ దేశంలో ఉన్నతవర్గ, ఉన్నతవర్ణ యువకులు సాధించడానికి ప్రయత్నించే వర్గరహిత సమాజంకన్న అది తన దృక్పథంలో ఎట్లా భిన్నమయింది?

ఇవి ఇంకా ఇతర చాల ముఖ్యమైన ప్రశ్నలు సామాజిక, చారిత్రిక విశ్లేషణను కోరుతున్నాము.

ఆరు సంవత్సరాల క్రితం, దేశవ్యాప్తంగా భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు జరిగాయి. దీపావళిలాగే ఇదికూడ ఒక అవసరమయిన లాంఛనం, కాకపోతే ప్రభుత్వం కల్పించిన లాంఛనం. దళిత్ సాహిత్యంతో నా మొట్టమొదటి పరిచయానికి యిదేనాంది. దళిత్ కవిత్వం - జీవిత నగ్నత్వం పట్ల నిజాయితీతో ఉద్విగ్నతతో స్పందించిన సాహిత్యం. ఈ మొదటి భేటీయే ఎన్నడులేని సంచలనాన్ని, తీవ్రమయిన జాగృతిని కలిగించింది. నా మనస్సులో పేరుకపోయిన అస్పష్టమయిన అశాంతికి జవాబు దొరికినట్లయింది. జెండా జాతి ఆకాంక్షలకు, సంఘీభావానికి సంకేతమని విశ్వసించిన తరాన్ని మాత్రమే నేను చూసాను. దాని కాపట్యాన్ని బట్టబయలుచేసి, తోటి ప్రాణుల అణచివేతను కప్పిపెట్టే ఫేలికగా ప్రకటించి, నూతన జాగృతికి ఒక ప్రకటనగా దాని మీద పాదంమోపి నిలిచిన నామదేవ్ ఢసాల్, రాజాఢలే నా చుట్టూవున్న సహాధ్యాయులు స్నేహితులందరికన్న నాకు సన్నిహితులుగా కనిపించారు. వాళ్ల తిరుగుబాటు, వాళ్ల

సూటిమాట, ఇరవై అయిదు సంవత్సరాల సొతంత్ర్యం తెచ్చిన 'అస్వాతంత్ర్యం'పై వాళ్లదాడి, అదీ నేనెంతో కాలంగా వినడానికి నిరీక్షించిన భాష. ఈ విద్యావంతు లయిన దళిత్‌లు, హిందూ అగ్రవర్ణ పట్టణాల సివార్లలోంచి సంజ్ఞలు చేస్తున్నట్లుగా కనిపిస్తున్న వీళ్లు, నాలో ఎంతో సానుభూతితో కూడిన రాగాన్ని పొందారు.

అప్పటినుంచి నేను దళిత్ సాహిత్యం చదవడం ప్రారంభించాను. ఎప్పుడు లభ్య మయితే అప్పుడు దళిత్ జీవితాన్ని విశ్లేషించడానికి ప్రయత్నించాను. కులనిర్మూలన చేయాలని నినాదాలు జపించి అదే సమయంలో తమస్వంత అధికారాన్ని, ప్రతిష్ఠనూ పెంచుకోవడానికి మైనారిటీని (అల్పసంఖ్యాక వర్గాలను) ఉపయోగించుకున్న వాళ్ళను కూడ నేనుచూసాను. గుర్తించాను. అన్యాయమయిన ఆర్థిక అసమానతలకు కులవ్యవస్థ ఎట్లా సాంఘిక-సాంస్కృతిక సమర్థనను సమకూరుస్తుందో కూడ నేను అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. వొర్లీలో, బొంబాయి మిడ్‌టవున్‌లోవున్న మహార్‌ల, మాంగ్‌ల జీవితాలపై, ఆస్తులపై జరపబడిన ఘోరమయిన అత్యాచారాలు, సంపన్నుల ఆకాశ హర్మ్యాల నీడలో భయం భయంగా ఒదిగిన గుడిసెలపై జరిగిన దౌర్జన్యాలు గతానికి సంబంధించిన గాథలుకావు. అవి జరిగి ఐదు సంవత్సరాలు కూడ కాలేదు.

మహారాష్ట్ర జీవితంపై దళిత్ సాహిత్యం విస్తారమయిన ప్రభావం వేసింది అనే విషయం నేను సవ్యక్తిగత అనుభవం ద్వారా కూడ గ్రహించాను. సాహిత్య రంగంలోకి దళిత్ ప్రపంచ బాధలు, దుఃఖాలు, అణచివేత కొనిరాబడ్డాయి. వాళ్ళజీవి తానికి సంకేతంగానే వాళ్ళ వ్యక్తీకరణ వున్నది. రెంటికీ సంబంధం తగినట్లుగానే వుంది. ఈ సంబంధమే నేను మొట్టమొదటి దళిత్ కవిత చదివినపుడు అనుభూతి చెందాను. నేనెవర్ని, నేనెందుకు ఈదేశంలో వున్నాను- అనే ప్రశ్నలకు జవాబులు వెతుక్కుంటున్న నాకు ఆ ప్రశ్నలూ ఆ జవాబులూ అందులో దొరికాయి.

ఈ కవిత నన్ను సవాల్‌చేసింది. సాహిత్య చర్చల్లో సాహిత్యానికీ, సమాజానికి వున్న సంబంధంగురించి నేను విన్నవాటికి యిదిఒక అర్థాన్ని యిచ్చింది. నేను ఇందు లోని నగ్నత్వాన్ని, ధిక్కారాన్ని, గతాన్ని తిరస్కరించే తత్వాన్ని ఇష్టపడ్డాను. ఈసాహి త్యం కోరుతున్న ప్రపంచం మనమున్న సురక్షితమైన, భద్రమయిన ప్రపంచం కాదు. జీవితానికి, ఉనికికి సంబంధించిన దాని సమస్యలు కఠినమయినవి, తక్షణమయినవి.

నేను **'మాయ్'** అనే దళిత్ కవిత చదివాను.... ఈతల్లి - నల్లని, కృషించిన, కట్టెలమ్మడానికి దినమంతా కష్టించే ఈతల్లి వామన్ నింబాల్కర్ తల్లి మాత్రమేకాదు- ఇంకా అలాంటి ఎందరికో ప్రతినిధి. ఆమె ఒకగుడిసెలో చీకటి మూలలో దానికి సమా

నమైన ఆకలి చీకటి అఖాతాన్ని కౌగలించుకొని గడిపే జీవితానికి ఆమె రూపకల్పన. ఢసాల్ ప్రథమ కవితా సంకలనం 'గోల్‌పీఠా' గురించి సుప్రసిద్ధ నాటక రచయిత విజయ టెండుల్కర్ యిలా అంటాడు ;

"తెల్లచొక్కాల (వైట్‌కాలర్) కార్మికుల ఆలోచనల్లో" ఎవరికీచెందని భూమి (నోమ్యాన్స్ లాండ్) అనేది తమ ప్రపంచం సరిహద్దుల దగ్గర మొదలవుతుంది. సరిగ్గా ఇక్కడే నామ్‌దేవ్ ఢసాల్ బొంబాయికి చెందిన గోల్‌పీఠా గురించిన కవిత్వం మొదలవుతుంది. ఇది అహోరాత్రుల ప్రపంచం. నాడీనిండని కడుపుల, ఖాళీకడుపుల ప్రపంచం; మృత్యుబాధల ప్రపంచం; రేపటి గురించిన విచారాల ప్రపంచం; సిగ్గూ స్పందనా కాలిపోయిన మానవ శరీరాల ప్రపంచం; పైకి పొర్లుతున్న మురికి కాలువల ప్రపంచం; అదే కాలువ ప్రక్కన రోగగ్రస్తమయిన యువశరీరం మరణ శైత్యానికి కడుపులో కాళ్ళుంచుకొని పడిపోయిన ప్రపంచం. నిరుద్యోగుల బిచ్చగాళ్ళ, జేబు దొంగల, 'బైరాగి' స్వాముల, దాదాదాస్‌ల, వ్యభిచారుల, ముస్లింగోరీల, క్రైస్తవ సిలువల ప్రపంచం, ఫిల్మ్‌స్టార్ రాజేష్‌ఖన్నా తుక్కుమంచం పక్కన పడిపోతున్న గోడలపై దేవుళ్ళ పటాలుపుండే ప్రపంచం; గొంగడిమంచం, వాని చివరలనిద్రిస్తున్న అందమయిన పనిపాప, దగ్గర్లోవున్న వ్యభిచార గృహంలో పనిచేస్తున్న క్షయరోగి తండ్రి తన శిశువు ఒక 'షరీఫో', పెద్దమనిషో అవుతాడనే ఆశను ఇంకా కాపాడు కుంటూ బతికే ప్రపంచం; హిజ్రాల ప్రపంచం; ప్రతిఇంటా సారాబట్టీల ప్రపంచం, తాత్విక 'ఖవాలీ' రికార్డుల ప్రపంచం; మంచినీళ్ళవలె చవకగా పారుతున్న వెచ్చని చిక్కని నెత్తుటి ప్రపంచం; తాజా ఎర్రని రుచిలేని చాయ్‌కప్పుల ప్రపంచం; స్మగ్లింగ్ ప్రపంచం; బహిరంగంగా చాకులు పట్టుకునే ప్రపంచం, నల్లమందు ప్రపంచం, ఇదీ నామ్‌ధేవ్ ఢసాల్ 'గోల్‌పీఠా' ఇక్కడ కుష్టుస్త్రీలకు డబ్బిచ్చి రోడ్డుమీదనే రతి జరుపు తుంటే పక్కన ఏడుస్తూ పసిపిల్లలు పడుంటారు. బేరంకోసం ఎదురుచూస్తూ వేశ్యలు గొంతెత్తి ప్రేమగీతాలు పాడుతుంటారు. ఇక్కడినుంచి జీవితాన్ని రక్షించు కోవడానికి ఎక్కడకి పారిపోలేరు. పోయినా మళ్ళీ ఇక్కడికీ ఈ గోల్‌పీఠాకే రాకతప్పదు. దయ, ప్రేమ, శాంతి గోల్‌పీఠాను తాకవు. ఇక్కడ అన్ని రుతువులూ దయలేనివే. ఇక్కడ రుతువులకు హృదయం లేదంటాడు ఢసాల్"

దళిత్ కవిత్వం ఒక తీవ్రమయిన అనుభవం. ఇది అంధకారం నుంచి వచ్చిన కవిత్వం. కాని కాంతిగా మారడానికి పోరాడుతున్నది. ఇది శక్తివంతమయిన నిర్మాణాత్మకమయిన యువకుల కవిత్వం. వాళ్ళకు విజ్ఞాన శాస్త్రంలో, హేతుబద్ధతలో విశ్వాసం వున్నది.

విద్యావంతుడయిన దళితునికి దైనందిన జీవితానుభవాలు చెంపదెబ్బల్లా తగుల్తున్నాయి. ఇప్పు దగ్గరదగ్గరగా కలిసేవున్నాయి. బ్రాహ్మణ పిల్లలు, మహార్‌పిల్లలు ఒకే బడికి పోతారు. ఆర్థిక సమానత్వం అనుమతించ బడింది. కాని మనసుల్లో ద్వేషం మసలుతూనేవుంది. అట్టడుగున ఆర్థిక స్థాయిలో బ్రాహ్మణుడయినా జీవితాన్ని ఎంతో విశ్వాసంతో ఎదుర్కొంటాడు. ఇటీవల ప్రచురించిన తన కవితా సంకలనం ముందు మాటలో త్ర్యంబకసాప్‌కలే యిలా అంటాడు.

"నేనెంతో మరాఠీసాహిత్యం చదివాను. కాని అది నన్ను తనలోకి యిముడ్చుకోలేదు. దానిలో నేనులేను. నా ఆవేదనా కంఠాన్ని అందులో ఎక్కడా నేను వినలేదు. నేను శిశువుగా ఏ బాధలు పడ్డానో, నాసోదరులు ఏ బాధలు సహించారో అవే నేను పెరిగాక కూడ వున్నాయి. బతికున్నవారి కష్టాలు చూస్తుంటే నా చేతులు వణికి పుస్తకాలు కిందపడి పోతాయి. పత్రికల్లో అన్యాయాల, మానభంగాల, బహిష్కరణల (వెలి), మానవబలుల, అస్పృశ్యతల ఉదంతాలు చదువుతుంటే నేను అశాంతుణ్ణవుతాను. ఒక పావుశతాబ్ద స్వాతంత్ర్యం తర్వాత కూడ నేనింకా అక్కడేవున్నాను. నేనెప్పుడూ అక్కడే వుంటానా?"

ఈకపే మేధావులకు ఒక సవాల్ చేసాడు.

నిన్నటి రోజున నీ ఉపన్యాసం విన్నాను.
వియత్నామ్‌పై బాంబులు వేసినందుకు
నువ్వు అమెరికాను ఖండించినావు
ప్రపంచ కార్మికులారా ఏకంకండి
అని నువ్వు గర్జించినావు
తెల్లవారి నీ సోదరులు
రష్యాను ఖండించినారు
హంగెరీ 'విదేశస్థుల' కోసం దుఃఖించినారు,
గావయ సోదరులు తమ కళ్లు పోగొట్టుకున్నారు.
మీ కళ్లల్లో
ఒక్క కన్నీటి చుక్క నేను చూడలేదు.
నిరసన సభలు లేవు
ఒకటి రెండు దినపత్రికల్లో చిన్నవార్త, అంతే
అంతా ఎంత ప్రశాంతంగా వున్నది.
శాంతి! శాంతి!

దళిత్ కవిత్వం గతాన్ని వ్యతిరేకించి, ప్రశ్నలు మాత్రమే లేవనెత్తడంకాదు. అది మానవ విషాదంపట్ల ఒక నూతన దృక్పథం నుంచి కూడ చూస్తుంది. అది ఏ ప్రపంచంలో బతుకుతున్నదో ఆ భాష మాట్లాడుతున్నది. కాని దళిత్ కథాప్రక్రియ మాత్రం దాని అనుభవాలను చిత్రించడంలో అంత తీవ్రతతో కృతకృత్యం కాలేక పోతున్నది. అనుభవాలను చిత్రించే ప్రయత్నంలో, అవి నిజంగా అన్ని కట్టుబాట్లకు సవాళ్లే అయినప్పటికీ అవి సాంప్రదాయిక వ్యక్తీకరణ గాడిలోనే సాగుతున్నాయి. ఇట్లా ఎందుకు జరుగుతున్నదో నేను తరుచుగా ఆశ్చర్యపడుతుంటాను.

పూర్తిగా ఉన్నత కులాల ఆధిపత్యం కిందవున్న జీవితావరణంలో– ఒక కొత్త అనుభవాల దొంతరను, ఒక కొత్తభాషలో చెప్తున్న ఒక కొత్త రచయితల బృందం ఆవిర్భావాన్ని దళిత్ సాహిత్యం సూచిస్తున్నది. ఇదే సార్వజనీనంగా అంగీకరింప బడిన వీళ్ల విజయం.

దీన్నొక హెచ్చరికతో ముగించదలిచాను. దీనికున్న రాజకీయ సంచలనాత్మక లక్షణం వలన, దళిత్ ఉద్యమం దీన్ని తమలో కలుపుకోవాలని జరిగే ప్రయత్నాలకు లోబడే ప్రమాదం వున్నది. అధికారిక గుర్తింపు కలుపుకొన్న ధోరణివల్ల కలిగించిన ఆకర్షణ ఎంతగా వున్నదో వివరించనక్కర్లేదు. దళిత్ కార్యక్రమాల్లో ప్రారంభమయి నట్లు కనిపిస్తున్న, స్తబ్ధతా చిహ్నాలు నన్ను నిజంగా ఆందోళన పరుస్తున్నాయి.

అద్దం

అద్దం నీలోని ప్రతి
ఆకారాన్ని చూపిస్తుంది
నిజంగా నిర్భయంగా
నీ నిజస్వరూపాన్ని
చూపిస్తుంది

దురాత్మాభిమానంతో
నగ్నసత్యాన్ని చాటిన
అద్దాన్ని పగులగొట్టావా,
జాగ్రత్త!
ప్రతి చెదిరిన ముక్కలో
నీరూపం కనిపిస్తుంది.

– దిగంబర్

రాజీ

అల్లం రాజయ్య

బొగ్గు పిట్‌ల నుంచి బయటపడి నెత్తిమీద సేఫ్టీక్యాపు తీసిపట్టుకొని నిలబడ్డాను- బయటి చల్లగాలికి ఉల్లాసంగా, హాయిగా ఉంది అప్పుడు (అకాసేపు). ఇందాక హూనమైపోయిన ఒల్లుసంగతి గుర్తుకురాలేదు. సెంటర్ జైలునుండి అప్పుడే విడుదలైన ఖైదిలా ఫీలయ్యాను- పిట్‌లోపల బొగ్గుపొరలమధ్య విపరీతమైన వేడి, అసలే ఉడికిపోతుంటే పైగా దొయిదొరల తిట్లు.... టార్గెటు రెండు టబ్బులు నింపుతనే ఆరోజు జీతమని ఓరల్ కండీషన్. అంతపెద్ద బొగ్గు తట్టెత్తుకుంటె మెడలు జివజివలాడ్తాయి- కాల్లు జువజువ వంగుతాయి- అలాగా రెండు టబ్బులు నింపేసరికి తాతలుదిగొస్తరు. (ఈమధ్యనే సర్కారువారు బొగ్గు కంపెనీలల్లో అడుగుపెట్టిన తరువాతే టబ్బులు కూడ పెద్దవైనయట....) పదిమంది కలిసి చిత్తుగా తన్ని తగిలేసినట్టు గుంటుంది. ఇవ్వాల్టికి గండం గడిచిందని పిట్ బయట పడతారు కార్మికులు. సైకిలున్నోల్లు సైకిల్లమీద వెల్లిపోతే- సైకిల్లులేనోల్లు లెఫ్ రైటే- కాలినడక రెండుమైల్లు నడువాలి ఈడ్చుకుంటూ- అయినా తప్పదుకదా! ఒక్కొక్క అడుగు లెక్కపెడుతూ, వెనుకకు ముందుకు చూసుకుంటూ ఇల్లు చేరుకోవాల్సిందేకదా!

మెడెత్తి ముందటికి చూశాను- నీర్సం కమ్మేస్తోంది. నీలికొండల మాదిరిగా కాకుండా డొక్కు గుడిసెలవరుస కన్పిస్తోంది. దానవ్వ! అలాకన్పిస్తుందే కాని గుడిసె అంత త్వరగారాదు. అడుగు ముందుకేశాను.

"తమ్మీ!" ఎవరో పిలిచారు. ఇక్కడ నాకు తెలిసిన వాళ్లెవరున్నారబ్బా! చుట్టు చూశాను- నాచుట్టూ మురికి బట్టలతో, పీక్కపోయిన ముఖాలతో, నీల్లుకారే లాగులతో, ఒంటినిండా మసిమరకలతో మనుషుల అనవాల్లు గుర్తించకుండా గ్రీసు, ఆయిలుకారే యంత్రాల్లాగా చాలామంది ఉన్నారు. (ఇక్కడో విషయం చిన్నప్పటిది గుర్తుకొస్తోంది.... మా చిన్నమ్మ ఒకతుండేది. ఊరంతటిని చెడగొడ్తందని దాన్ని ఊరిబయటే ఉంచారు. అదిచేసిన తప్పల్లా కులంకాని వాడితో లేచిపోవడం. వాడు మరెవరితోనో లేచిపోవడం జరిగిన తరువాత అది మాఊరు చేరి బజారు పాలైంది. నాకప్పుడు ఎన్నేండ్లో సరిగ్గా గుర్తులేదు. "చిన్నమ్మా వీళ్లందరిని చూస్తే నీకేమనిపిస్తుందే?" "ఏమనిపిస్తే ఏం లాభం?" 'మరి నన్ను చూస్తే?' "మొగాడని పిస్తుంది.." అని పగలబడి నవ్వేది. చెప్పచ్చేదేమంటే దాని జీవితం అందరిని ఒక్కలాగే చూడడం నేర్పింది.) ఏముఖం నావేపు అసక్తిగా చూడడం లేదు. సీనియర్ కార్మికులు జట్లు జట్లుగా ఫోర్‌మన్‌లను,

పిట్ మేనేజర్లను, మొకదమ్‌లను, సర్దార్లను తిట్టుకుంటూ నడుస్తున్నారు. ఎవరో ఎవరినో పిలిచారు కాబోలని ఇంకొక అడుగేశాను.

"నేనేతమ్మీ గుర్తుపట్టలేదా?" నాపక్కనుండే ఎవరో అంటున్నారు. ప్రక్కకు చూశాను. బాగా వంగిపోయి, బొగ్గు మసితో, పీక్కుపోయిన ముఖంలో జ్యోతుల్లాగా మండుతున్న కళ్లతో - సిగరెటు అలవాటుకు గుర్తుగా పెదిమల మీద పూతతో అతను నాదాకావచ్చి కరచాలనం చేశాడు. నిజంగానే నేను గుర్తు పట్టలేక పోయాను... అందరి మొఖాలు రగులుకునే రాక్షసి బొగ్గులే - ఎలా గుర్తుపట్టగలం-

అతనే అన్నాడు. "హైదరాబాదులో మనిద్దరం పైరవికోసం పోయి అదేదో హోటల్లో కలిశాం గుర్తుందా?"

నిదానించి చూశాను. ఇప్పుడు తెలిసింది. ఔను అతను - అతనిపేరు సాయిలు- అవును అవే చిలికికళ్లు, దొడ్డుపెదిమలు- మనిషికాస్త వంగిపోయాడు- ముసలితనం వల్ల కాదు- పనివల్ల-

"గుర్తుకొచ్చింది" అన్నాను నేను నడుస్తూ-

"గుర్తుపట్టావన్నమాట- సరే నువ్వు ఈ పాతాళలోకపు పని కెప్పుడొచ్చావు" అతనన్నాడు నావెంటనడుస్తూ-

"రెండు నెలలవుతుంది."

"రెండు నెలలైందా? మరెప్పుడు కనిపించలేదే? అయేఉంటుంది- నేను సిక్కులో ఉన్నాను- ఇవ్వాళ్లే డ్యూటీ కొచ్చాను."

హైదరాబాదులో మేము కలుసుకున్న సమయము గుర్తొస్తున్నది. అతను ఏదో మాట్లాడుతున్నాడు- మాటల్లో తిట్లే అధికభాగం- సమాజాన్ని, బొగ్గుగనులను, బొగ్గుగనుల మేనేజర్లను, దేశాన్ని, నాయకులను, మతాలను, యూనియన్లను, అందరినీ వరుసబెట్టి తిడుతున్నాడు- నేను వింటున్నాను. అతని జీవితానుభవం అతనికి తిట్లను తప్ప ఏం మిగల్చలేదు- చివరకు అతను అన్నాడు. "చూడు తమ్మీ నీ వయసెంత మా అంటె ఇరువయేద్లుండచ్చు. బతుకుఎంత గలీజుదో, క్యారమైందో నీకింకా బోధపడలే, ఈదేశమున్నది చూశావ్ల లంగలది లఫంగులది- కష్టపడ్డోనిదికాదు. కష్టపడ్డోని నెత్తి మీదమట్టే- కష్టపడకుండా మోసం చేసెటోడు పైకిపోతడు- నాకనిపిస్తది. నీ ఎదుటోని తలగొట్టటానికి నీకు డెమోక్రసీ- కాకపోతే- గిక్కడి కార్మికులకు మేం నాయకులమని కాంగిరేసులు, కమ్యూనిస్టులు అందరచ్చి చందాలు వసూలు చేసుకొని పెద్దగయి

పోయిందుర్రి- తెల్ల కమ్యూనిస్టోడు భీమ్‌రావ్ ఇక్కడి కొచ్చినప్పుడు సన్నగ పీలగా, పీరిల కర్రోలె ఉండెటోడు. దొక్కు సైకిలేసుకొని ఛాయ్‌నీల్లు తాక్కుంట తిర్గెటోడు- ఇప్పుడుచూస్తో ఎందాసిడరుకారు రెండు వెస్పాలు- ఊల్లె రెండుబంగులాలు- బేంకుల డబ్బు- బానకదుపు- వాడు మాకు చేసిందేమిటంటే- పండుగ అడ్వాన్సు లిప్పియడం- తంచనుగా జీతాలురోజు చందాలు వసూలు చేయడం- కదుపుగాలి సమ్మెచేస్తే- ముంగట నిలబడి పదిరి ఆఖరికి అటుమేసి సమ్మెకు తూట్లుబొడవడం- ఇప్పుడు నా వయసెంత నలుబై దాటుండొచ్చు. ఇరువై ఏండ్లకింద అయిదో తరగతి పాసైన- అగో గప్పటి నుంచి గిదేతట్ట మోత్తన్న- నావొల్లుచూడు మొత్తం బొగ్గేతినేసింది- నన్నుకోత్తే బొగ్గ తప్ప నెత్తురెల్లది. కాని- నాకేమి మిగలలేదు- నెత్తిమీద ఆఖరుకు వెంట్రుకలు కూడ మిగులలేదు- అవ్విపండిపోయి తెల్లబడి పోయినయ్-" ఆఖరిమాటలు చాలా బరువుగా వచ్చినయ్- గొంతులో ఎన్నేండ్లదో జీర - అలాఅని సేఫ్టీక్యాపుతీసి వెంట్రుకలు చూయించిండు.

"అంతేనండి-" అన్నాను నేను ప్రసంగాన్ని అంతటితో తుంచేయాలనే తలంపుతో. ఏవ్యక్తి జీవితం చూసినా ఏముంది గర్వకారణం. కడివెడు కన్నీల్లు- కన్నీల్ల వరదపొంగులు- ఉప్పెనలు. అందరి జీవితాలను ఇంత దుఃఖకరంగా మారుస్తున్నది ఒకేఒక బలమైనశక్తి- అదే దోపిడి- అదున్నతరువాత ఈకష్టాలన్ని అనివార్యమైనవే- అందుకే అది పోవాలని ఎందరో మహానుభావులు నిరంతరం పోరాటం చేశారు- ఇంకా చేస్తున్నారు. వాళ్లందరికీ నా వందనములు. కాని నాకిప్పుడు మాట్లాడాలంటేనే యమ బోరుగాఉంది- జీవితమంతా బోలుగా తోస్తోంది- తిరిగి తిరిగి తలతిరిగి పోతోంది. నేను కూడా నా చేతనైనంత అందరిని తిట్టినవాన్నే.... తిట్టి తిట్టి వేసట వచ్చింది. నా జీవిత పరిధి చిన్నదైనా రావాల్సిన ఆటుపోటులన్ని వచ్చాయి. నేను చదివి నౌఖరి చేసి ఉద్ధరిస్తానని మానాన్న ఉన్న రెండెకరాలు తగిలేశాడు. డిగ్రీ కాగితం, ఇంట్లో నాతో నాలుగు పొట్టలు చేతపట్టుకొని ఎక్కని గడపా లేదు. మొక్కని కాళ్ల లేవు. అమ్మాల్సిన వస్తువులన్ని అమ్మేసిన తరువాత ఇంక అమ్మటానికి ఏమి మిగులనిస్థితిలో నేనుంటే కాయితం కూడుబెట్టలేదు. 'కాల్' దొరికితే కాళ్ల తరువాత పట్టుకోవచ్చునను కొని ఆశతో ఎంప్లాయ్‌మెంటు చుట్టు చెత్తకుండి చుట్టు కుంటి కుక్క తిరిగినట్టుగా తిరిగాను. అదయిపోయిన తరువాత 'కాల్' ఉత్తగా రాదని తెలిసి, అప్పుజేసి డబ్బుపెట్టి 'కాల్' తెచ్చుకొని, వెధవ ప్రశ్నల ఇంటర్వ్యూలు ఇచ్చినా.... ఎలాగైతేనేం డిగ్రీ భూతం ఉన్నంత వరకు నౌఖరి దొరుకలేదు.

"ఏంది తమ్మి బాగా ఆలోచిస్తున్నావు;" అతనన్నాడు.

ఇంతలోకే హోటల్ చెట్టు వచ్చింది- అది హోటలంటే కనీసం గుడిసెనన్నా కాదు. పట్నం తుమ్మ చెట్టు. దానికింద ఎప్పుడో కాలి బూడిదైన బొగ్గులాంటి ముసలమ్మ- ఎర్రి నీళ్ల చాయ్.

"గీ చాయ్ చూస్తే నాకెందుకో అనిపిస్తుంది- మన రక్తం సరిగా ఇట్లానే ఉంటుందేమోనని-" అతనన్నాడు.

చాయ్‌తాగి చిల్లర డబ్బు లివ్వబోయాను- ముసలమ్మ తీసుకోలేదు. అతను నవ్వాడు- నవ్వి "అది జీతంనాడు తీస్కుంటదిలే, బ్రతుకంతా ఉద్దెరే, నగతసలే లేదు. వోల్ మొత్తం ఖతాయే.." అన్నాడు.

"సరే. గ్రాడ్యుయేటువి గీ నరకంల కొచ్చినవ్. ఆసారి నౌకరి దొరకలేదా?" కొంచెంసేపాగి అతనడిగిండు.

"ఆసారి నువ్వేస్థితిలో వెళ్ళిపోయావో? నేనాస్థితిలోనే వెళ్ళొచ్చాను. ఆసారే కాదు అలా చాలాసార్లు తిరిగిన, కాని లాభం లేకపోయింది. డిగ్రికాయితం చూసి ఎవరూ నౌకరి లేదన్నారు. ఆసారికైతే పాలిచ్చే బర్రెనమ్మిన. ఆ తరువాత అమ్మడానికి ఇంకాఏమి మిగలలేదు. మరింక పైరవి పైసలు లేకుండ నౌకరెట్లా దొరుకుతుంది? మూడేండ్ల తరువాత జ్ఞానోదయమయ్యింది. అనెజ్యూకేటెడుగా కార్డుతీసాను. ఎంప్లాయిమెంటాఫీసరుకు మూడువందలిచ్చిన. మామూలే ఓ పైరవికారుకు పదిహేను వందలిచ్చి గీ పనిలో చేరిన." అన్నాను.

"గీ పనే మొదట చేసుంటే బాపుందేది కాదూ! ఎంత వడ్డికి తీస్కున్నవ్?"

"నెలకు నూటికి ఎనిమిది రూపాయలు."

"ఎవడా ఎడ్డి మూర్ఖుడు?"

నేను నవ్వాను- అతను నవ్వాడు.

ఇద్దరం విడిపోయే దారొచ్చింది....

"అచ్చా! గుడీవనింగ్ సర్ : ఫిర్ మిలేంగే...." నేను బొక్కటోపి ఊపాను.

"అప్పుడే పోతావా? చాలా రోజుల తరువాత కలిశావు. పెండ్లి చేసుకున్నవ- సరెలే.... మా యిల్లు ఇక్కడికి దగ్గరే- కాసేపు కూర్చుండిపోయేవు రారాదు.... ఇఫ్ యూ డోంటుమైండ్!" దూరంగా గుడిసెలవేపు చూయించుతూ అతనన్నాడు.

నేను తటపటాయిస్తున్నాను. నాకోసం లక్ష్మి ఎదురు చూసేది నిజమే.... మాఫిట్‌లో అడపా దడపా ఏపెళ్లోకూలి ఇద్దరో ముగ్గురో చావడం ఈమధ్య తరుచా

జరుగుతున్నది. అందుకోసం ఇల్లుచేరేదాక ఆదోల్లకు పీచుపీచే. కాని అంతగా అడుగుతున్నాడు. అదికాక అతని ముసలితల్లిని, క్షయరోగపు భార్యను చూసినట్లుగా ఉంటుంది. మార్గంలో అతను చాలా విషయాలు తన ధోరణిలో చెప్పుక పోతున్నాడు. గుడిసెల గురించి, క్వార్టర్ల గురించి.

పందులను, మురికి కాల్వలను, ఏసాటులేకుండా స్నానంచేస్తున్న స్త్రీలను, దాటి గుడిసెలు చేరుకున్నాం. అట్టకప్పులు, పాతతట్టల గోడలుగల గుడిసెలు దాటి క్వార్టర్లు చేరుకున్నాం. సందుగొందులు దాటిన తరువాత ఓ క్వార్టరు ముందాగిండు. క్వార్టరు పనుగడ తీసి నన్ను లోపలికి ఆహ్వానించి తలుపు తట్టాడు.

"వచ్చే, వచ్చే", సన్నని గొంతు. తలుపు తెరుచుకున్నది. ఇంకా పదహారేండ్లు సరిగా నిండని పిల్ల తలుపుతీసింది. నిద్రమబ్బుతో ఉన్నట్టున్నది. నన్నుచూసి కండ్లు టపటప లాడించింది.

"అన్నయ్యపాప. నమస్కారంచేయి." అతను.

ఆమె నమస్కారం చేసింది. లోపలికినడిచాం.

గదిచూచి నాకుమూర్ఛ వచ్చినంత పనైంది. రెండుమంచాలు సరిగాపడవు. ఇరువై సం॥ సర్వీసున్న కార్మికుని క్వార్టరు అగ్గిపెట్టె. ఇతను ఎన్నివేల టన్నుల బొగ్గు తవ్వెండో? సామానే సగమాక్రమించింది. మిగతా సగంలో మంచమున్నది. మంచం మీద వెలిసిపోయిన శద్దరొకటి పరిచిఉన్నది.

అతను ఆమురికి బట్టలతోనే మంచంమీద వాలిపోయిండు. నన్నుపక్కకు కూర్చోమన్నడు.

"అమ్మాపాప, అన్నయ్యొచ్చిండు ఛాయ్‌పెట్టు-"అన్నాడు.

పాప బొగ్గులపొయ్యి అంటించే ప్రయత్నంలో బయట బొగ్గులు చితక్కొడుతోంది. పక్కవాటాలో మొగుడు పెళ్ళాం కాబోలు గుసగుసలాడ్తున్నారు. ఇందులో వయసు మీదున్న అమ్మాయి. ఒంటరిగా ఉండడం చాలాకష్టమే.

గదిని పరీక్షగా చూస్తున్నాను నేను. నాకు అలాంటి గదికూడ దొరకడం దుర్లభమే. ఎన్నేండ్ల సర్వీసున్న ఎవడు నీకిదిగో క్వార్టరని పిలిచియివ్వడు. ఖాళీక్వార్టరు కనిపిస్తే ఆక్రమించడమే.

"ఆఫీసర్లకోసం వారి పెండ్లాలకోసం లంజా కొడుకులు లక్షలు ఖర్చుబెట్టి స్విమ్మింగ్ పూల్ కట్టిచ్చు కున్నారు. మనకు గుడిసెలు గతిలేవు. పిట్‌లో చెమటలు

కారంగ బొగ్గు తీసేదిమనం. సొమ్మొకడిది. సోకొకడిది. మనం ఈడ నీల్లుదొరకక కొట్టుక సత్తుంటే వాడు ఈత నేర్చుకుంటున్నాడు.'' అలా ఇంకేదేదో అంటూనే ఉన్నాడు.

నాదృష్టి ఎదురుంగ ఉన్న ఫోటోమీద పడింది. ఆఫోటో మసిబారి దాగామాసి పోయున్నది. అందులో కుర్చీమీద ముసులమ్మ, ఆమెపక్క ఇద్దరు పిల్లలు వెనుక శాయిలు. ఆవిడ అతనిభార్య కాబోలు నిలబడిఉంది. ఫోటోకు వాడిపోయిన పూలదండున్నది. నాకు షాకయ్యింది.

శాయిలు అది గమనించాడు.

'ఆఫోటో'లో ఉన్నవారెవ్వరు బ్రతికిలేరు. నేను బ్రతికున్నా ఎప్పుడో చచ్చినవానికిం దేజమ. పాప తను ఎప్పుడో మరణించా ననుకుంటుంది. దానితో వచ్చిన చిక్కేఅది.'' అతని కంఠంలో కదలిన భావాన్ని నేను చెప్పలేను.

"వాళ్ల పోయారా?'' అన్నాను ఆవేదనగా.

"నువ్వు 74 అక్టోబరులో కలిశావు కదూ। డిశంబరులో అమ్మపోయింది. ఆర్నెల్ల తరువాత అదిపోయింది. పోతారని తెలిసికూడా ఏంజేయలేని పరిస్థితిలో వాళ్లిద్దరిని ఒదులుకున్నాను. 1976 లో వాడు తప్పిపోతాడని నాకేం తెలుసు? వాడెందుకు తప్పి పోయాడు. వాన్ని తరిమేశారు. వాడు చేసిన నేరమేమిటి? కార్మికులను కూడగట్టాడు- రివిజనిస్టు నా కొడుకుల అంతర్య మేమిటో ఎండగట్టాడు.'' అతను ఏకదమ్ముగ మవునం వహించిండు. అతని కండ్లు శవం కళ్లకుమల్లే తెరుచుకొని వికృతంగా ఉన్నాయి. అతనికి వాళ్లంతా కన్పిస్తున్నారేమొ?

"ఆసారి ఆ లంజకొడుకు ట్రాన్స్ఫర్ చేయిస్తే వాళ్లంతా బ్రతికిపోదురు.... వాళ్లిద్దరిని నిజంగా వాడే సంపేసిండు. కాని వాడింకా మంత్రి. వాడింకా ప్రజల యోగక్షేమాలు, ఆరోగ్యముగట్రా చూస్తూనే ఉన్నాడు. ఘరానా వ్యక్తి. మావోడు మాత్రం నక్సలేటు- వాన్ని దూరంగా తరిమికొట్టాడు- ఏడున్నడో కొడుకు.'' అతని కంఠం రుద్ధమైపోయింది. నేను ప్రక్కకు తిరిగి అతని ముఖం చూశాను. అతను నిజంగా ఏడుస్తున్నాడు- కన్నీల్లు చెంపల మీదిగుండా మెడమీదికి చేరుతున్నాయి.

ఏంచెప్పాలో? ఎట్లా సముదాయించాలో? తెలియలేదు.

పాప చాయ తీస్కచ్చింది.

"చూడన్నా ఎప్పుడు గిట్లేడిస్తే ఏమొస్తది చెప్పు.'' అన్నది పాప కటుపుగోలుగా.

"నీకుతెలియదే పాప. వాళ్ల చచ్చినారని కాదునాబాధ. వాళ్లను చంపేసింద్రనే. వాళ్ల చంపేస్తుంటే చూస్తూ ఏంచేయలేక పోయాను." అతను చాయందుకున్నాడు. కళ్లు తుడుచుకున్నడు.

"సారీ! కొండన్న సారీ! నిన్ను ఇక్కడికి తీసుకొచ్చి...."

"నో....నో...." ఇంకేమనాలో తెలియలేదు. చాయ్ సిప్‌చేశాను.

సాయిలు చాయ్‌తాగి పాతట్రంకుపెట్టె నొకదాన్ని తెరిచాడు. అందులోనుండి పాత పుస్తకమొకటి బయటకుతీసి అందులోనుండి ఓ కాయితంముక్క భద్రంగా బయటకు తీసాడు. నాచేతికిచ్చాడు.

"ఈ తుచ్ఛమైన దోపిడి సమాజంతో రాజీపడి కుక్కలాగా విశ్వాసంగా బ్రతక లేను నాన్న! బ్రతికుంటే కలుస్తాను.... వెతుకకు-" ఆకాయితంలో అంతే రాసున్నది. పాత కాయితం ముక్కలో పెన్సిలుముక్కతో ఒక యువకుడు రాసుకున్న కర్తవ్యమది.

మళ్లీ భద్రంగా అతనికిచ్చాను- మాసిపోయిన ఫోటోలోని నెక్కరు పిలగాడు రాజీపడలేడట.... రాజీపడలేని ఆ పిలగాని ముఖం ఇప్పుడెలాగ ఉంటుందో ఊహించుకున్నాను- లేచి నిలబడ్డాను.

"అప్పుడప్పుడు రా! అన్నయ్యా!" పాప చెప్పుతోంది. మా అన్నయ్య లేని లోటు తీర్చుమన్న ధ్వని ఆ గొంతులో ఉన్నది.

అతనికి నమస్కారం చెప్పి నడుస్తున్నాను- సూర్యుడు మండుతున్నట్లుగా తోచింది. నేను నడుస్తున్నాను.... నా వెనుకే ఆ పిలగాడు నడుస్తున్నట్లుగా ఏదో అనుభూతి.

అతను నేను తొలిసారి హైదారాబాదులో కలిసిన రోజులు గుర్తుకువస్తున్నాయి.

నేను గుమస్తాగిరికోసం ఇంటర్వ్యూకు హైదారాబాదు 74 లో కాబోలు వెళ్లాను. మా వూరి చోటా నాయకునితో కలిసి. అప్పటికే ఈ చోటా నాయకున్ని ఓ ట్రేడ్ యూనియన్ నాయకుడు కలిసిండు. నేనైతే పాలిచ్చే బర్రెనమ్మి డబ్బు నాయకుని చేతిలోపోసి అతని వెంట కుక్కలా తిరుగుతున్నాను. ఆ నాయకుడు మంతిరిగారి చుట్టు తిరుగుతున్నాడు. ఆ రాత్రి హోటల్లో మెట్లమీద కునికిపాట్లుపడుతూ నేను- అతను.... అప్పుడే కలిసింది దోస్తాని.

లాడ్జింగ్- దొరలదే.... లాడ్జింగ్‌పైన ఇకిలింతలు, పకపకలు దొరలవే. అలాంటి వికవికలమధ్య అతను చెప్పాడు.

"చూడు నీ పేరేమిటన్నావ్.... కొండయ్య.... కండ్లు తిర్గిపోతన్నయ్. నూటికి అయిదు రూపాల వడ్డీ చొప్పున పదిహేను వందలు తెచ్చిన. మా యిల్లు కొత్తగూడెం లున్నది. ఏదో అన్ననని పనిష్మెంటుగ గోదావరిఖనికి ట్రాన్స్ఫర్ చేసింద్రు. కొత్తగూడెంలో శాశ్వతరోగి అమ్మ, క్షయరోగి భార్య. మందులు వాడాలె- పిల్లల సదువున్నది. డాక్టర్లు వాతావరణం పడదంటున్నారు. గోదావరిఖనిలో నేను, కొత్త గూడెంలో వాళ్లు ఉండాలంటే కష్టంగాఉన్నది. రెండు పొయ్యిలు మండాలంటే ఎంత కష్టం- సరే అప్పు తరువాత తేర్చుకుందామని గీ నాయకున్ని నమ్ముకొని వచ్చిన. పొద్దున ఏమయ్యిందంటే.... ఎనిమిది దాటిందంటే మంతిరి దొరుకడని మంతిరింటి కురికినమ్. మంతిరి పదింటికి లేసిండు. అతనింటి ముంగట అప్పటికే క్యూ.... మాకు దర్శనం దొరికేసరికి పదకొండయ్యింది. మాట్లాడుదామనుకునేసరికే కారెక్కిండు. టాక్సీలెక్కి- మేం వెంటబడ్డం. రిడ్జ్ హోటల్లో టిఫిన్.... మంతిరిగారి బంధుకోటి కందరికి కలిసి నూటయాభయి ఎగిరినయ్- తిరిగిన కాడికే తిరిగేసరికి ఒంటిగంట య్యింది- భోజనానికి మళ్లో నూటయాభయి- రెండు వందలు టాక్సీలు మింగినయ్- రాత్రయ్యింది. ఇదిగో గీ లాడ్జింగెక్కింద్రు- మా నాయకుడు సైగ చేసిండు. మూడు వందల చిల్లర సీసాలకు, పైన నవ్వేటోల్లకు చెరినూటయాభై- మళ్లీ టాక్సీబిల్లెంతో.... ఇంతకూ నా మాట మాట్లాడింద్రో లేదో? అంతా గందరగోళంగా ఉంది- పొద్దటి నుంచి కక్కువస్తోంది- పద్మవ్యూహంలో చొరబడ్డ తరువాత...."

ఇంతలోనే "శాయిలూ!" పైనుంచి పిలుపు. శాయిలు పైకురికిండు. ఆతరువాత మరలెటోవెళ్ళి సీసాలతో తిరిగొచ్చిండు. నీర్సంగావచ్చి నాపక్కన కూలబడ్డడు.

"మనపని అయితదంటవా?" నేను. నామనసులో- కొన్నవాడు కొట్టుకుంటూ తీసుకపోతున్న మా 'జగదంబ బర్రె' ఒర్లుతోంది. దీనాతి దీనంగా మావేపు చూస్తోంది. ఇన్నేండ్లు కేవలం గడ్డిగాదంతిని మీకు చిక్కటి పాలిస్తే చివరకు మీరు వెళ్లగొడు తున్నారా? మానాన్న పటపట కన్నీల్లు ఒదులుతున్నాడు. మా అవ్వ నోట్లో కొంగుకుక్కు కొంది. ముసల్ది ఇంకా బర్రెను పునుకుతోంది.

"పరమేశ్వరునికెరుక." రోడ్డుమీద కార్లనుచూస్తూ అన్నాడు.

"యాభయ్యై మిగిలినయ్." మళ్లీ అతనే అన్నాడు- ఏడుపు ముఖంతో.

ఆతరువాత నాకు పిలుపొచ్చింది. పైకిపోయి వాళ్లను చూసిన తరువాత తల తిరిగిపోయింది. వాళ్లు జంతువులో మనుషులో అర్థంకాలేదు. వాళ్లందరికి కోరలున్న ట్లుగా, స్వయాన పెద్దపులులే కుర్చీలమీద కూర్చుండి మాంసాన్ని ఆరగిస్తున్నట్లుగా

తోచింది. ఆడవాళ్లిద్దరి ఒంటిమీది గుడ్డలు చిరిగిఉన్నాయి. ఒకామె కొంగునొకడు గుంజుతున్నాడు. ఇంకొకని చేతిలో ఆవిడ చెయ్యున్నది.

"లంజ నాకు నువ్వేకావాలి." అంటున్నాడు కొంగుపట్టుకున్నతను. "మూలిపళ్ల రాలగొడ్త. నాకు ఈలంజే కావాలె- వీల్లేదు.'' ఇంకొకడు.

మేనేజర్ ఏదో సదిరి చెప్పుతున్నాడు.

''వీల్లేదంటే వీల్లేదు. ఇంకెవత్తి నాకొద్దు."

''ఇద్దరం ఒకేసారి- రండి." చీరకొంగతని సలహా. ఆమె ఏడుస్తోంది. గింజు కుంటోంది. ఆమె ఏడుపుకు విలువలేదు.

"సోడాలు పట్రా. పేటర్ ఏన్నోసచ్చిండు. మేనేజర్ డైలమాలో పడ్డడు." అన్నడు మానాయకుడు.

నేను సోడాలు తెచ్చి పైన యిచ్చేటాల్లకు వాళ్లిద్దరు- ఆమె అక్కడలేరు. నాకు మా చిన్నమ్మ గుర్తుకొచ్చింది. సోడాలిచ్చేసి కిందికొచ్చేసరికి శాయిలు మెడ వేల్లాడేసు కుని కూకుండి బజార్లకు చైతన్య రహితంగా చూస్తున్నాడు.

''ఏమయ్యింది'' నేను.

"ఇంతచేస్తే వానవ్వను కుక్కలు దెం.... ఆ మినిష్టరుకు ఈ మినిష్టరుకు మంచిగ లేదట" అన్నడు-

నేను పక్కలో బాంబుపేలినట్టుగా అదిరిపోయాను- పదిహేను వందరూపాయల నోట్లను ఎవడో కసపిస నమిలి మింగుతున్నాడు.

"మరి పదిహేను వందలు?'' నేను అనీ అనకముందే- అతను చివాలును లేచి నాచేయందుకొని గుంజుక పోయిండు- ''ఇక్కడ మనముంటే ఇంకా అవసరాలు కలు గుతాయి- చివరకు ఎవని దుకాణమో పగులగొట్టాలె....దా.'' అని బారుల కీడ్చుక పోయిండు-

నాకు మా అమ్మనాన్న కన్పిస్తుంటే అతను చిత్తుగా తాగిండు- నన్ను బలవంతం చేసిండు- నాకు అప్పటికే కక్కు వస్తున్నది. అతను ఏదేదో వదురుతూ బయటికొచ్చాడు-

ఆతరువాత అతను నాదగ్గర అయిదు రూపాయలడుక్కొని ఆరాత్రే వెళ్లి పోయిండు.

నాకు తెలియకుండానే గుడిసె చేరుకున్నాను. నాకోసం లక్ష్మి నిజంగానే ఎదురు చూస్తోంది.

2

ఈ దేశంలో ఎవడి జీవితానికి భద్రతలేదు. ఏ క్షణంలో బ్రతుకు ఏఅండలేకుండ నడిబజారులో నిలబడుతుందో ఎవడు చెప్పలేడు. శ్రామికుల జీవితాలు అంతే. శ్రామికుల జీవితాలు ఎంతఅనిశ్చితమైపోతే దోపిడిదార్ల మనుగడకు అంతముప్పు. దేశంనిండా సమస్యల ఎండుటాకులు పరుచుకొని ఉన్నప్పుడు, మంట ఎక్కడో ఓకాడ అంటుకొని తీరుతుంది. ఎవడైతే ఇరువై నాలుగ్గంటలు కష్టపడికూడా తన కనీసవసరాలైన కూడు గుడ్డకు నోచుకోక దినదిన గండంగా బ్రతుకుతుంటాడో? వానికి జీవితమే పోరాటం నేర్పుతుంది. ఎమీబా కూడ అంతిమక్షణం వరకు తన ఉనికికోసం పోరాటంచేస్తుంది. దీనికి నేను దాఖలాలు ఋజువులు చూయించాల్సిన పనిలేదు-

అయితే చాలామంది పరిస్థితులతో రాజీపడతారు- అందుకోసం శతవిధాల ప్రయత్నాలు జరుగుతుంటాయి- అంతిమంగా "రాజీ"తొలిగిపోతుంది- అదంతా వేరేవిషయం.

"రాజీ పడలేను" అన్న శాయిలు కొడుకు ఎందుకు రాజీపడలేడో? అతని జీవితం తొలిపాదంలోనే ఎన్ని ఎదురుదెబ్బలు ఎదుర్కొవాల్సి వచ్చిందో? ఆచిన్నారి మెదడులో ఎన్నివందల మెఘావాట్ల విద్యుత్తున్నదో ఎలాచెప్పడం?

ఆపిలగాడు రోజు గుర్తుకు వస్తూనే ఉంటాడు. నేను అప్పుడప్పుడు శాయిలు వెంట అతనింటికి వెళుతూనే ఉన్నాను. అదేపాత మంచంలో, వెల్సిపోయిన శద్దర్‌లో కూర్చుండి ఆనెక్కురు పిలగాన్ని తదేకంగా చూస్తూనే ఉన్నాను. పాప వాయ్‌కాస్తుంది- ఎన్నోమాటలు చెపుతుంది. ఆమాటల్లో, ఆగొంతులో ఇప్పుడిప్పుడే కొత్త ఆశలు-

అతను అప్పుడప్పుడు దగ్గుతున్నాడు. దగ్గినపుడు నెత్తురు పడుతూఉంది. అప్పుడు అతని ముఖంలో మృత్యువు నీడలు తొంగిచూస్తాయి. ఎరుపెక్కిన కళ్లల్లో ఇంకిపోయిన కన్నీళ్లు- అతని సర్వస్వం పాపయే- కాని అతను పాపనుచూసి బాధపడుతుంటాడు.

కాలం కదిలిపోతోంది- పార్టీలు మారుతున్నాయి- మారినప్పుడల్లా ఎన్నెన్నో కొత్తవాగ్దానాలు చేస్తూనేఉన్నారు- మీటింగులు జరుగుతూనే ఉన్నాయి.... ప్రణాళికలల్లో వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్టుగా పేపర్ల నిండా అంకెలు కన్పిస్తునే ఉన్నాయి.

కాని కార్మికుల జీవితాలల్లో మౌలికమైన మార్పులంటూ లేనేలేవు- అదే బొక్క టోపి, మసి గుడ్డలు, పీక్కపోయిన దవడలు, ఎరుపెక్కిన కళ్లు, గవర్నమెంటు నీల్ల సారా; అవే పందుల గుడిసెలు- రాత్రి మేమింకా మా భార్యలను, పిల్లలను విడిచి

బొగ్గుతట్టలు మోస్తూనే ఉన్నాం. ఉత్పత్తి పెంచుతున్నాం- కాని- మా జీవితాలల్లో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ఆరోజు ఏ రివిజనిస్టు నాయకుడు లేకుండానే మా పిట్‌లో సమ్మె మొదలైంది. సమ్మె కారణం అతి స్వల్పమైనదే కావచ్చు- కాని సమ్మె తీవ్రరూపం దాల్చింది. సర్పేసు వర్క చేసే టెంపరరీ మజుదూర్లు ఎండలో కాలేకాళ్లతో తట్టమోయాలి.... తీరా తెచ్చుకున్న టిఫిన్ తినాలంటే ఎర్రటెండే గతి. కనీసం మంచినీళ్ల నల్లానన్నలేదు- ఈ దేశంలో మంచినీళ్ల నల్లకోసం రేకుల షెడ్డుకోసం కూడా సమ్మె చేయక తప్పని పరిస్థితి.

సమ్మె వుధృతమై అన్ని ఇంక్‌లైన్‌లను వూపింది. మొత్తం సర్ఫేసు వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు- వాళ్లకు మద్దతుగా అన్ని కార్మిక సంఘాలు ప్రకటనలుచేశాయి. ట్రేడ్‌యూనియన్ నాయకులు నిర్వీరాపంగా ఉపన్యాసాలు దంచుతూనే ఉన్నారు. మేనేజిమెంటువారితో మంతనాలు జరుపుతూనే ఉన్నారు. కాని నల్లాలు పెట్టబడలేదు- రేకుల షెడ్డు నిర్మాణము కాలేదు.

3

సరిగ్గా అలాంటి పరిస్థితిలోనే మా ఫిట్ పరిస్థితి ఏమీ బాగలేదు. అన్ని గులాయిలు (బొగ్గు తవ్వుతున్న ఏరియా) లాంగ్‌బార్ (ప్రమాద స్థితిలో గులాయిని మూసి వేయడం) అయ్యే స్థితిలో ఉన్నాయి. దాదాపు అన్ని గులాయిలల్లో అంచనా ఒకపైతే కూలడం పేరొకటౌతున్నది. అలాంటి పరిస్థితిలోనే మేము డ్యూటీ మీదికెళ్లాము. ఒకటవ నంబర్, రెండవ నంబర్, నాల్గవ నంబర్ గులాయిలు మూసిపేశారు, మూడవ నంబరు గులాయి కూడ ఏమంత కండీషన్‌లో లేదు. ఆ విషయం మీద మేము పని మీదికి వెళ్లేముందే వోర్‌మన్‌తో ఘర్షణ పడ్డాము- కాని వాడు చిన్న ఏనుగుపిల్ల- వానికి ఏజెంట్ల కాల్లునాకుడు సరదా- ఇక్కడ ఎంత ప్రమాదమైన పర్వాలేదు- బొగ్గు కుప్పను ఏజెంటుకు చూయించాల్సిందే- అందరం భయం భయంగానే డ్యూటీ మీదికెళ్లాము- షాట్‌ఫైరర్ మందు దట్టించిండు- పేలింది- బొగ్గు కూలింది. కమాన్ కర్ర టగటక లాడించుకుంటూ అక్కడిక్కడ పొడిచుచూసిండు- బాగానే ఉందని కండ్లెగరేశాడు- మొకదమ్. కదిలిండు.

శాయిలు తట్ట, చెమ్మస్ తీసుకొని లోపలికి నడిచిండు- అందరిని తిడుతూ.... ఎందుకో అందరి మనుసుల్లో బుగులున్నది- అయినా మరో యిద్దరు శాయిలు దగ్గరికి నడిచిండ్రు.

శాయిలు చెమ్మస్ ఎత్తి బొగ్గు కుప్పకు కుచ్చిండు అంతే....

ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు.... నేనుమాత్రం హాస్పిటల్ బెడ్డుమీద ఉన్నాను. నా తలకు బలమైన గాయాలే తాకినయ్. నా ప్రక్క లక్ష్మి నిలబడిఉన్నది. మా నాన్న, అవ్వ ఎడంపేష్తున్నారు.... కథంతా మామూలే....

మధ్యాహ్నం సమయానికి పాపవచ్చింది. పాపను ఆ స్థితిలో ఇదివరకు ఎప్పుడు నేను చూల్లేదు. తలంతా పీకుచగట్టుకపోయింది. తుఫాను గాలిలో తప్పిపోయిన గువ్వ పిట్టలా చూస్తోంది. వచ్చి రావడంతోటే నన్ను చుట్టుకొని ఏడ్చింది.

ఆతరువాత లక్ష్మి బలవంతంగా బయటకు పాపను తీసుకవెళ్లింది. డాక్టరు, ఇంజెక్షను ఇచ్చి వెళ్ళాడు.

ఆతరువాత మాషిట్‌లో నాతో పనిచేసే లింగయ్య వచ్చికలిసిండు. అతను చెప్పిన విషయాలు విని నేను చావనందుకు విచారించాను.

"అప్పుడు కూలిన పెళ్లకింద శాయన్న మైసన్న కనీసం కన్పించకుండ పోయిండ్రు వాళ్లను బయటకు తీయడంకూడ సాధ్యం కాలేదు. బొంద్యాలు మాత్రం మొండం ఈతల ఉండంగ కాళ్ల పెళ్లకింద ఉండిపోయినయ్. మూడులోజులు ఎంత ప్రయత్నించినా కాళ్లతీయడం సాధ్యం కాలేదు. చివరకు అక్కడికి కాళ్లకోసేసి తీస్కచ్చింద్రు. ఇంకా తెలివికి రాలేదు. పాపం శాయన్న బిడ్డగతే ఏడ కాకుంటయ్యింది. బాయి బాయంత లాంగ్‌బార్ చేసింద్రు. పర్మనెంటోల్లంత పయిప్ ఇంక్లైన్ల చేత్తుండ్రు. ఇంకొందరిని కొత్తగూడెం పంపింద్రు." ఆ తరువాత లింగయ్య ఆగిండు.... అగి అటిటు చూసిండు.

"మనందరిని తీసేసిండ్రు. వీలునుబట్టి...." లింగయ్య ఏదో చెప్పుతున్నాడు. డాక్టరు మళ్లీవచ్చి లింగయ్యను పంపించేసిండు.

బయట పాప ఏడుస్తున్నట్లున్నది. సన్నగా మూలుగు విన్పిస్తోంది.... మాఅవ్వ ఓదార్చుతున్నది. తల వంచాలనుకున్నాను. బాధగా యుంది. పక్కగోలుగా తిరిగి కిటికీవేపు చూశాను. లక్ష్మి కిటికీ నుండి ఎర్రటెండలోనికి చూస్తోంది.

అవును.... బ్రతుకంతా ఎండే అయిపోయింది.

ఆ సమయంలో శాయిలు కొడుకు రాజీపడలేని నెక్కరు పిలగాడు కన్పించాడు. ఏ బాధాసర్పదష్టులమధ్య, ఏ పతితులమధ్య? ఏ తాగుబోతులమధ్య, దొంగలమధ్య,

గుండెలని చిక్కుళ్ళు

ఆరోజు గొప్ప విచిత్రం జరిగింది.

రైల్వే స్టేషనున్న ఆ చిన్న పట్టణంలో నాకో మిత్రుడున్నాడు. అతన్ని కలవ డానికి వెళ్తున్నాను. అతడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు.

ఇసుకతో నింపివున్న గాడిదల బండ్లు బారులు దీర్చి బరువుగా కదులుతున్నాయి. వాటి పక్క పక్కన నడవడం నాకు కష్టంగా తోచింది. కష్టంలో భారంగా వదిలివేయ బడుతున్న గాడిదల శ్వాస నా వీపుమీద దెబ్బపెట్టులాగా తగలడం భరించలేకపోయాను. రైల్వే పట్టాలకు ఆవలివైపు వున్న మరోబాటకు చేరుకుందామని నిశ్చయించుకున్నాను. పట్టాలు దాటుతున్నప్పుడు- చక్రాల శబ్దంలో ఆవిరి వదిలేస్తూ వస్తున్న రైలు కనిపించింది. మరో క్షణం తర్వాత, ఏడెనిమిది అడుగుల దూరంలో ఒక కుర్రవాడు కనిపించాడు. అతడు పట్టాలమధ్య రాళ్ళలో దేనికోసమో వెదుకుతున్నాడు. వస్తున్న రైలును ఏమాత్రం పట్టించుకోకుండా తన పనిలో తాను నిమగ్నమై వున్నాడు.

"లేలే- అక్కణ్ణించి లే" గాబరాగా అరుస్తూ అతనివైపు పరుగెత్తాను. బండ్లు నడుపుతున్న వాళ్ళు కూడా గట్టిగా కేకలేశారు.

తిరుగుతున్నాడో?.... వాళ్ల జీవితాల్లోని ముళ్లను ఎత్తిచూపి దానికి మార్గమేమిటో చెప్పుతున్నాడో?.... ఏ అడివి కడుపుల గిరిజనులతో చింతంబలి తాగుతూ, విల్లంబును ఎక్కుపెట్ట నేర్పుతున్నాడో? నాకేం తెలుసు....

కాని నాకు మాత్రం అతను జీవిత సత్యాన్ని బోధిస్తున్నట్టుగా అన్పిస్తుంది- "జీవితంతో రాజీ పడలేము ఈ సమాజం; దోపిడిదార్లు రాజీపడనీయరు- బ్రతుకును దినదిన గండంగా చేస్తారు- తప్పనిసరైన పరిస్థితిలోనే మనం పోరాటం చేయాల్సి వస్తుంది."

లక్ష్మిని పిలిచి నేను లేస్తానన్నాను- లక్ష్మి డాక్టరును అడిగివచ్చింది- తోడుగా నర్సుకూడా వచ్చింది. కిటికీ ప్రక్క స్టూల్‌మీద కూర్చున్నాను- బహుశా ఇంకో పదిహేను రోజుల్లో కోలుకోవచ్చు- అవిటి అయితే కాలేదు- నానా గడ్డికరచి సంపాదించిన ఉద్యోగం ఊడిపోయింది.

కిటికీ నుండి బయటకు చూశాను- భూమి మండుతోంది- రేగుతున్న దుమ్ము మండుతోంది- ఆ మంటల్లో గుడిసెలు కాలిపోతున్నాయి... ఆ మంటల్లోనే మా నాన్న, అవ్వ, పాప నడుచుకుంటూ వెళ్ళిపోతున్నారు- ఇంకా పదిహేను రోజులకు నేను లక్ష్మి కూడ అదే మంటలోకి వెళిపోతాము.

కుర్రవాడు తల పైకెత్తి, నిదానంగా నిబ్బరంగా రైలును చూసి ఒక్క గంతేసాడు. రైలు సుడి గాలిలా భయంకరంగా ఇనుప రాక్షసిలా ముందుకు దూకింది. రైలు అతణ్ణి భూమ్మీదికి విసిరేసినట్టు అనిపించింది. జనమంతా పిల్లాణ్ణి గట్టిగా మందలిస్తూ చుట్టు మూగారు. అతడు పదకొండేళ్లో, పన్నెండేళ్లో వుంటాడు. నీలి రంగు చొక్కా తొడుక్కున్నాడు. గుండీలు సరిగా పెట్టుకోలేదు. పెద్ద నుదురుకింద అతడి కళ్ళు మెరుస్తున్నాయి. అతడి కనుబొమ్మలు సన్నగా అందంగా వంకరతిరిగి అమ్మాయి కనుబొమ్మల్లా వున్నాయి. రెండు చేతుల్ని జేబుల్లో చేర్చి గునుస్తున్నాడు "నాకేమయిందని– బాగానే వున్నానుగా ?"

ఆ మాట అనడంతోనే అతడి చెంప చెళ్ళుమంది.

"అంత మాత్రానికి ఎందుకు పుట్టావురా నువ్వు"– ఒక మధ్య వయస్కురాలు కోపం పట్టలేక అరిచింది. "చావాలనుందా ఏం ?"– ఆమె విసురుగా అతని జేబుల్లోంచి పిడికిలి నిండా చిక్కుడు గింజల్ని తీసి రైలు పట్టాలపైకి విసిరేసింది. అతని ముఖం క్రమంగా ఎరుపౌతూవుంది. అతనిలో క్రోధం గొంతెత్తి అరిచింది. "నా చిక్కుళ్ల పారేయడానికి నువ్వెవరు ?"

"నేనెవరా ?" ఆ స్త్రీ కఠినంగా అంది. "నేను నీ అమ్మని." అతడు తన తల్లిని ఓ క్షణం తీక్షణంగాచూసి, గిరుక్కున తిరిగి ఊరివైపు నడవడం ప్రారంభించాడు. అతనితల్లి బండిదగ్గరకు తిరిగిపోయి గాడిదల్ని 'గిడ్డ్యాప్' అని అదిలించింది.

ఎక్కడివాళ్ళక్కడ వెళ్ళిపొయ్యాక ఒక చిక్కుడు గింజ ఏరుకున్నాను. అదెంతో అద్భుతంగా వుంది. అలాంటిది నేనెప్పుడూ చూళ్ళేదు. అది బటాణీ గింజలాగా గుండ్రంగా వుంది. కాని కొద్దిగా సలుపుంది. వేరుశనగల్లాగా మందంగా బలిష్టంగా వుంది.

ఈ కుర్రవాడు వీటిని ఎక్కణ్ణించి సంపాదించాడో ?

అసలు ఈ రైలుపట్టాల మధ్యన ఈ గింజల్ని వదిలేసి వెళ్ళిన వాళ్లెవరో ?

....

ఆ రైలు పట్టాలమీద
కాలం
పది సంవత్సరాలు ముందుకు పరుగెత్తింది.

మళ్ళీ ఈ సంవత్సరం అక్టోబరు చివర్లో నేనా జిల్లాకు వెళ్లవల్సి వచ్చింది. దేశ యువజన సమాఖ్యవారి సభల సందర్భంగా జనాభాలెక్కల్ని పరిశీలించేందుకు నియ

మించబడ్డాను. జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శికి తీరుబడి లేనందువల్ల ఆమె, నన్ను కామ్రేడ్ చాంగ్ సు-చూను కలవవల్సిందిగా కోరింది. చాంగ్ ఒక ఉపాధ్యాయుడే గాక యువసేనలో ముఖ్యుడని చెప్పింది. చాంగ్ నివసించే ఆ వూరిని గూర్చి ఆమె చెబుతూవున్నప్పుడు నా జ్ఞాపకాలలో ఏదో మెరిసింది. చిక్కుళ్ళేరుకునే ఆ కుర్రవాడు జ్ఞాపకానికొచ్చాడు.

వెనకబడిన తరగతి వ్యవసాయదారుల సంఘం తరపున, ఒక స్త్రీ ప్రతినిధిని కలవాల్సొచ్చింది. ఆమెను చూడగానే పదేళ్ళక్రితం కోపంతో ఆ కుర్రవాణ్ని కేకలేసిన తల్లి స్ఫురణకొచ్చింది. కాని ఆమె నన్ను గుర్తుపట్టలేదు.

"జనాభా లెక్కలు పరిశీలించే విషయమై నేను చాంగ్ సు-చూను కలివాలి- అతడిక్కడే వున్నాడా?" నేను సెక్రటరీ ఆదేశాన్ని తెలియజేశాను.

"వాడు నా కొడుకే లెండి. అతడిక్కడ ఉపాధ్యాయుడు"- ఆ స్త్రీ జవాబిచ్చింది. "కాని యువజన సమాఖ్యతోనూ, విజ్ఞాన శాస్త్ర సమితితోనూ అతనికి దగ్గరి సంబంధాలున్నాయి. యింటికి అరుదుగా వస్తుంటాడు. బయటి పనులతోనే సతమతమౌతూంటాడు-" తన కొడుకు సాధించిన విజయాలన్నీ తనవే అయినట్లు కొడుకుపట్ల ఆమె తన సంతృప్తిని కనబరిచింది.

నుదురుమీద, కళ్ల చివర వయసు తెచ్చిన ముడతలు తప్ప. ఆమె అప్పటికీ యిప్పటికీ అంతగా మారలేదు. ఆమెకు, ఆమె కొడుక్కు ముఖ్యంగా వున్న పోలికల్లా సన్నగా, వంకర తిరిగిన కనుబొమ్మలు- నేను చిన్నగా నవ్వుకున్నాను ఆమె నవ్వింది- ఇంతకు ముందు ఆవిడ చెప్పిన విషయాల గూర్చి నవ్వుతున్నా నేమోనని అనుకుని వుంటుంది- బహుశ.

"క్షమించండి! వాగుడుకాయలాగ వాగుతున్నానా?" అని మాట మార్చింది. "ఇది మాకెంతో రుచికరమైన పదార్థం ఇవిరుచి చూసేసరికి టీ చేసుకొస్తాను" అంటూ ఆవిడ ఒక చిన్నపళ్ళెం తీసి ముందుంచింది.

"ఓ-గుండ్రని చిక్కుళ్ళాఇవి?" నేనాశ్చర్య పొయ్యాను. బాగా ఉడకబెట్టినవైనా గుండ్రంగా పుష్టిగావున్న ఆచిక్కుళ్ళను గుర్తుపట్ట గలిగాను.

"అవును. నిజమే. వాటినిక్కడ అలాగే పిలుస్తారు.'' అని చెప్పిందావిడ.

పదేళ్ళక్రితం నేనుచూసిన ఆసంఘటన జ్ఞాపకానికి తెచ్చాను. అంతవరకూ గర్వంగావున్న ఆమె ముఖకవళికలు విషాదంగా మారాయి. అవన్నీచెప్పి ఆమెను బాధ పెట్టినందుకు క్షమాపణ కోరాను. ఆమె అదేంకాదన్నట్లు తల అడ్డంగా తిప్పింది.

"పిల్లలు అమాయకులు. వారిని సరైన దారిలో పెట్టడం కావాలి. ఉదాహరణకు మీ అబ్బాయినే తీసుకోండి. ఈరోజు అతడొక సంఘసేవకుడుకదా!–" అన్నాను.

"నేను నిజంగా ఆరోజు అట్లా చేసివుండాల్సింది కాదు"– అంది. ఇదో అర్థం లేని మాటలాగా అనిపించింది. ఎందుకంటే ఏతల్లయినా అలాంటప్పుడు తన బిడ్డను అలాగే తిడుతుంది. కాని ఈవిడ ఉద్దేశ్యం అందుకు భిన్నంగావుంది. కొంతసేపటికి, ఆ సంఘటన జరిగిన తరువాత విషయాలన్నీ ఆమె నాకు వివరంగా చెప్పింది–

కొడుకే కాకుండా ఆమెకో కూతురుంది. వాళ్ళిద్దర్నీ ఆమే పెంచాలి. వాళ్ళను చూడకుండా ఆమె ఒక్కరోజైనా గడిపేదికాదు. "నీ పిల్లలు పెరిగాక వాళ్ళ తండ్రి లాగా నౌకాదళంలోచేరి దూరంగా వెళ్ళిపోతే ఎలా?"– అని యువసేన ప్రధానాధికారి విమర్శించేవాడు. "దాన్దేముంది? నేనూ వాళ్ళనే అనుసరిస్తాను" నవ్వుతూ జవాబిచ్చేది.

ఆరోజు జరిగిన సంఘటన ఆమెను బెంబేలెత్తించింది. తన భర్త దూరంగా వుండడంవల్ల వాళ్ల బాధ్యత ఆమెదే. కొంపదీసి ఏదైనా అఘాయిత్యం జరిగితే తన భర్తకు ఆమె ముఖమెలా చూపగలదూ? ఆ తరువాత ఆమె స్థిమితపడడానికి కొన్ని రోజులు పట్టింది. కాని ఆమె కొడుకు మాత్రం ఆమెను చూడగానే ముఖం కందగడ్డ లాగా చేసుకునేవాడు. ఉండబట్టలేక చివరికి ఓరోజు అడిగింది. "ఏమిటలా ఎప్పుడూ ఏడుపు మొహంవేసుకుంటున్నావ్ ?"

"లేకపోతే, నిన్ను చూసినప్పుడల్లా పళ్లికిలించమంటావ్– అవునా ?"– ఆ పన్నెండేండ్ల కుర్రాడు బలవంతంగా చిరునవ్వు ఛాయల్ని ముఖం మీదికి తెచ్చుకున్నాడు. వాళ్లమ్మ విచారంలో మునిగింది.

గాడిదల బండ్లమీద ఇసుక లాగించడానికి ఆమె ప్రతిరోజూ తెల్లవారుఝామునే లేచేది. ఆ పనికిక అంతు వుండేది కాదు. నదిలోని ఇసుకంతా కష్టపడి, చెమటోడ్చి తవ్వేస్తే నది పొంగి ప్రవహించినపుడు మళ్లీ ఇసుకతో నింపేసేది. ఆ ప్రాంతంలోని యువసేన ఏడెనిమిది బండ్లతో ఇసుక తరలించి దూరప్రాంతాలకు పంపేవారు. ఇసుక ఎంతో అవసరం గనక, దాంతో ఆ దళానికి కొంత డబ్బు వచ్చేది. ఒకరోజు ఆమె మరింత ఉదయాన్నే లేచి, మూడు క్యూబిక్ మీటర్ల ఇసుక పంపించింది. తరువాత బండిని వీధిలోకి నడిపించింది. ఒక పాకెట్ పచ్చి బటాణీ గింజల్ని కొని, యింటి కెళ్లి వేయించి పళ్లెంలో పెట్టింది.

"చెల్లాయి నువ్వూ పంచుకు తినండి"– అని ఆమె కొడుక్కు చెప్పింది.

మూడు రోజుల తర్వాత-

"అన్నయ్యేమీ తినడం లేద"ని కూతురువల్ల తెలుసుకుంది.

"నీకీ గింజలెందుకు కావుంటాయి? రైళ్ల నుండి పట్టాలమీద రాలి పడిపోయిన చిక్కుళ్లు కావుంటాయి"- కొడుకును ఎత్తిపొడుస్తూ అంది.

"అవి తినడానికేంకాదు"- కొడుకు విసురుగా జవాబిచ్చాడు.

"వాటిని మేం విత్తాలను కుంటున్నాం."

వెంటనే, ఆవిడకు పిల్లలు సాగుచేసుకునే చిన్నమడి జ్ఞాపకాని కొచ్చింది. "అంత మాత్రానికి ప్రాణాలకు తెగించాలా? నాకుచెబితే బజారు కెళ్లినపుడు తెచ్చేదాన్ని కదా!"

"ఆచిక్కుళ్లు ఇక్కడివా ఏమిటి?- అవీ- టచైవి"

దాంతో ఆవిడకోపం తారాస్థాయి నందుకుంది. "అవి ఎక్కడివైనా వన్నది నా కనవసరం. నువ్వుమాత్రం రైలుపట్టాలవెంట తిరగడానికి వీల్లేదు."- అంటూ కేక లేసింది.

కుర్రవాడికళ్లు ఉక్రోషంతో పెద్దవయ్యాయి. అప్పటినుండి వారిమధ్య ఎడం ఎక్కువౌతున్నట్లుగా ఆతల్లి భావించింది. ఓరోజురాత్రి అతడు తలదిండు తీసుకుని తల్లి నుండి దూరంగావెళ్లి పడుకున్నాడు. ఎందుకని అడిగితే తను పెద్దవాడి నయ్యానని, ఎప్పటికీ ఒకేచోట పడుకోలేనని చెప్పాడు. ఇలా జరగడం సర్వసామాన్యం. కాని ఆ తల్లి మరోవిధంగా అర్థం చేసుకుంది. "నేను పెరిగాను. ఇకనీ సహాయం ఏమీ అక్కర్లేదు-" అన్నట్లు భావించింది.

పొలంలో పనిచేసేప్పుడు ఒక స్త్రీ చెప్పింది "రాత్రి సినిమాలో మా చంటిది బూట్లు పారేసుకుంది. నీ కొడుకు సు-ఛూ వల్ల చివరకు దొరికాయి." మరోస్త్రీ చెప్పింది "అక్కా ఈ నదిఒడ్డు చూశావా? ఎంత శుభ్రంగావుందో - పగలు మీ సు-ఛూయే కష్టపడి ఓపిగ్గా బాగుచేసాడు.' ఇదివరకైతే ఇలాంటి మెన్నెన్నోవిని సంతోషించేది. కాని ఈ మధ్య వాళ్ళంతా తననేదో ఓదార్చేందుకు చెబుతున్నారను కుంటుంది.

తూర్పు సముద్రపు దళంలోవున్న తన భర్తకు కొడుకును గురించి అన్ని విషయాలతో వివరంగా ఉత్తరం రాసింది. సుదీర్ఘమైన అతడి ప్రత్యుత్తరంలో "మన వాడు దేశానికి సంబంధించిన వాడు. ఈ సమాజపు ప్రభావం వాడిమీద చాలావుంది. నువ్వు పెంచుదామనుకున్నట్టుగా వాడుపెరగడు"- ఉత్తరం చదువుకుని "ఆఁ ఉత్తి కబుర్లు" అని తనకు తాననుకుంది.

ఆసాయంత్రం చివరి ఇసుక బండి ఖాళీచేసి, లోగడ తన కొడుక్కు పట్టాలమీద ప్రమాదం సంభవించ బోయిన స్థలానికి పోయింది. చుట్టుపక్కలంతా చిక్కుళ్లకోసం కలెబోసింది. కాని ఒక్కటికూడా దొరకలేదు.

బడి వదిలారు. ఆమె కొడుకు యింటికొచ్చాడు. వస్తూ వస్తూ గాడిదల కోసం బుట్టెడు కలుపుమొక్కలతో వచ్చాడు. అతని మెడలో కొత్తఊల వేళ్లాడుతూ కనబడటంవల్ల, కొనడానికి డబ్బులెక్కడివని అడిగింది. కుర్రవాడు ఆమెవంక దృష్టి సారించాడు. కలుపుమొక్కలన్నీ కుండీలోవేసి జవాబిచ్చాడు. "ఎక్సర్‌సైజు నోటు పుస్తకాల కోసం నువ్విచ్చిన డబ్బులో నుండి...."

"అయితే నువ్వవి కొనుక్కో లేదన్నమాట" కఠినంగా అంది. యింట్లోకి అతణ్ణి అనుసరిస్తూనే మళ్లీ అంది. "ఎక్సర్‌సైజు నోటు పుస్తకాలెందుకు కొనుక్కోలేదూ?"

అతను తనచిన్న సంచిలోంచి ప్యాడ్‌లాగి తెల్లకాగితం చూపించాడు. దానిమీద తను కావల్సిన లెక్కలన్నీ చేసుకోగలనని చెప్పాడు.

అకస్మాత్తుగా ఆమెకేదో తట్టింది. "నువ్వు మార్కెట్‌కు మళ్లీ వెళ్లావన్నమాట!"

"లేదు. ఒకతన్ని కొనుక్కు రమ్మంటే తెచ్చాడు. కాని నేను వెళ్లాలనుకుంటే, ఒక్కణ్ణి కూడా వెళ్లగలననుకో"- నింపాదిగా సమాధానమిచ్చి తనసంచితో బయటికెళ్లిపొయ్యాడు, తన తోటివాళ్లతోకల్సి హోం వర్క్ చేసుకోవడానికి.

టేబుల్ దగ్గర కూర్చున్న ఆమె తలకు చేయిఆన్చి, అలాగే చూస్తూవుండింది. అలాగే ఆలోచిస్తూ వుండింది. యువసేన ప్రధానాధికారి రావడం కూడా గమనించలేదు. అతడేదో అడగడంతో తేరుకుని, ఆలోచనల్ని కప్పిపుచ్చుకుని "ఏంలేదు కొంచెం అలసటగా వుంటేనూ...." అంది.

"అలాగయితే నాతోరండి"- ఆ వృద్ధుడు సంతోషంగా పిలిచాడు. వాళ్లిద్దరూ ఆయింటి ఆవరణ దాటేసి, చిన్న సరస్సుని, పూలచెట్లనూ కందకాన్నీ దాటారు. ఏటవాలుస్థలం చేరుకోగానే ఆవృద్ధుడు ఆగాడు. ఆస్థలమంతా ఆమెకు బాగా పరిచయమే. అంతకు ముందు బీడుగావుండేది. వసంతోత్సవానికి ముందే యువసేన ప్రధానాధికారి, గ్రామస్థులు కలిసి అక్కడ కొన్ని పనసచెట్లు నాటారు. అవి చిన్న మొలకలొచ్చాయి. అసలు- అతనేంచూపెడదామనుకుంటున్నాడోనని ఆమె ఆవృద్ధునివంక వింతగాచూసింది.

అతడు నేలమీద కూర్చుని పిడికెడు మన్ను చేతిలోకి తీసుకుని 'చూడూ' అని చూపించి "ఈ బంగారు మట్టి సు-ఛూ ఇంకా మిగతాపిల్లలు కలిసి తెచ్చారు" అన్నాడు.

ఆమె మొహమాటంగా నవ్వింది.

ఆవృద్ధ అధికారి లేచి నిలబడి, పిడికిలి విప్పాడు. ఆమెను సంభ్రమాశ్చర్యాల్లో ముంచేసే విధంగా అతని అరచేతిలో గుండ్రంగావున్న చిక్కుడు గింజవుంది. దాన్నుండి చిన్న మొలక పెరుగుతోంది. ఆమె కొత్తగా మట్టితో కప్పివున్న ఆ ఏటవాలు స్థలమంతా పరిశీలనగా చూసింది. వంటలు వందలుగా పసుపు పచ్చని చిక్కుడుమొలకలు వున్నాయి ఆమెను వెక్కిరిస్తున్నట్లుగా-

"సంరక్షకులుగా మనం పిల్లల పెంపకంలో మహాజాగ్రత్త వహించాలి." వృద్ధుడు ఉత్తేజం, ఉత్సాహంతో చెప్పడం ప్రారంభించాడు. "ప్రథమంగా వాళ్ల మనసుల్లో నాటుకున్న దేమిటో గ్రహించాలి. ఆ తరువాత క్రమంగా వాళ్ళ ఆలోచనల్ని, కార్యక్రమాల్ని బలపరుస్తూ వుండాలి. వాళ్లకు తగినబాట చూపి అభివృద్ధిలోకి తీసుకరావాలి. ఇవన్నీ మీకు తెల్సినవే- నేను చెప్పాల్సిన అవసరంలేదు-"

ఆమె జాగ్రత్తగా అతని చేతిలోంచి చిక్కుడుగింజ తీసుకుని పరీక్షగా చూసి సంతోషం పట్టలేక "ఓహో- చూశారా ఎలా మొలకవేసిందో?" అంది.

ఆరోజు ఆమెకు నిద్రపట్టడం అసాధ్యమయింది. చిక్కుడు మొలకలన్నీ ఆమె కళ్లలో నాట్యంచేస్తున్నాయి- లేచి లైటువేసి చూసింది- ఆమె కొడుకుకూడా మెలకువతోనే వున్నాడు,

"షు-చూ"

"ఆఁ" పసివాడు వెంటనే అన్నాడు.

"నీ చిక్కుళ్లు బాగా మొలకెత్తుతున్నాయి"- ఆ గొంతు సన్నగా స్థిరంగావుంది. జవాబు రాలేదు. ఆమె ఆ మాట అనగానే అతడు దీర్ఘంగా శ్వాస పీల్చి వదిలాడు. ఇంతలో పరుపు కదిలింది. ఏమిటో అని ఆమె ఆలోచించకముందే అతడు ఆమె దగ్గరకు ప్రాకుతూ వచ్చాడు. అతని ముఖం నిండా ఆనందం వెలిగిపోతోంది.

"చెప్పు" అని ఆమె పరుపు ముడతలు సరిచేసింది. "ఏం చిక్కుళ్లురా అవీ?"

"ఆ చిక్కుళ్లు టచైవి"

"అవి అక్కడివని నీకెలా తెలుసు?"

గబిక్కున లేచి కూర్చుని, పెదాలు సాగదీస్తూ నవ్వి చెప్పడం మొదలెట్టాడు.

"అమ్మా నేను మొదట్నించీ చెప్పనా?.... మరేమో ఆరోజు ఉదయాన్నే కప్పర్‌సైజు పుస్తకాలు కొనడానికి వెళ్తున్నాను. రైలు పట్టాల దగ్గరికి వెళ్లగానే

మెల్లగా రైలొకటి వస్తున్నట్టు కనిపించింది. 'రైలు తొందర తొందరగా వెళ్ళిపోతే బావుండు' ననుకొని నిలబడ్డాను. రైళ్లు ఒక్కోచోట మెల్లగా నడుస్తాయని స్టేషన్లో ఎవరో అనుకుంటున్న విషయం జ్ఞాపకాని కొచ్చింది. సరిగ్గా అప్పుడే బోగీ కుదుపు వల్ల నాముందుకొన్ని చిక్కుడు గింజలు కిందపడ్డాయి. పైకి చూశాను. చూస్తే 'టచై' అన్న, అక్షరాలు రాసున్న గోనెసంచు లెన్నో వున్నాయి. రైలు వెళ్లిపొయ్యాక ఒక గింజ తీసి చూసాను- అందంగా, గుండ్రంగా వున్న ఆ గింజలు ఎంతో దూరం నుండి వచ్చుంటాయనిపించింది.

"అవన్నీ ఎప్పుడేరుకొచ్చావు - నాన్నీ"

కొంచెంసేపు వూరుకుని.... చెప్పాడు- "ఆరోజు రాత్రే- అన్నం తిన్నాక"

ఆమె ఆశ్చర్యంగా భయంగా అడిగింది-

"ఏమిటీ? చీకట్లో మళ్లీ అక్కడి కెళ్లావా?"

"అవును అప్పుడయితేనే ఏ గొడవా వుండదని...." నెమ్మదిగా గంభీరంగా చెప్పడం మొదలెట్టాడు- "మేం అయిదుగురం హరికేన్ లాంతరు తీసుకుని ఊరుదాటి వెళ్లాం- రాత్రిపూట అయితేనే రైలు హెడ్‌లైట్లు బాగా కనిపిస్తాయి.... రైలు రాగానే విజిల్ ఇస్తాను- అప్పట్లో నేనొకటి కొన్నాను జ్ఞాపకముందా? విజిల్ శబ్దానికి వెంటనే వెళ్లి రైలుపట్టాల పక్కన నిలబడాలి- రైలు జోరుకు కిందపడిపోకుండా ముందే నేలమీద కూల్చోవాలని నేనందరికీ చెప్పాను- ఆ తరువాత మళ్లీ వెతకడం మొదలెడతాం- నువ్వేమో అక్కడ వాటిని చల్లేస్తివి- వాటిని ఏరడం సులభంగా అయ్యే పనా ఏమన్నానా? యుగాలు పట్టింది."

ఇదంతా వింటూవుంటే, ఆ చిక్కుళ్లు రోజుకింత పెద్దవైపోతున్నట్లు ఆమె కగపడ్డాయి. తన కొడుకు కచ్చితమైన దృఢాభిప్రాయాలున్న వ్యక్తిగా అనిపించాడు. అతని గట్టి విశ్వాసాలు అతనికెంతో బలాన్నిచ్చాయి. టచై యువసేనలోవున్న శక్తి చైతన్యం, పిల్లల్లో కూడా బాగా వచ్చేసింది.

ఆమె అతని తల నిమురుతూ ప్రేమగా అడిగింది. "నీ చిక్కుడు గింజలు తీసుకుని నేను పారేసినప్పుడు నీకు బాగా కోపమొచ్చుంటుంది కదూ."

'అవును'- అతడు నిజం ఒప్పుకున్నాడు- "నీ వింకా నన్నలాగే చేస్తూ వుండినట్లయితే, జీవితాంతం నాకు నీతోపాటు పొత్తుకుదిరేది కాదు. ఇంకానయం నన్ను బాగా తిట్టి భయపెట్టలేదు."

ఆమె మాట్లాళ్లేదు. ఆమెకు తెలుసు తన కొడుకు ఆత్మవిమర్శ చేసుకోగలడని.

తల్లి మెడచుట్టూ చేతులు చుట్టి అతడన్నాడు- "కాని నువ్వలాంటి దానివికావు. మంచి అమ్మవి. నీక్కూడా ఆ గుండ్రని చిక్కుళ్లంటే యిష్టం కదూ."

అలాగే కొంచెంసేపు గోముగా గారాబం చేసి నిద్రలోకి జారాడు. సంతృప్తికి చిహ్నంగా అతని ముఖంమీద చిరునవ్వు వెలుగుతోంది. తన కొడుకు భవిష్యత్తును కలగనడం ఆమె చూసింది. తన బిడ్డను తాను మనస్ఫూర్తిగా ప్రేమించడం, అతనిలో వున్న మంచి అభిరుచుల్ని గౌరవించి, ప్రోత్సహించడమన్న విషయాలు ఆమె అనుభవ పూర్వకంగా తెలుసుకోసాగింది. అతడిన్ని విషయాలు ఎలా నేర్చుకున్నాడు? యువ సేన ప్రధానాధికారి నుండా? వ్యవసాయదారుల నుండా? యువజన సమాజ్య నుండా విజ్ఞానశాస్త్ర మండలి నుండా? బడిలో ఉపాధ్యాయుల నుండా, రేడియో ప్రసారాల నుండా? లేక తన తండ్రి నుండా? ఇవన్నీ వాటి ప్రభావాన్ని చూపాయి. ఆమె కొడుకు దేశానికి సంబంధించినవాడు. దేశభవిష్యత్తుకు కావల్సిన వాడు.

ఇదంతా చెప్పేప్పుడు, ఈ సంఘానికి కావల్సిన రీతిలో తన పిల్లల్ని పెంచి పెద్దవాళ్ళను చేసిన తల్లిలాగా, జీవితంలో ఏదో సాధించిన దాన్లాగా అనిపించింది.

"మీ సు-చూ ఇప్పుడెక్కడున్నాడండీ"- అని అడిగాను.

"ఓహ్- నామతి మండిపోనూ" దీర్ఘమైన ఆలోచనలనుండి తేరుకుని అంది.

"క్షమించండి. మీరొచ్చిన పని గూర్చి మరిచే పొయ్యాను. చూశారా?.... వాడేమో ఇవే ఈ గుండ్రని చిక్కుళ్ళు కోయించడానికి వెళ్ళాడు. ఇక్కడ ఈ రోజుల్లో ప్రతివారు ఈచిక్కుళ్ళు పండిస్తున్నారు.... ఈరోజు దేశానికంతా కావల్సిన నూనెకు ఈ చిక్కుళ్ళే మూలాధారం ....ఇప్పుడు - పదేళ్ళ తరువాత బహుశ మీరు సు-చూను గుర్తు పట్టలేరు. వాడిప్పుడొక పరిపూర్ణ వ్యక్తి. పెద్దవాడై పొయ్యాడుగా మరి.

ఆక్షణంలో నాకు - సన్నగా వంకర తిరిగిన కనుబొమ్మలతో, పెద్దనుదురుతో, ఆకుర్రాడు నా మనసులో మెదిలాడు.

[మూలం : హ్యుంగ్ స్యా   తెలుగు : దేవరాజు మహారాజు]

కథలు కావాలి

ప్రజా జీవితాన్ని, విప్లవ చైతన్యాన్ని సజీవంగా స్పందించే కథల కోసం సృజన రచయితలకు విజ్ఞప్తి చేస్తున్నది.

చావు కూడ బతుకు కంటె విలువైన త్యాగంగా....

కిరణ్

బస్సు చాలా ఆలశ్యంగా వచ్చి ఆగింది. అది నేను పోవాల్సిన రూటులో ఆఖరు బస్సు. అరుపులు, తొక్కిసలాటలమధ్య ఎక్కి కూర్చున్నాను. కొంత గడబిడ తరువాత బస్సు స్టార్టయ్యింది. నాలోపల కూడా జ్ఞాపకాల సినిమా స్టార్టయ్యింది.

'వాడు' నేను కలిసి తిరిగినరోజులు- వాడు నేను దెబ్బలాడుకున్న రోజులు, రోజుల తరబడి చర్చలు, సమావేశాలు జరిపిన సంగతులు, చివరకు వాడు ఈదోపిడి సమాజంమీద కత్తి కట్టినరోజు, ఎన్నో, ఎన్నెన్నో మనసులో మెదులు తున్నాయి. నా ఆలోచనలతో ప్రమేయం లేకుండా బస్సు మూడు గంటలు ప్రయాణం చేసి ఆగి పోయింది. అదే నేను దిగవలసిన స్టేజీ. బస్సుకు కూడా ఆఖరు స్టేజి- ఆఊళ్లో నైట్ హాల్టు కాబట్టి కండక్టరు, డ్రైవరు హోటలు గుడిసెలోనికి నడిచింద్రు.

అదొక పల్లెటూరు. అక్కడినుండి ఆరుమైళ్ల అడివిలో కాలినడకన వెళితే నేను పోవాల్సిన ఊరు వస్తుంది. రాత్రి పదకొండు ఎప్పుడో దాటింది. నా మనసులో మూగిన చీకటిలా చిమ్మచీకటి. ఈరాత్రి అడివిలోనుండి ఆ ఊరుకుపోవడం నాకు అసాధ్యమే. అడివిమృగాల సంగతటుంచి, ఆయుధాలు ధరించిన మృగాలుకూడా తిరుగుతున్నాయి. అడివి మృగాలను తప్పుకోగలం కాని; ఆయుధాల మృగాలదే పెద్దబెడద. నా ప్రయాణాన్ని ఉదయానికి వాయిదా వేసుకోక తప్పని పరిస్థితి....

ఆ పరిస్థితిలో ఆహోటల్ గుడిసేలో చాలాసేపు కూర్చున్నాను.

ఐదేండ్ల కింద ఆగుడిసె ఎట్లా ఉండేదో? ఇప్పుడు అట్లాగేఉంది. (ముప్పయేండ్ల నుంచి దేశమెట్లా తగుల బడ్డదో- ఆలోచిస్తే- గుడిసె గురించి ఆలోచించ నవసరం లేదు.) అదే ఆడమనిషి, గుండ్రటి మొఖం- నిర్జీవమైన పెదబ్బుకళ్లు, బండబారిన పెదిమలు,....కాని....కాని ఆమె ముఖంలో ముడుతలు, తలలో నరుస్తున్న వెంట్రుకలు చెంపలు పీక్కపోయిన ముఖం లాంతరు వెలుతురులో నన్ను చూసింది. చూసి చాలా సేపటిదాకా బిగుసుక పోయింది. అరగంట తరువాత నాదగ్గరి కొచ్చింది. కుర్చీ పక్క కూలబడ్డది. కూలబడి నాముఖంలోనికి అతి హృదయ విదారకంగా చూసింది.

డ్రైవరు, కండక్టరు బస్సులో గుర్రు కొడుతున్నారు. హోటల్లో నేను, ఆమె తప్ప ఇంకెవరు లేరు. గుడిసెబయట గ్లాసులు కడిగిన చప్పుడు.

"ఏడున్నరు. ఈడికి రావుటమే బంద చేసింద్రు. ఈడమరీ అన్యాయమయి పోయింది- దిన దిన గండమయితంది. ఈకుక్క బతుకులు మరింక బతికే దెవుసం

రాలే." అని అటిటు పరకాయించిచూసి "మనిషిని మనిషి నమ్మేటట్టులేదు. బట్టకట్టి నోల్లంతా బద్మాషులే అంటండ్రు. లావు చెల్లిచ్చు కుంటండ్రు. సెడి సెల్లిచ్చుకున్నోల్లంతా నాపియిదిని సెర్లకే పోతరుగని. ఈడ ఉసిల్లపుట్ట బెదిరినట్టుగ పోలీసోల్లు దిగిండ్రు. అబ్బబ్బ ఏంజెప్పాలె- ఆల్ల ఉప్పాత మూడ్సుకపోను. ఒకటారెండా. ఎన్నని సెప్పాలె- కోడిపెట్టలు దక్కతలేవు- కల్లుకుండ లాగుతలేవు- నాకైతె సావుకాలమచ్చింది. నాత్రికి నాత్రొచ్చి గుడిసెమీన ఇరుగబడ్తరు. 'చా' కావాలంటరు. ఏన్నుంచి తేవాలె పాలంటె- 'లంజెకాన పిండిపొయ్యి మంటరు.' తెచ్చుకున్న కోల్లను అండి పెట్టు మంటరు. అదెపాయినంటె కార మెక్కువయ్యిందని తంతరు. నావల్లకాదంటె అది గోసే." నిట్టూర్చింది.

"ఈరీ!" ఎవడో బొంగురు గొంతోడు పిలిచిండు. ఆతరువాత బరిసె పట్టుకొని సుంకరోడు వానెనుక ఇద్దరు పోలీసోల్లు ప్రవేశించిండ్రు- పోలీసోల్లు తూలుతున్నరు. నాముఖంలో ముఖంపెట్టి చూసి ఒకడు ఇకిలించిండు. రెండవవాడు ఇదేమీ గమనించకుండా ఈరమ్మ వేపు ఆకలి చూపులు చూస్తున్నాడు. వాళ్లిద్దరి ఆకలి చూస్తే నిజానికి వాళ్లిద్దరిని అక్కడే ఖతం చేసి అక్కడే పాతెయ్యాల్సింది.... కాని నేను ఆపని చేయక అక్కడి నుంచి లేచి బస్సుదగ్గరి కొచ్చాను. కండక్టరును లేపి అనుమతి తీసుకొని బస్సులో పండుకున్నాను-

పడుకున్నానే కాని నిదుర రావడంలేదు- గుడిసెలో నుంచి ఈరమ్మ ఏడుపు విన్పిస్తోంది. వాళ్లిద్దరి బూతుమాటలు విన్నాకొద్ది రక్తము వేడెక్కుతోంది. "లంజకొడుకులు....లంజకొడుకులు-" అనుకున్నాను.

పల్లెటూరి పుంజులు ఉదయగమనాన్ని తెలుపుతూ గూసినయ్- టైం చూసుకున్నాను. నాలుగ్గంటలు, తొలికోడి కూతన్నమాట- కాసేపటికి ఇద్దరు పోలీసొల్లు బూట్లు చేతుల్లో వ్రేలాడుతుండగ అంగీలాగులు భుజాల మీదేసుకొని పోతున్నారు. అందులో ఒకడు తురకంలో ఏదో ఊరు పేరులేని పాట పాడుతున్నాడు. రెండవ వాడు బీడి తాగుతున్నాడు-

నేను లేచి గుడిసెలకు నడిచాను. ఈరమ్మ ఘోరమైన స్థితిలో చాతకాక మూల్గుతోంది- తట్టి లేపిన- "ఈరవ్వా! నేను మల్లా రాకపోవచ్చు- అవ్వా! మనకుమంచి రోజులొస్తాయి-" ఎందుకో నా కళ్లల్లో నీల్లు తిరుగుతున్నాయి. రానున్న మంచిరోజులు ఎన్ని బలిదానాలు కోరుకుంటాయో!.... కాసేపు చెప్పాలా వద్దా అని సంశయించాను- చెప్పకుండ ఉండలేకపోయాను.

ఆ తరువాత చాలాసేపు మాట్లాడలేదు- నేను గతంలోనే ఇంకా తచ్చాడు తున్నాను- ఆమె మాకెన్నోసార్లు అర్ధరాత్రుల్లు అన్నం వండిపెట్టింది.

ఆమె సన్నగా ఏడుస్తున్నట్లనిపించి ఉలికిపడి ఆమెముఖం చూశాను. నిజంగానే ఆమె ఏడుస్తోంది- ఓదార్చే శక్తిలేక ఆమెతలమీద చేయేసిన.... ఆమెను చూస్తే నాకు ఎప్పుడైనా మా అమ్మ గుర్తుకు వస్తుంది. నాచేయి ఆమె తలమీద పడడంతోటే ఆమె ఏడుపు ఇంకా ఎక్కువైంది.

"మీరిక్కడుండంగ గింతగనం చెల్లిచ్చుకోలే - నన్నయితే నిలువుత ముంచింద్రు అద్దుమనాత్రి కలికి గాంధారేల్ల దొంటికాన్నుంచి ఖబురచ్చింది- వానింట్ల పీన్గెల్ల వాని నామునరుక- అకరుకు కమలపురం దొరోనిగతే ఈనికి పత్తదిగని- పిల్ల సెషామంటె సెషాము నేను బోసన్నది- 'ఇగో నేను సావనన్న సత్తగని గీ బతుకు బతుకనన్నది.' వచ్చిన నాలెముచ్చు సెందిరిగానితోని "అన్నా సెంద్రన్నా నాఅసొంటి సెల్లె నీకు ఉన్నది గదే"నన్నది. వాని నోట్లుచ్చ! సెందిరిగాడు పోయిన గుడిసేపటీకి అరుగురు ధిరేసు లేసుకుని ఆడిదానిమీనికి ఈరాధి ఈరులు ధరిని కొమారులోలే పాహూసులు టకటక లాడిచ్చుకుంట అచ్చింద్రు- ఏం జెప్పాలే....కొడుకా ....దాన్ని...." ఆవిడ కంఠం మాటలురాక పూడుక పోయింది.

"ఏడువకు అవ్వా...."

"ఏడిత్తేమున్నది, అరుత్తేమున్నది బిడ్డా! సీబాంచెను అఖరుకు దాన్ని సారిటల కల్సినవని తానాకు పంపింద్రు. అన్నుంచి జేల్లకు తీసుక పోయిండ్రు- బిడ్డను సూసత్తామంటె పైసపైస ముదేసినా" ఆమె ఆగింది.

వార్త చెప్పాను....

ఆమె ఏవిధమైన మానసిక స్థితిలో అంత బాధలో ఆ వేకువలో మోకాల్లమీద తలపెట్టుకొని ఎంతసేపు ఏడ్చిందో.... ఎంతసేపని అలా ఏడ్వగలదు ? నేను చీకట్లో పల్లెదారిలో నడుస్తున్నాను- నిజంగా నాకు అక్కడే ఆ అడివి మధ్యలో కూర్చుండి బాగా ఏడువాలనే ఉంది.

వాడు చావు కూడ బతుకుకన్న విలువైన త్యాగంగా మరణించాడు- కాదు కాదు, దోపిడి సమాజం వానికి మృత్యువును ప్రసాదించింది.... కుట్ర చట్టాలు మానవునికే మృత్యువును ఖాయం చేసాయి.... ఎప్పటికయినా మానవుడిదే గెలుపు- కాని నాకు ఏడుపు వస్తోంది. బతుకు ఒక అవమానాల చీముపుండుగా, బానిసతనం ఒక వారసత్వ

వ్యాధిగా, పిరికితనం నెత్తుటి స్వభావంగా బతుకుతున్న వాళ్లు రోజూ చస్తూనేఉన్నారు. వాళ్ల గురించే నా ఏడుపంతా....

నా అడుగులు కాలిబాటవెంట పడుతున్నాయి. విప్పపూల వాసన- గాలిలో విప్ప చెట్లకింద గాజుల గలగల.... ఎక్కడో తునికిచెట్టు కాలిపోతోంది- వీటన్నిటికంటె వాడి జ్ఞాపకాలే నన్ను వెంటాడుతున్నాయి.... నా చేతిలోచెయ్యేసి నడుస్తున్నట్లుగా, నా కళ్లల్లో కళ్లుపెట్టి నవ్వుతున్నట్లు....

"పిరికిపందా, వీరుడు మరణించేది ఒక్కసారేరా!"

"వీళ్లు నన్ను చంపి ఇంతటితో ఆఖరనుకుంటున్నారు- కాని వేనవేల అడుగులు పడుతున్నాయి- కోట్లకొలది కంఠాలు ఘోషిస్తున్నాయి. నిజానికి ఈ సమాజం తన చావును తనే సిద్ధం చేసుకొంటోంది."

"రెండు మూడు వారాలకంటె ఎక్కువ వ్యవధి లేదు- నీకు బహుశా ఈ వార్త తప్పకుండా తెలుస్తుంది. ఈ సంగతి రుక్మిణికి చెప్పు- భోరున ఏడుస్తూ కాదుసుమా! సహజమైన విషయంలాగా చెప్పాలె- సెంటిమెంటనుకునేవు. ఆవిడ నాతో ఆర్నెల్లు కాపురం చేసింది- ఇంకా స్వతంత్ర భావాలు లేనిమనిషి- ఆవిడను ఎడ్యుకేటుచేయండి. సరైన నిర్ణయం తీసుకోగలదని ఆశిస్తున్నానని చెప్పు."

"గుడ్‌బై.... రెడ్‌శాల్యూట్.... నా కండ్లను, గుండెను అన్నిటిని రానున్న తరాల కోసం యిచ్చేస్తా- గుడ్‌బై...." వాడింకా మీసాలదేటట్టు నవ్వుతూనే ఉన్నాడు.

"అగ్గిపెట్టె ఉందా?" నా ఎదురుంగ చీకట్లో ఎవరో నిలుచున్నారు. చేతులో గంపలాగున్నది.

అగ్గిపెట్టె తీసిచ్చాను. అతను చుట్ట వెలిగించు కున్నాడు.

"ఏవూరు మంది?" "ఏడికిపోవాలె?" అతను. నేను చెప్పాను-

"మసుకుండంగనే సేర్తవ్. రెండు మంచెల పెట్టుంటది."

నేను నడుస్తున్నాను....

చీకటి విచ్చుకొని వెలుగు రేకలు వారుతుండగా నేనా గుడిసె గడపలో అడుగు పెట్టాను. సంశయంతో బాధతో నా అడుగులు తడబడినై.

రుక్మిణి మోకాళ్ల మధ్య చెంబు పెట్టుకొని రెండు చేతులా బర్రెపాలు పితుకు తున్నది.

నెగడు కాడ బుర్ర మీసాల'వాడి' ముసలి తండ్రి సుట్టమీది నిప్పును తదేకంగా చూస్తూ కూర్చున్నాడు. ఇప్పల ఈదరకేమొ వాడి ముసలి తల్లి ఒంటినిండా పాత చీరె కప్పుకొని మోకాల్లమీద తల ఆనించి నేలను చూస్తోంది.

సుట్టమీది నిప్పు నెగట్లో పారేసి బుగ్గల నిండా పొగపీల్చి నన్ను చూసిండు. కను బొమ్మలు ముడుచు కున్నయి. నన్ను గుర్తు పట్టిండు.

“రారా అల్లుడా! ఎన్నిదినాలయ్యిందో చూసి. పాపిష్టి జన్మలకు కనపడుడే బందు సేసిండ్రు- రుక్కమ్మా! పకాశ దచ్చిండు ఆ సెక్కకుర్చి తెచ్చేయమ్మా.” అన్నాడు.

రుక్మిణి పాలచెంబుతోసహా వచ్చింది- “ఏమన్నా! అదినె పిలగండ్లు బాగున్నర- పేదోల్లం అంతదనుక రాలేం” అని ఇంకో ప్రశ్నను గుండెల్లోనే దాచుకొని నావేపు ప్రశ్నార్థకంగా చూసింది.

“ఎవలే- పకాశమా? ఎప్పుడచ్చినవ్ కొడుకా?” అంది బరువుగా ‘వాడి’ తల్లి.

మాటలను, మనుసును ముడుచుకొని కూర్చున్నాను.

అప్పుడే పితికిన వేడిపాలు గ్లాసెడు తెచ్చింది రుక్మిణి- వాడు నేను నేనంటే నేనని దెబ్బలాడుకుంటూ తాగేవాళ్లం.... వాడు లేకుండా నేనొక్కన్నే తాగాను....

“ఏమన్నో, బెల్లంగొట్టిన రాయోలె ఉలుకవు పలుకవు- వదినె రాంగ మాట్లాడద్దని మల్లమల్ల చెప్పిందా? రుక్కమ్మ కొడికిపోతన్నవ్ జెగర్తన్నదా?” అని విరగబడి నవ్వింది.

“అదికాదమ్మా” అన్నాను.... ఏదికాదో చెప్పలేక.

“ఔనులే- నా కెరుకే....” అని ఇంకా విరగబడి నవ్వింది. రుక్మిణి నవ్వకుండా ఒక్క క్షణమైన ఉండగలదా? గలగల నవ్వే రుక్మిణి ముఖంమీద విషాదాన్ని అద్దడానికేనా నేనొచ్చింది.... ఈ అమాయకురాలి గుండెల్లో అగ్ని రగల్చడానికేనా ఇంతదూరం ప్రయాణం చేసింది?

నవ్వుతోపాటు రుక్మిణి కళ్లల్లో నీల్లు నిలిచినయ్- అయినా కడుపు చేతపట్టుకొని ఇంకా నవ్వుతూనే ఉంది. అప్పుడే ఉదయించిన సూర్యుడి కిరణాలల్లో ఆ కన్నీళ్లు ధగధగ మెరిసినయ్- రుక్మిణి మంచాల్నుంచి లేవంగానే దిద్దుకున్న కుంకుంబొట్టు సూర్యునికి పోటీ పడుతున్నది.

నా కుర్చీ వెనుక చేతులేసి నిలబడిన రుక్మిణి కొంగు చేతిలోనికి తీసుకొన్నా. రుక్మిణి కళ్లల్లో నిలిచిన నీల్లను తుడిచాను. నా కళ్లల్లో నీల్లు తిర్గినయ్. పెదిమలు వణికి

నయ్. అదే కొంగుతో నుదుట ఎర్రగా సూర్యునిలాగా మండుతున్న అగ్ని గోళం లాంటి కుంకుం బొట్టును తుడిచేశాను.

ముసలాయన నోట్లో చుట్ట కింద పడిపోయింది. రుక్మిణి నోరు మూసుక పోయింది.

వచ్చిన పనైపోయింది. లేచి నిలబడ్డాను.

బజార్లకు నడిచాను.

"నాన్న పకాశా! ఎంత చెడ్డ కబురు తెచ్చినవ్‌రా! అయ్యో! నా తండ్రి...." ముసలాయన గుడగుడ శబ్దం చేస్తూ ఏడుస్తూ తిడుతున్నాడు.

వాడి తల్లి కుమిలి కుమిలి ఏడుస్తోంది.

వెనుతిరిగి చూశాను. రుక్మిణి నిలబడ్డ దగ్గరే కుప్పలా కూలిపోయింది. ఎటో పిచ్చి చూపులు చూస్తోంది.

అంతకంటె ఆ సమయంలో నేను ఏమి చెప్పగలను! ఉదయించిన సూర్యుని వెలుతురులో వాళ్ల, నేను నడవడం అనివార్యమైన విషయం....

చావు కూడ బతుకుకన్న విలువైన త్యాగంగా–
మరణించిన శూరులారా! వీరులారా!
అందుకోండి! అందుకోండి!!
లాల్ సలామ్.... లాల్ సలామ్....

(అంకితం : పీడిత ప్రజల కోసం వజ్ర సంకల్పంతో పోరాడి అమరులైన కామ్రేడ్సుకు వారి భార్యలకు– బంధువులకు–)

కన్నీళ్ళలో అగ్ని గీతాలు

కన్నీళ్ళలో అగ్ని గీతాలు
జ్వలిస్తున్నాయ్
శ్రమ బిందువుల్లో
వైతాళిక రాగాలు వినిపిస్తున్నాయ్!

– ఎస్. మనోహర్

విప్లవం మా జన్మహక్కు
విజయ్

విప్లవం మా జన్మహక్కూ
వదులుకోమూ ఎన్నడూ
తలలు నరికీ వేసినా సరె
తలను వంచం ఎవరికీ

కుళ్లి కంపూకొట్టెడీ —
దోపిడితో రాజీ కుదరదూ
ఆత్మవంచన సాగించిన
ఆయువగునా జీవితం ॥విప్లవం॥

నిర్భయంగా నిజంకోసం
నిరంతర పోరాటమే
మానవత్వపు ఔన్నత్యం
త్యాగమూ నిస్వార్థమే ॥విప్లవం॥

మార్క్సిజం మా దూరదర్శిని
సూక్ష్మదర్శిని తెలిసెనా
మార్గదర్శక సూత్రమూ
ఋజువైన గతితర్కం సుమా ॥విప్లవం॥

జనని భారతి ముక్తికోసం
దీక్షబూనీ నిలిచినాం
జనత విప్లవ లక్ష్య సాధన
పూర్తిచేసీ తీరుతాం ॥విప్లవం॥

☆ ☆ ☆

లెండి!
ఎ. అప్పల్నాయుడు

లెండి - లెండన్నల్లారా!
లారీ - లోడింగ్ చేద్దాం! ॥లెండి॥

కండ - కండా పిండి
మట్టి - తట్టా నింపి
రెక్కా - ముక్కా జేసి
డొక్కా - మాడీ పోయి
కూలి - నెక్కా సూడు
సాలదు - పూటా కూడు ॥లెండి॥

పారేటి - నదులడ్డి
తీరైన - డాములు గట్టి
భూముల్లో - నీరు నింపి
బంగారం - పండించాలీ
రాయి రాయి - పేర్చుదాము
రిజర్వాయర్ - కట్టుదాము
రాతికింద - కాలుపడితే
కూలి లేక - కుళ్లీ చస్తాం ॥లెండి॥

మిక్చర్ - మిసనూ బెట్టి
సిమెంట్ - యిసకా కలిపి
ఎముక - లిరగా మనము
యిటికా - బెడ్డా పేర్చి
గట్టి - గోడలు లేపి
మట్టి - కాల్వాలు దవ్వి
చెమట - ధారలు గార్చి
నీటి - కాల్వలు నింపుదాము ॥లెండి॥

మన సెమట - కాల్వల్లోన
బుగతోల - భూములు పండు
మన కండ - బలమూ తోన
కాంట్రాక్టర్ - డాము గట్టు
డాముల్లో - భూముల్లో
మనకేమి - హక్కు లేదు
తినడానికి - లేని మనము
తిరగబడితే - నే గానీ
మన బతుకులు - బాగోవు
ఈ బాధలు - తీరబోవు ॥లెండి॥

పిలుపు

ఎ. అరుణాకుమారి

నాతోటి శిందారి వస్తావ
పోరాట కొండల్ని సూస్తావ ॥నా॥

కొండల్లొ గిరిజనులు
గుండెల్లో మండి
వడ్డీల వెట్టీల
కట్టాల బతుకుల్ని
కడతేర్చ కదిలారు
రణశంఖ మూదారు ॥నా॥

ఉద్దాన మడివిల్లో
సోంపేట బీడుల్లో
కూలినాలీ జనము
కూలికోసము పోరి
సంఘ మన్నలతోడ
సమ్మెలే జేసారు ॥నా॥

సంఘాల బలముతో
సాగినా వీరులూ
కొండజాతి సవరజాతి
కొండదిగువ పేదజాతి
విద్యార్థి ఉద్యోగ
మేధావులంత
ఎర్రజెండాబట్టి సభజేయ వచ్చారు ॥నా॥

సంఘశక్తిని జూసి
మండినా బుగతలు
దొంగకేసుల్ని బెట్టినారు
నాయకుల్ని కొట్టదలచారు
కోరన్న మంగన్నల కాల్చిచంపారు
పోరాట మార్గాన్ని తేల్చి చూపారు ॥నా॥

పంచాది దంపతులు
కైలాస గణపతులు
డాక్టరూ భాస్కరులు
సత్యమూ సరస్వతులు
అమర వీరుల తలచినారు
వారి లక్ష్యానికై నిలచినారు
వీరనాయకులెందరో
పోరులో వొరిగినారు
ఎగరేయ వస్తావ ఎర్రపతాక
ఆగబోదీపోరు అంతు చూసేదాక ॥నా॥

రైతన్నా!

యం. ఆర్. దమరశింగు

రైతన్న
ఓ రైతన్న
నీ శ్రమ నీకే
తెలీదన్న ॥రై॥

కూలిన
పాకను
గాలి కొదిలితివి
చిరిగిన
పాతను
పరిగ కొదిలితివి ॥రై॥

మాడిన
కడుపుని
చేత బట్టితివి
కారిన
చెమటని
మంటి కొదిలితివి ॥రై॥

పాత
నాగలిని
చేత బూనితివి
దొరల
భూమిని
సాగు చేసితివి ॥రై॥

పంటను
పెద్దల
పరం చేసితివి
తిండికి
చాలని
గింజ లిచ్చెనా? ॥రై॥

అప్పుల
ఊబిలో
కూరుకు పోతివి
కొన
ఊపిరి
నిన్నొదలకున్నది ॥రై॥

నీలో
నిలిచిన
నిస్సహాయతను
పటా
పంచలుగ
చేయ బూనవోయ్ ॥రై॥

నీలో
మిగిలిన
సత్తువనంత
అంచ
అంచలుగ
కూడగట్టవోయ్ ॥రై॥

గుండె
దిటవుని
మెండుగ జూపి
కండ
బలిమిని
నిండుగజూపి ॥రై॥

పాడా
పలుగుని
ఎత్తి నప్పుడే
దొరల
దోపిడిని
కూల్చినప్పుడే ॥రై॥

కర్షక
రాజ్యం
ఉదయిస్తుంది
అరుణ
పతాకం
వికసిస్తుంది. ॥రై॥

ఆహ్వానం

ఉదయ్

కొండల్లో కోనల్లో
కొమ్మల్లో రెమ్మల్లో
చాటుగా పొదరింటి
మాటుల్లోన నీవు
కూసేటి కోయిలా!
నాలోని మనసునూ,
రాగాలు పలించ
రావేల కోయిలా! ॥కొండ॥

కష్టాలు కలిగినా
ఓర్చాను ఇన్నాళ్ళు

కన్నీళ్ళు పొంగినా
కరగలేదింకాను-
నాలోని బాధను
సేద తీర్చగ నీవు
రావేలా కోయిలా- ॥కొండ॥

నీవు శ్రమచేసినా
ఫలితమే లేదంటు
ఊరికే కూర్చున్న
వారికే ధనముంటు
గద్దెనెక్కిన వార్ని
గద్దె దింపాలంటు
పనిలేని వాడికిక
స్థానమే లేదంటు

పేదలదె రాజ్యమని
చాటిచెబుతూ నీవు
రావేల కోయిలా- ॥కొండ॥

దేవుడూ దయ్యమని
నమ్మకాల్గలిగించి
శాస్త్రమూ, చట్టమూ
సంఘములు కల్పించి
ఒట్టిమాటల నిన్ను
ఇన్నాళ్ళు దోచారు
దోచలేరింక అని
సత్యాన్ని వ్యాపింప
రావేల కోయిలా ॥కొండ॥

యువతరం కదిలితే....

వెంకన్న

ఉప్పెనవలె యువతరం
కదలిముందు సాగితే
ఈ చీకటి బతుకుమారదా !
ఈ దోపిడి జగతికూలదా !

వెలకొలది డబ్బుపెట్టి
సర్టిఫికెట్ చేతబట్టి
ఉద్యోగపు వేటలోన
తిరిగి తిరిగి అలసినట్టి
నిరుద్యోగ సోదరులు
నిప్పులనే గురిపిస్తే- ॥ఈ చీకటి॥

చేయబోతె కూలిలేక
వుండబోతె గుడిసెలేక
ఎటుజూసిన చీకటని
నిరాశతో క్రుంగిపోయే
పల్లె పల్లెలున్నట్టి
నవయువకులు కదిలితే- ॥ఈ చీకటి॥

రెక్కలన్ని పిండిగొట్టి
భూసాముల డొక్కనింపి
పస్తులతో గడుపుతున్న
జీతమున్న యువకులంతా
ఈ భూములు ఈ పంటలు
ప్రజలవని కదిలితే.... ॥ఈ చీకటి॥

ఫ్యాక్టరీల్లో యంత్రంగా
పగలు రేయి పనిచేసి
ఫలితాలను పొందకుండ
పలు బాధలు పడుతూన్న
కార్మిక సోదరులంతా
అగ్నికణాలై మండి
పడిపేటోనికే మిల్లని
ఫ్యాక్టరీల నాక్రమిస్తే.... ॥ఈ చీకటి॥

వరకట్నపు దురాచార
సాంప్రదాయ పుచ్చుల్లో
విసిగి విసిగి వేసారి
ఉరితాడే మార్గమనే
దిక్కులేని చెల్లెమ్మలు
కుమిలిపోయే అక్కయ్యలు
పంచాది నిర్మలవలె
పిడికిలెత్తి కదిలితే.... ॥ఈ చీకటి॥

పాశ్చాత్యపు పోకడల
మోజుల్లో పడి నలిగి
కులమంటూ, మతమంటూ
కుళ్ళుబోతు తనంతోటి
కలహించిన యువకులంతా
కలిసి ముందు సాగితే.... ॥ఈ చీకటి॥

మనిషినీ మనిషిగా
చూడలేని వ్యవస్థా
కీళ్ళు కీళ్ళు యిరిచేసి
ఉళ్ళకుళ్ళు సరిచేసి
ఈ దోపిడి పీడనలిక
సాగవని చాటుదాం
దోపిడి రాపిడి లేని
నవజగతిని నిర్మిద్దాం
యువకులారా లేవండి
ఉప్పెనవలె కదలండి–

విప్లవ సందేశం

రవి

[ఆలుపిల్లల విడిచి బ్రతుకు తెరువు కొరకు వలస వెళ్లిన సాలవారు చెప్పిపంపే విషయమే (విప్లవ) దీనిలోని భావం]

(ఓ రామచక్కని........ దరువులో)

ఓ సినబోయిన సాల తల్లీ
సంటి పిల్లలంత సల్లగున్నారా
॥ఓ సినబోయిన॥

నను పోంగనె పోయి
మావోళ్ళ కలిసి
సంటోళ్ళ సంగతి
సరాస రాయాని
మీ అయన ఒక్కతీరు సెప్పిండు
॥ఓ సినబోయిన॥

పిల్లాల తిట్టాక
కొట్టాకుమంటూ
బడికి దీనామూ
తోలియ్యమంటూ
నాకు వోటిమాటలు కొన్ని సెప్పిండు
॥ఓ సినబోయిన॥

అయ్య దగ్గుకు
అవ్వ జబ్బుకు
డాకుటారుకు
చూపించుమాని
బేపర్వ అసలె చేయకన్నాడు
॥ఓ సినబోయిన॥

నాన్నేమి పంపాడని
పిల్లలంటారాని
తినేటి బిస్కీట్లు
చక్కెర గోళీలు
కొని ముల్లెకట్టి నాతో పంపిండు
॥ఓ సినబోయిన॥

మొన్నటి దాకా
సేటుకు మిత్తి
కట్టి కట్టి
అసిలే కట్టలే

ఆరాము లేక
కష్టం చేసినా
బక్కటి బతుకులు
ఇంతేలే యని
బలిసినోళ్ళ దోపిడిగుట్టు చెప్పిండు
॥ఓ సినబోయిన॥

కరెంటు బందాయె
పని తప్పుపాయె
బడిలోళ్ల నెందరినో
తీసివేసిరాయె
జీతామేమొ చూస్తే
కోతాకోసిరాయె
నేనేమి చెప్పేది
నీకంత తెలుసాయె
అని చెప్పి వాడు పికరులడ్డాడు
॥ఓ సినబోయిన॥

ఇల్లు కట్టితే
చేసిన బాకిని
మళ్ళొచ్చే నెలల
కొంత కట్టాలని
పైసాలు పంపాక
మపుతాదొ లేదని
ఎట్లన్న ఎల్లదీయమన్నాడు
॥ఓ సినబోయిన॥

మైసమ్మ పోచమ్మ
ఎల్లమ్మ లందరిని
ఏ రోగ మొచ్చినా
అసలే మొక్కొద్దని
ఫాల్తు కర్సులు
చేయవద్దని
ఎప్పటి విషయా
లెప్పటి వప్పుడె
అడికాయితె తెలపమన్నాడు
॥ఓ సినబోయిన॥

పేదోళ్ళ తరఫున
పోరాడు చున్నట్టి
సంఘపోళ్ళ నయితే
కండ్లల్ల కాపాడి
తగిన వసతులుజేసి
అన్ని విషయాలడిగి
అర్జంటుగ అయితె అన్ని రాయనె
॥ఓ సినబోయిన॥

భాష, ఉత్పత్తి, ఉపయోగం

జె. డి. బెర్నాల్

పనిపాటుల్లో నుండి మనిషి అనుభవాన్ని సంతరించుకొని, దాన్ని భాషమూలంగా సమన్వయ పరచుకో గలిగాడు. తొలి పనిముట్లను ఉపయోగించుకుంటూ కలిసి పని చేస్తూ, ఒకరి భావాలను మరొకరికి చేరవేసేందుకు మనుషులకు భాష పనికి వచ్చింది. జంతువులకు కోరలుండవచ్చు, కొమ్ములుండవచ్చు. ఎన్ని ఉన్నా వాటికి లేనిది పని ముట్లను వాడుకుని పరిసరాలను కొద్దోగొప్పో అదుపులోకి తెచ్చుకునే శక్తి. సంజ్ఞల ద్వారానూ స్వరం ద్వారానూ మనిషి తన పరికరాలను పటుతరంగా ఉపయోగించుకో గలడు; అలా ఉపయోగించుకోడమే గాక, సమాజాన్ని సమన్వయంచేసి, తాను కూడ బెట్టిన సంస్కృతిని తర్వాతి తరాలకు అందించగలడు కూడాను. భాష ఇలా మానవ సమాజ సమన్వయానికీ పురోభివృద్ధికీ సాధనం కాగలిగింది.

అంతేకాదు—

భాష తానే ఒక ఉత్పత్తి సాధనం. సమస్త సాధనాల కన్నిటికీ అదే శ్రీకారం చుట్టిందేమో కూడ. సంజ్ఞలో మాటలో లేకుండినట్లయితే, అనేకమంది మనుషులు పట్టి చేతులతోటో మొరటు కర్రలతోటో రాళ్లతోటో మాత్రమే జంతువులను వేటాడ గలిగి ఉండే వాళ్ళు కాదు— ఈ పనికి ఉపయోగపడగల సాధనం ఏదీ రూపొందక పూర్వమే ఇది సంభవించి వుండాలి. తిండిని సేకరించుకోవడం, మంది కదిలిపోవడం పనిముట్లు చేసుకుని ఉపయోగించుకోవడం— వీటి గురించే ఆదిమభాష ఏర్పడివుంటుంది.

మనిషి మెదడు నిర్మాణాన్ని పరిశీలించినట్లయితే భాష ఎంత ప్రాచీనమైనదో తెలుసుకోవచ్చు. వానరాలను పోలిన పూర్వీకుల నుండి మనిషి కంటికీ చేతికీ మధ్యన గల సమన్వయం సంక్రమించి, అతని మెదడులో సగానికి పైగా దానికి సంబంధించిన భాగం నిర్మాణమై ఉంటుంది. చెవికీ నాలుకకూ మధ్యగల సమన్వయానికి సంబంధించిన మెదడు భాగం మాత్రం సరికొత్తగా ఏర్పడిందే గాని, సంక్రమించింది మాత్రం కాదు. మానవ సమాజం రూపొందాకనే మానవ వంశంలో ఇది ప్రారంభమై, సుస్థిరమై ఉండాలి.

స్తన్యజంతువులు భావాలను పరస్పరం చేరవేసుకునేందుకు తమ కంఠాలను కొంత వరకు వినియోగపరచుకుంటాయి. మన్మథానురాగమో, కోపమో, భయమో, ఏదో ఒక ఉద్రేకాన్ని తెలియజేసుకునేందుకే ప్రధానంగా ఇది పరిమితం అవుతుంది. ఈ ధ్వనులను విన్నప్పుడు ఆ ఉద్రేకానికీ చర్యకూ పరిమితమైన ఈ భావాల చేరవేత చాల దన్నట్లుగా, వస్తువులకూ స్థలాలకూ సంబంధించిన సమాచారాన్ని చేర వేసుకోవడం

ఆ పిమ్మటనే మొదలైంది. తొలిదానికీ ఈ రెండవదానికీ మధ్య జరిగిన సంక్రమణం ఇంకా పూర్తికాలేదు కాబట్టే భాషలో అంతర్నిహితమైఉన్న ఉద్రేకచ్ఛాయ కావ్యంలోనూ గేయంలోనూ సంగీతంలోనూ బయల్పడుతుంది; సంభాషణా భాషలో తొణికిసలాడుతూ వుంటుంది; ఆ భాషకు మనస్సులను కదిల్చి ఒప్పించేశక్తిని సమకూర్చిపెడుతుంది. మాటలకు మంత్రశక్తి (Magic) ఉందేమోనన్న భ్రమ కలగడానికి కూడా ఇలా అస్కారమేర్పడుతుంది. అయితే, భాషకు ప్రధానంగా ఉన్నశక్తి మాత్రం, దాని ఉపయోగితా లక్షణమేగాని, మాంత్రిక లాక్షణం కాదు.

మొట్టమొదటి నుండి కూడా, పదుగురాడుమాటలే భాషగా మారి ఉంటాయి. విడివిడిగా జీవించిన ప్రతి సమాజంలోనూ ధ్వనులకు గల అర్థాలు పదిమంది అంగీకారాన్ని పొంది, సంప్రదాయంగా రూఢమైనప్పుడు భౌతిక, సాంఘిక జీవిత సమస్తాన్నీ నిర్వచించగలిగిన సమగ్ర భాష రూపొంది ఉంటుంది. భాష అనేది సార్వజనీనమే అయినా, భాషలు వివిధంగా ఉండటం ఇందువల్లనే.

భాష స్థూలమైనది. అంటే, భాషకంటె అది వర్ణించ ప్రయత్నించే వస్తువులు గానీ పరిస్థితులుగానీ మరెంతో సూక్ష్మమైనవీ, జటిలమైనవీ అని అర్థం. దీని ఫలితంగానే, భాషాగతమైన శబ్దాలు అవశ్యంగా నిరూపమై (abstract) ఉండవలసివచ్చింది. సామాన్య సంకేత ప్రాయంగానే ఉండవలసి వచ్చింది. మాటల సంఖ్యకొద్ది అది నిర్దేశించవలసిన వస్తువుల సంఖ్య హెచ్చు. ఒక మాటకే నానార్థాలు. ఈ పరిస్థితివల్ల శబ్దాల సమామ్నాయమైన భాష, వస్తుప్రపంచాన్ని సంకేతరూపంలో నిర్దేశించే సులభ లిపి (షార్ట్‌హాండ్) లా రూపొందింది. శబ్దరూపంగల ఈ సంకేతాలను విన్నప్పుడు మనిషి మెదడులో నేరుగా అవి నిర్దేశించే వస్తువుల రూపాలు మెదులుతాయి. దృశ్య సంబంధమైన ఈ మనోభావన మానవాలోచనకే ప్రాతిపదిక.

ఎంత వివిధమైనప్పటికీ, ఎంత రూపాంతరంచెందేటప్పటికీ, భాషకు ఒకలాంటి శాశ్వతత్వం ఉంది. వస్తు నిర్మాణ పద్ధతికంటె (టెక్నిక్) ఇది మరెంతో శాశ్వతం. శిలాయుగం ఎన్నడో అంతరించిందిగాని, శిలాయుగకాలంలోని మానవతెగలు మాట్లాడుతున్న భాషలనే మౌలికంగా నేటికీ మనం మాట్లాడుకుంటున్నాం. గతకాలాలకు చెందిన భౌతిక సంస్కృతి అవశేషాలను అధ్యయనం చేయడంలో ఇంకా సజీవమైయున్న భాషా రూపమైన అవశేషాన్ని అవశ్యం అధ్యయనం చేయాలి. ఇది చేస్తేనేగాని అలనాటి భౌతిక సంస్కృతి స్వరూప స్వభావాల గురించి మనం తెలుసుకోలేం.

(Science in History, volume I, The Emergence of Society నుండి)

సరోజ్‌దత్తా కవితలు :

విూస్థానం ధూళిలో

[పేవ్‌మెంట్ మీద నిరాహారదీక్ష
చేస్తున్న స్కూలు టీచర్లకోసం - 1961]

బోధన మీ వృత్తి
నేర్చుకోని వారికి
బోధించడం కోసం
బజారు దుమ్ము నాకుతున్నారు మీరు

పెటీబూర్జువా విప్లవాసక్తి

మే నెల మిట్ట మధ్యాహ్నం ఎండ
నన్ను సొమ్మసిల చేస్తున్నది.
నేను నీటికోసం, నీడకోసం,
వానకోసం నిరీక్షిస్తాను..
*నల్లతుఫాను మబ్బులు కమ్మినపుడు
నేను నా ఆకుల గుడిసెలో
ఆశతో ఆకాంక్షతో నిండిపోతాను

---

*'కాల్ బైశాఖీ' తుఫాను మబ్బులు
ఏప్రిల్, మే నెలల్లో బెంగాల్‌లో వస్తాయి.

ఇది నిజమయిన రోజు

నిద్రమత్తుతో అచేతనంగా
నేను నా కాలాన్ని
బజారు కుక్కపక్కన గడిపినాను
జీర్రపురుగులు నా మొహాన్ని
నాకినాయి
అకస్మాత్తుగా ఒక శబ్దం
నా కలల్ని చెదరగొట్టింది
వాళ్ళు ఉత్సాహంతో
చెడుకు సహాయం చేస్తూండడం
చూసాను నేను
నా నిద్ర చెదరిపోయింది
భ్రమలు బద్దలయినాయి
నేను రాజకీయాల్లోకి దూకినాను
మీటింగులకు హాజరవుతూ
తీరికలేకుండా వున్నాను
భేష్, ఇప్పుడు నాకు
ఇది నిజమయిన రోజు.

మనిషీ !

నువ్వూ వెన్నెల
ఒక్కరోజే పుట్టినట్లు జ్ఞాపకం
నువ్వూ పువ్వూ
ఒక్క తా(వి)వులో పుట్టినట్లు
బాగా జ్ఞాపకం
నువ్వూ సెలయేరు
ఒక్కసారే కదలాడినట్లు జ్ఞాపకం

తూర్పుమొహాన ఉదయిస్తూ
నువ్వూ నవ్వూ
ఒక్కసారే నవ్వినట్లు జ్ఞాపకం

నువ్వు
దుఃఖంలో, ఎడారిలో, చీకటిలో,
బురదలో ఉన్నావేమిటి మరి ?

— ఎస్. మనోహర్

ఎవరి "స్వాతంత్ర్య వీరుడు" ఉయ్యాలవాడ నారసింహారెడ్డి?

కె. వి. ఆర్.

ఉయ్యాలవాడ నారసింహారెడ్డి చరిత్రను పాణ్యం నరసరామయ్య "స్వాతంత్ర్య వీరుడు" అనే పద్య కావ్యంగా రచించారు.* డా॥ తంగిరాల సుబ్బారావు పి. హెచ్.డి. పరిశోధన గ్రంథం "తెలుగులో వీరగాథ కవిత్వం" ఆధారంగా చరిత్రాంశాలు సేకరించి వాటికి అభూత కల్పనలు జోడించి పాడుచెయ్యకుండా జాగ్రత్త పడ్డారు. కాకుంటే, కథానాయకుడి శీలాన్ని కాసింతైన ఆదర్శీకరించారేమో। చారిత్రక కావ్యాలకు ఇది ఆనవాయితీయే. అయినా, ఇతర కథాపాత్రలను న్యూనపరిచే విధంగా చిత్రించనందుకు సంతోషించాలి.

నారసింహారెడ్డి పుట్టిన ఉయ్యాలవాడ గ్రామమే తనదికూడా కావడాన "కాల గర్భంబునన్ ఛన్నంబైన భవత్కథనం దెనుగుబాసన్ గావ్యమున్" రచింప బూను కున్న నరసరామయ్యకు, నరసింహారెడ్డి శాఖీయుల ప్రోత్సాహం లభించింది. వారు "'నగరిండ్లవారు'' రంగనాధ వాచస్పతి, M. A. గారి విఫలమైన 'భారతీ సమాలోచనం; పెండేకంటి వేంకటసుబ్బయ్య 'పరిచయము; రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 'అభినందనము' అమరిన 80_90 పేజీల ఈకావ్యం వాస్తవ చరిత్రను గౌరవించ బూనుకుంది. విషయ వస్తు ప్రధానమైన కవిత్వమైనందుచేత, దిక్కుమాలిన వర్ణనలకు యెడం యివ్వకుండా, కథనవేగం కుంటుబడకుండా సాగింది.

గడియారం శేషశాస్త్రిల 'శివభారతం', రాజశేఖర శతావధానుల 'రాణా ప్రతాప సింహ చరిత్ర' వంటి చారిత్రక కావ్యాలకు రాయలసీమ ప్రాంతం ఇప్పటికీ పేరుబడి వుంది. గ్రాంధిక భాషా కవిత్వానికి గూడ అక్కడ ఇంకా ప్రాచుర్యం వుంది. అంతే కాదు, అవధాన విద్యకు గూడా. 'అభ్యుదయ' కవిత్వంలోనూ అల్లసాని పెద్దనలాంటి ప్రబంధ కవులపై పల్లమాలిన వ్యామోహం అక్కడికిచెందిన కొందరిలో ఇంకా బలంగా వుంది. ఇది ఒక ప్రాంతాన్ని అగ్గించి మరో ప్రాంతాన్ని తగ్గించే ప్రాంతీయ దురభిమాన దృష్టితో రాసే మాటకాదు. భూస్వామ్య వ్యవస్థ, దాని సాంస్కృతిక ప్రభావాలు_ ఈ విషయంలో ప్రాంతాలమధ్య అసమానతలు వుంటున్నాయని చెప్పడమే వుద్దేశం. ఉదాహరణకు, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ వృద్ధులూ విజ్ఞులూ అయివుండి, సరసులూ

*వెల రు. 5/_ ప్రతులకు: గ్రంథకర్త, ఉయ్యాలవాడ పోస్టు, కోవెలకుంట్ల తాలూకా కర్నూలు జిల్లా, లేక కర్నాటి అయ్యపురెడ్డి, రూపనగుడి పోస్టు, కోవెలకుంట్ల తాలూకా, కర్నూలు జిల్లా.

మృదువాక్యాలుగా అని పేరుబడిపుండి కూడా, ఈ కావ్యాన్ని గొప్ప చేసేందుకు (అంత మాత్రమేఅయితే ఫర్వాలేదు) అన్యకావ్య ధోరణులను "బెండు కవితలు బిత్తరి కవితలు విప్లవ కవితలు వెర్రి కవితలు" అని ఈసడించడం, కవిత్వగుణాన్నిబట్టి కాదనిపిస్తుంది.

అసలు విషయం—

ఉయ్యాలవాడ నారసింహారెడ్డి ఒక పాళెగాడైనా కాదు, పించనీదారు మాత్రమే. చెంచుమల జయరామిరెడ్డి దౌహిత్రుడైనందుచేత, తాతగారి నుంచి ఆయనకు లభించిన లిబ్బి అంతా కలిపి నెలకు పదకొండు రూపాయల పెన్షనే. నొసం కేంద్రంగా జయ రామిరెడ్డి ఒకప్పుడు దాదాపు అరవై గ్రామాల 'రాజ్యం' ఏలిన పాళెగాడు. మొదట బిజాపూరు, తర్వాత గోలకొండ, ఆ మీదట నిజాం, ఇంకా యిటీవల ఈస్టిండియా కంపెనీ ఈ పాళెగాళ్ల రెక్కలు కత్తిరిస్తూ వీరి పెత్తనం, మంది మార్బలాన్ని తగ్గిస్తూ వచ్చాయి. 'కట్టుబడి ఈనాములను' స్వాధీనం చేసుకుని ఈనాముదార్లకు పెన్షను చెల్లించ బూనుకున్నప్పుడు, దక్షిణాదిలో లాగా ఈ ప్రాంతంలో కూడా తిరుగుబాట్లు చెలరేగాయి. సర్ థామస్ మన్రో గవర్నరుగిరీలో, ఆ పిమ్మట వీటిని అణచి వెయ్యడం జరిగింది. దీనితో ఈనాముదార్లయిన పాళెగాళ్లతోబాటు వారి మంది మార్బ లంగా వుంటూ సైనికవృత్తి సాగిస్తూ వచ్చిన వాళ్లకూడా చితికిపోయారు. ఇదీ పరిస్థితి. కర్నూల్ జిల్లా మేన్యువల్ (1886) దీన్ని వివరంగా రాసి వున్నారు (రివెన్యూ హిస్టరీ, సెక్షన్ V, పాళిగార్స్ నం. 22, కోయిల్‌కుంట్ల- నొసం నరసింహారెడ్డి, పుటలు 65-67) అందులోని 41-42 పుటల్లో ఉయ్యాలవాడ నారసింహారెడ్డి వృత్తాంతం కొద్దిగా వుంది.

ఆరోజుల్లో కడపజిల్లాలో భాగంగా వుంటూ వచ్చిన కోయిల్‌కుంట్ల ప్రాంతం నారసింహారెడ్డి తిరుగుబాటు (1847) తో అల్లకల్లోలమైంది. న్యాయంగా తన కుటుంబా నికి రావలసిన పెన్షన్ యిచ్చేందుకు (దీన్నే 'తవర్జీ' అనేవారు) కోవెలకుంట్ల తహసీ ల్దార్ నిరాకరించడమే గాక, "దాసరి క్రింద కూడ నొక దాసరియా?" అని నారసింహా రెడ్డి బంటును తూలనాడి తన ప్రాణానికే తెచ్చుకోవడంతో ఇది మొదలై, నారసింహా రెడ్డిని పేరుసోమలవద్ద పట్టి వురిదీసి అతని తలను దాదాపు ముప్పయియేళ్ల పర్యంతం కొరతకు గుచ్చి ప్రదర్శిస్తూ వచ్చేంతవరకు వెళ్లింది. బోయలదండు కూర్చుకుని కోయిలకుంట్లలోని ప్రభుత్వ ఖజానాను దోచుకోవడంతో మొదలైంది. ఓకు నారాయణ రాజు మద్దత్తుతో లెఫ్టినెంట్ వాట్సన్‌ను ఓడించి, ప్రభుత్వ బంట్లైన కంభం తాశీల్దా రును వధించి, దుర్మార్గుడైన రైంజరనే ఇంగ్లీషువాణ్ణి చంపి, కెప్టన్ నార్టన్‌ను ముప్పు తిప్పలుబెట్టి, చివరకు ఒకద్రోహి మత్తుకలిపిపెట్టిన అన్నంతిని, శత్రువులకు పట్టుబడేంత

దాకా నారసింహారెడ్డి పోరాటం సాగించాడు. మొదట్లో వందలకొద్దీవున్న తన అనుచర వర్గం అంతా నశించి చివరకు ఒంటరిగాడయ్యాడు.

కుటుంబ కారణాలో వ్యక్తిగత కారణాలో అయినా, నారసింహారెడ్డిలాంటి పాత వ్యవస్థకు చెందిన తిరుగుబాటుదారులు పోరాడింది పరాయి దొంతనానికి వ్యతిరేకంగానే కాబట్టి, వుద్దేశాలేవైనా పర్యవసానం దురంతమే అయినా, పోరాటానికి మాత్రం ప్రాముఖ్యం వుంది. నానాసాహెబ్, ఝాన్సీ రాణి, బహదూర్ షా, రాణి చెన్నమ్మ, కట్టబొమ్మన్ – ఇలాంటి వాళ్లంతా 'స్వార్థ' పరులేనని వాళ్ల పోరాటాలను కొట్టివెయ్య లేము. పూర్తిగా, నిజానికి ఆనాటి భారతీయ బూర్జువావర్గమే ఈ చివరి భూస్వామిక పోరాటాలకు వెలిబడి రాజభక్తిని చూపెట్టుతూ వచ్చింది. ఈ పోరాటాలకు ఇంతో అంతో 'ప్రజా' బలం లేకుండాపోలేదు. సంస్థానాధిపతులు, పాలెగాళ్లూ, జమీందార్లూ ఆ వ్యవస్థలో 'సహజ' నాయకులుగాలెక్క కాబట్టి వారికి అనాయాసంగానే అనుచరవర్గం సమకూరుతూవచ్చింది. కాకుంటే, వీళ్లకు నిజంగా ఆధునికమైన అర్థంలో 'స్వాతంత్ర్య' కాంక్ష వుండేదా ? ఈ కావ్యంలో కథానాయకునికి అలాంటిదాన్ని కవి ఆపాదింప జేశాడు. భయభక్తులను బట్టి మాత్రమేగాక, అభిమానాన్ని బట్టి కూడా, తిరుగుబాటు దార్లకు జనం పరోక్షంగానైనా తోడ్పడి వుండవచ్చు. అంతమాత్రాన ఇవి అచ్చంగా ప్రజల పోరాటాలు కావు. కాబట్టి తమది 'స్వార్థమే' అయినా, ఒకవిధంగా దానికి 'పరార్థం' కూడా తోడై, ఇలాంటి తిరుగుబాట్లూ పర్యవసానంలో స్వాతంత్ర్య పోరా టాలే కాగలిగాయి. తమకు లేని, వున్నట్టుగా మనకు తెలియని, వుదారాశయాలను ఈ తిరుగుబాట్ల నాయకులకు ఆపాదించడం మన దౌర్బల్యమే.

రామనరసయ్యగారి కావ్యంలో యీ గుణాలూ లోపాలూ వున్నాయి.

"రిగ్వేద ఆర్యులు"

మూలం: రాహుల్ సాంకృత్యాయన్ అనువాదం: మిక్కిలినేని సుబ్బారావు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2 వెల : రు. 12.00

గణాలు అభివృద్ధి చెందిన దశలో, పశు ధనం పోగుచేసుకుంటున్న కొన్ని కుటుం బాధిపతుల కోర్కెల క్రోడీకరణమే రిగ్వేదం. ఈ రచనా కాలానికి "ప్రథమ సామా జిక శ్రమవిభజన" జరిగిపోయింది. పశుపాలక తెగలు, ఇతర జాతులమధ్య ఘర్షణ తీవ్రస్థాయిలోవుంది. రిగ్వేద రచయితలు పశుపాలక గణాలకు సంబంధించిన వారుగా మనకు కన్పిస్తున్నారు. వీరిలో బ్రహ్మణ కుటుంబాలు ప్రధానపాత్ర వహించినట్లు

కూడా తెలుస్తోంది. ఐతే వీరి ప్రక్కనే రాజులని పిల్వబడే గణాధిపతుల కుటుంబాలు కూడ వున్నాయి. వైశ్య వృత్తివారు, స్త్రీలుకూడ మంత్రకర్తలుగా వున్నారు. మహీదాసు, కవశ ఐలూషలాంటి దాసీ పుత్రులున్నూ, ద్రోణ, స్తంభమిత్ర, జరితారిలాంటి వానిస స్త్రీలకుపుట్టిన వారుకూడ నాడు బ్రహ్మర్షులే, దీన్నిబట్టి రిగ్వేద రచనా కాలాని కది పవిత్ర గ్రంధంగా పాటించబడి వుంటంగాని, కొందరి కది నిషేధించబడి వుంటంగాని జరిగే అవకాశంలేదు.

మరి ఎపుడు దీనికి పవిత్రత ఆపాదించ వీలుకల్గింది? అంటే వేదవిద్య దైవిక హక్కుగా ప్రకటించుకో వీలుకల్గించిన ఆర్థిక పరిస్థితులేవి?

వ్యవసాయోత్పత్తి ప్రధానశక్తిగా ముందుకొచ్చినపుడు, తదనుగుణమైన వార సత్వపు రాచరికవ్యవస్థ స్థాపించ వీలుపడుతుంది. శ్రమదోపిడి అభివృద్ధి చెందుతుంది. ఆ తరుణంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని, వాటి పాలనాశాఖలను తన హస్తగతం చేసు కోగలవర్గం. విద్యను 'దైవహక్కు'గా ప్రకటించి, ధర్మసూత్రాలద్వారా, ప్రజాస్వామ్యా నికి నిషేధం విధించింది. క్రీస్తు శకారంభానికి ముందే ఈ గుత్తాధిపత్యం స్థాపించబడింది. ప్రజల్ని విద్యనుండి దూరంగ వుంచిన ధర్మం, 18 శతాబ్దం వరకు అవిచ్ఛిన్నంగ కొన సాగింది.

1784లో స్థాపితమైన 'బెంగాల్ ఏషియాటిక్ సొసైటీ' ఈ ఫ్యూడల్ గుత్త హక్కును బ్రద్దలుకొట్టింది. పెట్టుబడిదారీ మేధావులు వేదాలను పరిశీలించటం ప్రారం భించారు. బ్రిటిష్, జర్మన్ సంస్కృత పండితులనేకులు వీటిని విశ్లేషించి, వేదిక్ గ్రామర్, వేదిక్ ఇండెక్సు వగైరాలు తయారుచేశారు. 20 శతాబ్దంలో తిలక్, శాయన, యస్కలాంటి దేశీయ పండితులుకూడ వేదాల కనేక భాష్యాలు జోడించారు. వీరితో పోల్చినపుడు, పండిట్ రాహుల్ సాంకృత్యాయన్‌గారి రిగ్వేద అధ్యయనం హేతు వాదంతో కూడునదిగాను, వాస్తవానికి చాల దగ్గర్లోనువుంది. బ్రిటిష్, జర్మన్ విదేశీ సంస్కృత పండితులు, భారతీయ పండితులకందించిన 'రెడీమెడ్' భావాలనుండి బయట పడి, సత్యాన్వేషణతో రిగ్వేదాన్ని పరిశీలించేదుక్కు చేసిన ప్రయత్నమే, రాహుల్‌జీ రచించిన 'రిగ్వేద ఆర్యులు'.

రిగ్వేదానికెంత వయస్సు పెంచితే, అంత పవిత్రమని నమ్మే మన చరిత్రకారు లున్నారు. రాహుల్‌జీ దృష్టిలో రిగ్వేద రచన క్రీ. పూ. 1200 ప్రాంతంలో జరిగి ఉంటుందన్నాడు. రిగ్వేద ఆర్యులు క్రీ.పూ. 1500 ప్రాంతంలో భారతదేశంలో ప్రవే శించారని, తదుపరి 300 సం॥ల కా రచన జరిగి వుండాలనే ఆయన అంచనా హేతు

వాదంతో కూడివుంది. ఉత్తర భారతదేశంలో అధికార కేంద్రాల క్రమపరిణామ చరిత్రను గురించికూడ ఆయన ఆలోచన మంచిలోతుల్ని చూస్తోంది. ఋగ్వేద ప్రజల ఆచార వ్యవహారాలు, ఆహారవిహారాలు, వర్గ వర్ణభేదాలు, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక భేదాలను గురించి ఈ పుస్తకం మనకొక మంచి అవగాహన అందిస్తోంది. రాహుల్‌జీ యొక్క నిశిత పరిశీలనాశక్తి ఈపుస్తకం పొడవున కన్పిస్తోంది. అందుచేతనే, ఇతరులు చెప్పలేని ఒక సత్యాన్ని చెప్పాడు. "అధ్యయనం చేసినకొలదీ ఆర్యులపై అంతకు ముందున్న, నగరసంస్కృతి ప్రభావం పడినట్లే తెలుస్తుంది."

మన చరిత్రకారులు భ్రమపడుతున్నట్లు, ఆర్యుల వద్ద ఇనప ములుకులు గల బాణాలున్నాయని రాహుల్‌జీ భావించలేదు. మిగిలిన ప్రపంచం మాదిరే భారతీయ మానవ సమాజం కూడ క్రీ.పూ. 850 అనంతరం మాత్రమే ఇనపయుగంలోకి ప్రవేశించిందని ఆయన అధ్యయనంలో తేలింది. ఆర్యులు రాగి ములుకులుగల బాణాలతో యుద్ధాలు చేసినట్లు వివరించాడు. ఆర్యులవద్ద గుర్రాలున్నాయి. ఐతే ఇవి కొండ జాతుల్ని జయించటాని కెంతవరకు వుపయోగపడగల వనేది ఒక పెద్దప్రశ్న.

ఈపుస్తకం చదివిన తదుపరి కూడ మనకు సమాధానం దొరకని ప్రశ్నలు కొన్ని వున్నాయి. భారత దేశంలో ప్రధమంలో ఇనుం కనిపెట్టింది ఆర్యులుకాదు. అసుర గణాలు అని కొన్ని ఆధారలున్నాయి. ఐనపుడు చేతివ్రేళ్లపై లెక్కగల్గినన్ని ఆర్యగణాలు రాహుల్‌జీ ప్రకారం ప్రధమంలో ఐదు మాత్రమే - ఉత్తర భారత దేశమంతట వ్యాపించివున్న ఇతర గణాలన్నిటిని జయించారా? ఏవిధంగా? మధ్య యుగాల్లోని మంగోలుల దాడులు మాదిరి జరిగి వుండవచ్చన్నాడు రాహుల్‌జీ. ఈ వూహ సప్తసింధును జయించేవరకు అందుతుంది. కాని అధర్వ వేదంలో అనార్యులుగ పేర్కొనబడ్డ ఆంధ్రులు మాగధులను కూడ ఇలాగే జయించారని వూహించటం అసంభవం. 700 BC నాటికి గిరివ్రజ, కాశీ కేంద్రాలుగా ఉన్నత స్తాయిగల ఉత్పత్తి శక్తులను నడిపిస్తున్న జాతులు చరిత్ర కందుతున్నాయి. 1200 BC నాటకి సప్తసింధుపైనున్న ఆర్యగణాలు, పశుపాలక ఆర్థికవిధానంతో ఆర్యావర్తం దాటి, గంగాతీరాల ప్రజలందరిని జయించి ఇంత వున్నత నాగరికతను నెలకొల్పగల్గటం సంభవమేనా? అనే ప్రధానమైన ప్రశ్నకు చరిత్రకారులు సమాధానం చెప్పవలసివుంది. విదేశీ మేధావులు దీన్ని భాషతో ముడిపెట్టి సమాధానం చెబుతున్నారు. కాని నిజంలో, గణాలు, తెగల యొక్క జీవన విధానం- అంటే, వారి ఉత్పత్తిశక్తుల స్తాయి నుండి మాత్రమే పరిశీలించవలసివుంది. రాహుల్‌జీ అధ్యయనం ఉత్పత్తిశక్తులకు ప్రధాన ప్రాధాన్యత కోణం నుండి

సాగివుంటే అది ఎంతో మన కుపయోగపడి వుండేది. అదే రిగ్వేద ప్రజల్ని గురించిన ప్రధాన పరిశీలన ఔతుంది. ఈ కోణం తప్పటంవల్లనే రాజకీయ, సామాజిక వ్యవస్థల దశలను నిర్ణయించుటలో రాహుల్‌జీ పొరబడ్డట్లు కన్పిస్తుంది.

హరప్ప, మహెంజొదారో పట్టణాలను నాశనం చేసిన అనంతరం వాటివెలుపల గుడారాలు వేసుకొని, పంటభూముల్ని పచ్చికబీళ్లుగా మార్చి తమ పశువుల్ని మేపుకొని జీవించారని రాహుల్ సాంకృత్యాయన్ వివరించాడు. ఈ పశుపాలన ఆర్థిక విధానపు ప్రతినిధులైన సుదాస, దివోదాసులు, పూర్తి పరిణామం చెందిన రాజ్యాంగ యంత్రి (STATE)అధిపతులుగా భావించ వీలుపడదు. అప్పటికింకా ప్రజలందరు సాయుధులే. ఈ రాచరికం, గణనాయక దశను దాటలేదు. 850 B. C. తదుపరి ఇనుం పూర్తిగా సామాజికోపయోగంలోకి కొనిరాబడ్డ అనంతరం, బానిస శ్రమదోపిడి పెరిగి, పని విభజన, వ్యవసాయోత్పత్తులు, పట్టణాల నిర్మాణానంతరంగాని ఒకరాజ్యంగ యంత్రం దాని అధిపతుల అవసరం కలగదు. ఇదీ 'సామంతదాసత్వం' నెలకొల్పబడే దశఔతుంది.

కాని, రాహుల్‌జీ విభజన ప్రకారం, 1150 B. C. లో ప్రారంభమైన 'సామంత దాసత్వం' 1750 A. D. వరకు కొనసాగినట్లు చూపించారు. ఈమధ్యలో మర్పుచెందిన ఉత్పత్తి దశలు, తదనుగుణమైన సామాజిక వ్యవస్థల మార్పును రాహుల్‌జీ గుర్తించలేదు. క్రీ. పూ. 1150 నుండి క్రీ శ. 1750 వరకు ఒక సామాజిక వ్యవస్థ కొనసాగినట్లు అంగీకరించటం కష్టం.

వర్గ, వర్ణభేదాలచర్చ, పింగళ, కృష్ణశర్మ వివరణలతోనే ఆగిపోయింది. రిగ్వేద లోని పురోహిత కుటుంబాలు ఒక వర్గమా? వర్ణమా? పురోహితులు, గణ నాయకులు ఒకే వర్గమా? విడి విడి వర్గాలా? ఇత్యాదికొన్ని సందేహాలు అలాగే మిగిలి పోయాయి.

రిగ్వేద ప్రజలకు, ఇరానీలకున్న సంబంధాలను సుదీర్ఘంగ చర్చించిన రాహుల్‌జీ, సింధు నాగరికతకు, రిగ్వేద సంస్కృతికిగల సంబంధపు చర్చను వదలివేశారు. ఇదే నేడు మనకు ప్రధానావసరం. అంతవరకు మన పూర్వీకులెవరు? అనే ప్రశ్న మిగిలిపోయి వుంటుంది.

మనువుకాలంలో ఆంధ్రులు, విదేహులు, మల్లులు, మాగధులును జాతులుగాగాని తెగలుగాగాని చెప్పలేదు_ కులాలుగా చెప్పాడు. వద్రంగులు, కమ్మరులను కూడ కులాలుగానే చెప్పాడు. వీటిని చూపి, నేటి మన చరిత్రకారులు మనల్ని గంద్ర గోళంలో ముంచెత్తుతున్నారు. అందుచే రిగ్వేద పదవ మండలంలోని 4 కులాల విభ

నీనా శివ్‌దాసానీ — 'ఛత్రిభంగ్'

సినీవాలి

1976 జూలై 6న ఆరంభమైన బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో భారతదేశం గురించి ఏ ఒక్క కథా చిత్రమూ (ఫీచర్ ఫిల్మ్స్) అంగీకరించబడకపోగా నీనా శివ్‌దాసానీ నిర్మించిన పూర్తినిడివిగల (లాంగ్) డాక్యుమెంటరీ 'ఛత్రిభంగ్' ను యితర దేశాలనుంచి వచ్చిన ప్రధాన కథాచిత్రాలతోనూ, ఫోరమ్ ఆఫ్ యంగ్ సినిమా (యువ సినిమా వేదిక) లోనూ ప్రదర్శించారు. అంతేకాదు దీనికి అక్కడ అంతర్జాతీయ విమర్శకుల బహుమతి (ఇంటర్నేషనల్ క్రిటిక్స్ అవార్డ్) లభించింది. ఇది ఉత్తర ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో హరిజనుల అధ్వాన్న స్థితిని, తాగేనీళ్ళ పొందడంలో వాళ్ళ కష్టాలను అత్యంత విషాదకరంగా చూపుతుంది. మన దేశంలో హరిజనులపై జరుగుతున్న భయంకరమైన అత్యాచారాల కిది అద్దం పడుతుంది. తాగే నీరు లేక చనిపోతున్న హరిజనులకు ఆ కనీస సౌకర్యం కలిగించడంలో అధికారులు ఎట్లా ఉదాసీనత చూపుతున్నారో వివరించి ప్రజా చైతన్యానికి అవసరమయిన ప్రేరణ నిచ్చిన చిత్రం ఇది.

నీనా శివ్‌దాసానీ జీవితం ఇప్పుడిప్పుడే ప్రారంభ మవుతున్నది. ఆమె వయస్సు 30 వసంతాలే 'ఛత్రిభంగ్' డాక్యుమెంటరీ నిర్మించడానికి పూర్వం ఆమె అమెరికాలో మూడు షార్ట్‌ఫిల్ములు తీసింది. ఇటీవల జరిగిన కార్తేజ్ చలన చిత్రోత్సవాల్లో ఆమె న్యాయ నిర్ణేతగా పనిచేసింది.

ఆమె ఈ డాక్యుమెంటరీ తీయాలని ఎందుకు నిర్ణయించుకున్నది? ఒక గ్రామానికి సంబంధించిన సాంఘిక సమస్యను తీసుకొని చిత్రం తీయడంలో ఏమైనా ప్రత్యేకతవుందా? తన ఫిల్ములో నటించడానికి గ్రామంలో స్త్రీలు పురుషులు సులభంగా

జన గురించి రాహుల్‌జీ చర్చించి వుంటే, మన కెంతో సాయపడివుండేది. వీటన్నిటికి సమాధానం దొరకాలంటే వేద పరిశీలన ఉత్పత్తిశక్తుల స్థాయి, వాటిపాత్ర ననుసరించి జరగవలసి వుంటుంది.

ఈ పద్ధతిలో ఆలోచనకు, రాహుల్ సాంకృత్యాయన్ రచించిన 'ఋగ్వేద ఆర్యులు' కొంత సాయపడుతుందనటంలో సందేహం లేదు. మిక్కిలినేని సుబ్బారావు గారి తెలుగు అనువాదం చాల సాఫీగా నడిచింది. అందరు చదవదగ్గ పుస్తకం.

— నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు
నాందేడ్

అంగీకరించారా? మొదలయిన ప్రశ్నలకు, అంతకన్నా ముఖ్యమైన సమస్యలపై సిద్ధాంతాలపై ఆమె సమాధానాలు, అభిప్రాయాలు కింద పొందుపరుస్తున్నాను.

"నాకెప్పుడూ రెండు భిన్నవర్గాలమీద ఆసక్తివుంది. పూర్తిగా అణచబడినవారు ఒకవంక, సంపన్నులు మరొకవంక బావుల్లో నీళ్ళుయింకిన హరిజనులకు, తమ బావుల్లో సమృద్ధిగా జలాలువున్న ఉన్నతవర్ణ భూస్వాములకు మధ్యన మౌలికమయిన సంఘర్షణల గురించి చెప్తుంది 'ఛత్రిభంగ్'. ఈ సినిమా ఉత్తర ప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో తీయబడిందే అయినా, సంపన్న పేదవర్గాల మధ్యనవున్న పరిస్థితికి, సంబంధానికి ఇది ఒక మచ్చుతునక."

"రెండుఅంశాలు ఎట్లా పనిచేస్తాయి అనే విషయంలో నా ఆసక్తికి ఫలితంగా ఈ ఫిల్మ్ తయారయింది. ఒక సంబంధం ఎట్లా ఏర్పడుతుంది, దానికి కారణమేమిటి, అది ఎట్లా కొనసాగుతుంది. దానిని ఏ శక్తులు నడుపుతాయి? ఉదాహరణకు, ఈ గ్రామంలో భూమి యజమాన్యానికి సాంఘిక ప్రతిష్ఠకు ఒక సంబంధం వున్నది (సాంఘిక హోదా భూమి యాజమాన్యంపై ఆధారపడి ఉన్నది). ఈ ఫిల్మను మీరు విశ్లేషిస్తే, అణగివున్న చైతన్యం క్రమంగా ఎట్లా వ్యక్తమవుతుందో మీరు గమనిస్తారు."

"ఒక ద్వీపంలాంటి ఒంటరి గ్రామ వాతావరణంలో, దాని విస్తారమైన శూన్యత్వంలో, తన వలయంలో తానుగా ఇంకే ఆకర్షణలేని జీవితంలోకి ఏదో ఒక కొత్త అంశాన్ని ప్రవేశ పెట్టాలి. నేనొక మిల్లు కార్మికుడు రామచరణ్‌సింగ్‌ను ప్రవేశ పెట్టాను. అతడు కాన్పూర్ అంత పెద్ద నగరం నుంచి వచ్చాడు. అతడు తన కవిత్వం ద్వారా వాళ్ళకు విజ్ఞానాన్నందించాడు, అట్లా వాళ్ళకు శక్తివచ్చింది. వాళ్ళకతడు తన కవితలు వినిపించాడు. అవి ఇలా వుంటాయి. 'ఒక ప్రశ్న వచ్చింది/ ఒక మనిషి ప్రశ్న కాదు / అది మన కందరికీ సంబంధించినది / దాన్ని ఖండితంగా చెప్పాలంటే / దాహంగొన్న వాళ్ళకు నీళ్ళలేవు / ఈగాధ ఎంతోకాలం నుంచి వున్నదే/ మన కాలపు చరిత్ర ఇది / నూతుల్లో పుష్కలంగా నీళ్ళున్నాయి / కాని దప్పిక గొన్న వాళ్ళకోసం కాదు.'

"తన చెవులెన్నడూ వినని అపూర్వ విషయం విని శీల అనే స్త్రీ శ్రద్ధగా ఆలకిస్తుంది. మార్పువచ్చిన తీరు ఈమె ద్వారానే ఈ ఫిల్మలో పరిశీలించబడుతుంది. ఆమె, యింకా యితరులు అతనెక్కడినుంచి వచ్చాడని అడుగుతారు. ఈప్రశ్నే వాళ్ళను మానసికంగా వాళ్ల ప్రపంచం నుంచి కొత్త ప్రపంచంలోకి తీసుకపోతుంది. ఫిల్మ

పొదుగునా అతడు చాలా పట్టునిచ్చే చరణాలు చదువుతుంటాడు- 'నెత్తుటి నేలలో చెమట కాలవలవుతున్నది' వంటి చరణాలు. ఆయన గొంతు వాళ్ళను కర్తవ్యానికి పురిగొల్పుతుంది. పరిస్థితుల గురించి వాళ్ళ స్పృహ పొందడానికి తోడ్పడిన మరియొక అంశమిది. పరిస్థితులను అర్థంచేసుకోవడానికి ప్రభావం వేసే శబ్ద ప్రభావాలను కూడ నేను చాల ప్రవేశపెట్టాను. తీవ్రమయిన, బాధాకరమైన రాళ్లగొట్టే శబ్దాల్లాంటివి. సాంఘిక పరివర్తనకు ఒకానొక లయ వుంది. ఉత్కంఠతతో కూడిన నిశ్చలత్వం' హఠాత్‌గా బ్రద్దలయ్యే స్వభావం ఒకదానివెంట ఒకటి వ్యవధితో వస్తుంటాయి. ఇటువంటి మార్పును చిత్రించడానికి యీ ఫిల్మ్‌లో మూడు నాలుగు ప్రయత్నాలు జరిగాయి. హరిజనుల బావి ఎండిపోయినపుడు, వాళ్లు ఎలాగో ఒకలాగ ఉన్నతవర్గ భూస్వాముల బావుల్లో నుంచే నీళ్ల తెచ్చుకోవాల్సి వుంటుంది, ఎందుకంటే వాళ్ల నూతుల్లో మాత్రమే నీళ్లు దొరుకుతాయి. భూస్వాములను నీళ్ళకోసం ప్రాధేయపడాలా అనే విషయం చర్చిస్తూ రోజుల తరబడి కూర్చుంటుంటారు హరిజనులు. చివరకు వాళ్లు నీళ్లు బిచ్చమెత్తాలని నిర్ణయించుకుంటారు. ఒకటి రెండు లోటాలు నీళ్ళిచ్చి భూస్వామి భార్య ఇంక ఆపైన ఇవ్వడానికి నిరాకరిస్తుంది, వాళ్లు మళ్లీ ఇంక యీ జడత్వం వదలదా అనిపించేలా కూలబడిపోతారు- వెనువెంటనే కర్తవ్యంలోకి దూకి పోలీసు దగ్గరికి వెళ్లాలని నిర్ణయించుకుంటారు- ఆపని ఏమీ ఫలితాన్నివ్వదు- మళ్లీ మొదటికొస్తారు- అప్పుడు శీలా ఒక్కతే కదులుతుంది. ఆమె భూస్వామి బావి నుంచి నీళ్లు దొంగిలించడానికి వెళ్లుతుంది."

ఇదంతా చాలా మందకొడిగా సాగినట్లు లేదా అంటే 'పీడితుల దృక్పథంనుంచి చూస్తే ఈ ఫిల్మ్ మరింత అర్థవంతంగా కనిపిస్తుంది.' అని శివదాసాని ఇలా చెప్తుంది: "కర్తవ్యోన్ముఖులు కావడానికి గ్రామాల్లో అణగారివున్న ప్రజలకు వాళ్ళ ఉనికికే మౌలికమయిన సమస్యపట్ల ఆవేశపూరితమైన కుదుపు కావాలి. నీళ్లు అటువంటి ఒక సున్నితమైన సమస్య. అక్కడ ఒక తెలియని అంశంఉంది. నువ్వెక్కడ రెచ్చిపోతావో నువ్వే జోస్యం చెప్పగల సందర్భాలు చరిత్రలో వుండవు. దీర్ఘకాలిక ఫలితాలు ఏమిటో నీకు తెలుసు కాని అవి ఎట్లా, ఎప్పుడు, ఏ ఖచ్చితమైన వేళ జరుగుతాయో నువు చెప్పలేవు."

"హరిజనులలో మార్పు అవసరమనే విషయంలో నిజమైన చైతన్యం వచ్చిందని మీరు భావిస్తున్నారా? మొత్తం మీద వాళ్లు తమ స్థితి దైవసంకల్పమని స్వీకరించారని మీరు భావించడంలేదా?" అనే ప్రశ్నకు-

"ఈ దశలో ఉత్తర ప్రదేశ్‌లోని స్త్రీలలో కొంత ప్రాథమిక చైతన్యం వచ్చింది. మీరు ఫిల్ములో గమనించినట్లుగా వాళ్ళ ఆలోచనా విధానం ప్రేరణ పొందింది. వాళ్లు వాళ్ల ఇండ్లు చూస్తున్నారు- భూస్వాముల భవనాలు చూస్తున్నారు. భూస్వామి గృహానికి గోడలున్నాయి, ఆ యింట్లో స్త్రీలు నవ్వుతూ కూర్చొని వుంటారని, వాళ్లకు శక్తి వుందని గ్రహించారు. మన నీళ్లకు వాళ్ల జలాలకు తేడా ఏమిటని వాళ్లు ఆశ్చర్యపోతున్నారు. శీలా ఆశ్చర్యపడ్డట్లుగా: వాళ్లకు భూమి వుంది కాబట్టాశక్తి వుంది? వాళ్ళ సాంఘిక స్థాయివుంది కాబట్టాశక్తివుంది? వాళ్లు జంధ్యాలు ధరిస్తారు కాబట్టా వాళ్లకు శక్తి వుంది?- అట్లాంటి ఆలోచనలు వాళ్లు చేస్తున్నారు. బ్రాహ్మణ శిశువులు జన్మించినపుడు హరిజన స్త్రీ బొడ్డు కోయడానికి పిలుస్తున్నారు. కాబట్టి వాళ్లు అసమానతల గురించి జాగృతులయ్యారు, కాని దానికొక రూపాన్నివ్వలేకపోతున్నారు."

'ఈ ఫిల్ము తీయడంలో మీకు సైద్ధాంతిక ప్రయోజనాలున్నాయా?' అనే ప్రశ్నకు "నా కలాంటి సైద్ధాంతిక ఉద్దేశాలున్నాయని చెప్పడానికి నేనిష్టపడను. కొన్ని విధానాలు, కొన్ని పద్ధతులు ఎట్లా పనిచేస్తున్నాయో చెప్పాలని నాకనిపించింది. దానికే ఒక రూపమివ్వాలనుకున్నాను- ఉదాహరణకు: ఈ ఫిల్ములో ఒక ముసలివాడు ఉంటాడు. అతడు ఎప్పుడూ కనిపిస్తుంటాడు. అతడు అణగివుండే స్వభావానికి ప్రతినిధి. ఆ స్వభావం పోవాలి. నా పదకోశంలో 'దృక్పథం' అనేది చాలా పెద్దమాట. నేను చారిత్రిక దృష్టితో ఆలోచిస్తాను. విషయాలను వాటి పరిసరాలకు సంబంధించి, వాటి నుంచి విడదీసి కాకుండా ప్రదర్శిస్తాను. అట్లానేనీ ఫిల్ముతీసాను" అంటుంది.

"మొదట ముసలి స్త్రీలు శీలాను ఈ ఫిల్ములో తీసుకోవడానికి అభ్యంతరం చెప్పారు. శీలావయస్సు 38 సంవత్సరాలు. ఆమెకు నలుగురు పిల్లలు. సినిమాల్లో నటిస్తే ఆమె చెడిపోతుందని వాళ్ళుచెప్పారు. "మీకొరకే ఈపాత్ర నిర్వహిస్తున్నాను" అని వాళ్ళకుచెప్పి పోరాడి తననిర్ణయం తీసుకున్నది. ఈఫిల్ము తీయడానికి ముందు మేమక్కడ ఐదునెలలు పరిశీలిస్తూ (పరిశోధిస్తూ) అక్కడ గడిపాము. తర్వాత ఫిల్ము చిత్రీకరించడానికి కేవలం 15 రోజులు పట్టింది. ఈ డాక్యుమెంటరీ నిర్మాణానికి 1,35,000 రూపాయలు ఖర్చయినవి. గ్రామీణ సమస్యల్లో ఆసక్తివున్న వాష్కేటు ఫౌండేషన్‌వాళ్ళు యీవ్యయం భరించారు."

కెన్స్ చలనచిత్రోత్సవాల్లో "మొట్టమొదటిసారిగా వాళ్ళు ఇంతసూటిగా ఒక పరిస్థితిని ప్రదర్శించడం చూసారు. నామొదటి ప్రయత్నంలోనే నాదయిన ఒక అభివ్యక్తి గాఢంగా కనిపించడం వాళ్ళను ఆశ్చర్య చకితుల్ని చేసింది" అని ఓల్గా పెల్లిస్‌తో అంటుంది నీనా.

'ఛత్రభంగ్'లోని కవి రామ చరణ్‌సింగ్ 'అజ్ఞాత్' మిల్లుకార్మికుడు. ఇవీ అతని కవితలు

కోరస్ :

బలవంతులు
బలహీనుల రక్తమాంసాలు
ఆరగిస్తున్నారు.
శవప్రాయులై అస్థిపంజరాలై పోయిన
వాళ్ల ఎముకల మూలుగులు
పీల్చేస్తున్నారు.

కవి :

నే నిటువైపు ఎందుకొచ్చానో
నాకు తెలియదు
ఎందుకో నాకు తెలియదు
కాని ఇవ్వాళ
ఈ జనపదం సేవకోసం
నన్ను నేను అర్పించుకున్నాను

గ్రామం :

వాళ్ల ఇటుకఇళ్లు
కోటల్లా వున్నాయి
వాళ్ల తోటలు
ఫలపుష్పాల పరిమళాలతో
నిండివున్నాయి
ఈ యిళ్ల కామందులు
బ్రాహ్మణులు
ఈ పొలాలకు, తోటలకు
వాళ్ళు యజమానులు,
వాళ్ళు ఐక్యంగా నిలిచారా ?
పతనమవుతున్నారా ?
మంచి ఇళ్ళకే కాదు
పొలాలకు, తోటలకు కూడా
వాళ్ళు యజమానులు
నీతి, న్యాయంపేర
వాళ్ళు నినాదాలు జపిస్తారు.

స్త్రీ:

భయభ్రాంతమై నిలుచున్న దామె
ఆమె నేల తల్లి బిడ్డ
విషాద ఆకృతి
విషాదం నుంచి పుట్టిన శిశువు
బ్రాహ్మణ కులం గృహాలు
గర్వంగా వున్నాయి
అంటరానివాళ్ళ సందులు గొందులు
అసహ్యంగా వున్నాయి
"నామీద కట్టు బానిస
శాపం కూచున్నది
నామీద అంటరానితనం
ముద్రవేసి వున్నది
మేమొకవేళ ఎప్పుడైనా
ఐక్యశక్తితో లేచామా
మా గుడిసెల్లోకి
నీడలు కూడా చొరడానికి
వెరుస్తాయి."
గాయపడి నిలుచున్న దామె
విషాదమూర్తి
విషాదానికి పుట్టిన బిడ్డ
భయభ్రాంతమై నిలుచున్న దామె
ఆమె నేలతల్లి బిడ్డ

కోరస్ 2 :

దుక్కి సాగుతున్నది
దుక్కి ముందుకు సాగుతున్నది
కండ కరిగిపోతున్నది
నెత్తుటి నేలలో
చెమట కాల్వలవుతున్నది
నెత్తుటి నేలలో
కాల్వలవుతున్నది చెమట

ఛాయల నుంచి :

మిట్టమధ్యాహ్నం
ఎండ మండిస్తున్నది
నిప్పుల వానలో
సూర్యుడు దిగివచ్చాడు
మట్టిని మండించడానికి
ఆ పెనంలాంటి నేలపై
కాలు మోపడానికి
ఎవరూ సాహసించలేదు
నే నా దృశ్యం చూసి
చాలా రోజులు గడిచిపోయాయి
ఇప్పుడు కూడ
ఆ పాషాణ పర్వతం
అప్పటిలాగానే
అచలంగా నిలిచివున్నది

బావి ఎండిపోయింది :

అప్పుడు పుట్టింది ఈ ప్రశ్న
ఇవ్వాటికి ప్రశ్నగానే వుంది
ఒక్క మనిషి
అడిగిన ప్రశ్న కాదిది
అది మనందరికీ సంబంధించింది
నిజం నిష్కర్షగా చెప్పాలంటె నిజంగా
దప్పికగొన్న వాళ్ళకు నీళ్ళులేవు
ఈ గాథ ఎంతోకాలం నుంచి వున్నదే
మనకాలపు చరిత్రి యిది
నూతుల్లో పుష్కలంగా నీళ్ళున్నాయి
కాని దప్పికగొన్న వాళ్ళకోసం కాదు

ఒక సంకేతం :

అదుగో వసంతం వచ్చే సూచన
అదుగో పువ్వుల 'పరిమళవార్త'
కాలంతోపాటు మార్పు
కాలు దువ్వుతున్నది
మరిచిపోయిన బాటలు
ఒకచోట కలుసుకుంటున్నాయి

దున్నేవాడిది భూమి :—

పట్టణాల్లోగాని
పల్లెల్లోగానీ
తప్పించుకుపోలేరు
చివరకుమాకు చిటికెడు
విషమైనా
నిరాకరించ బడింది
మాకు బతికే హక్కులేదు
చచ్చే స్వేచ్ఛలేదు
శాపగ్రస్తులవలె
ఈ వెట్టిచాకిరీకి
కట్టివేయబడ్డాం
పంట కాలంలో
ఒక్కటే ఎన్నోరెట్లుఅయ్యే
విత్తనాన్ని
విత్తేది మేము
మీకు పిండియివ్వడానికి
యంత్రంలో ఎముకల
పిండిగా నలిగేది మేము
ఇప్పుడు జనపదాలవెంట
ఒకకాంతి వ్యాపిస్తున్నది
శిరస్సుల నోళ్ళుతెరచిన
గాయాలనుంచి
వెచ్చనిరక్తం ప్రవహిస్తున్నది
పెట్టుబడిదారులూ
వ్యాపారులూ
ఇంట్లోవడికిన దారంకాదు
పీడితుల హాహాకారాలు
మిమ్ములను వెంటాడుతాయి
వాళ్ళ హాహాకారాలు
మిమ్ముల్ని కిందికి తోసేస్తాయి

"విరసం ఎలా వుంది? ఎలా వుండాలి?" చర్చ :

సృజన సంపాదకులకు

రామమోహనరాయ్ నమస్సులు.

మీరుపంపిన ప్రశ్నావళిచేరి చాలరోజులైనది. నేనుచాల బద్ధకస్తుణ్ణి. ఇంత ఆలస్యంగా జవాబు రాస్తున్నందుకు క్షమించండి.

'సృజన' తిరిగి ప్రారంభమై ఉత్తేజకరంగా నడుస్తున్నందుకు నేనుచాల ఆనందిస్తున్నాను. నిర్బంధంనుండి విడుదలై పత్రికను ప్రారంభించిన మిమ్మల్ని అభినందిస్తున్నాను. సృజనపై కేసులన్ని ఎత్తివేశారని తలుస్తున్నాను– నిరాటంకంగా– 'సృజన' కొనసాగి తెలుగు సాహిత్యానికి పుష్టి చేకూర్చగలదని నావిశ్వాసం. మీప్రశ్నావళికి నాకు తోచిన అభిప్రాయాలు :

1. సరియైన సమయంలో విరసం ఆవిర్భవించింది. సాహిత్య రంగంలో సంచలనాన్ని మాత్రమేకాక నాలుగు కాలాలపాటు నిలిచే ఉత్తమ రచనలనుకూడ అందించింది. అరసంలోని రెండుశాఖలూ మీప్రయత్నమేమీ లేకుండానే నిర్వీర్యమై పోవటం కూడ ఇందుకు నిదర్శనం.

2. ఎమర్జన్సీకి పూర్వం విరసం రాజకీయ సంస్థగా మారిందా? నేను విరసం సభ్యుణ్ణికాను. విరసం కార్యవర్గంలోను, సర్వసభ్య సంఘంలోను ఎటువంటి తీర్మానాలు జరిగాయోకూడ నాకుతెలియదు. రాజకీయ వేత్తలజోక్యం నాకు సృజనలో ఎక్కడా కన్పించలేదు. ఆలోచనా పరుడైన రచయిత దేశపరిస్థితుల గురించి ఆలోచించటం వింత ఏమీకాదు. సృజన ఒక రాజకీయ పార్టీకి ప్రచార వేదికగా మారిందని ఎవరేనా అన్నారా? మారలేదనే నాఉద్దేశ్యం. 'పార్టీ' రాజకీయాలకు పత్రికలు– సృజనవంటి పత్రికలు దూరంగా ఉండాలనే నాఉద్దేశ్యం. సాహిత్య రంగానికే పరిమితమై జాతీయ అంతర్జాతీయ రంగాలలో వచ్చిన, వస్తున్న మార్పుల్ని సరియైన అవగాహనతో పాఠకులకందిస్తే చాలునని నాతలంపు. రాజకీయ పార్టీలకు, పోరాటాలకు, సృజన దూరంగా ఉండటమే మంచిదని నాఉద్దేశ్యం.

ముందంజ :

చీకట్లను రూపుమాపకపోతే
వెలుగు రానేరాదు
విశ్రాంతిలేదు
కాంతిలేదు
దట్టమయిన గుంపులుగా
మనచుట్టూ
చీకటి దడిగట్టింది–
బయటపడే బాటయేది?

చీకటి మంత్రగాళ్ళు
ఇంకా మనచుట్టూ వున్నారు–
వాళ్లతో
ఎవరు పోరాడుతారు?
నిన్నునేను అడుగుతున్నాను
(ఎందుకంటే
అదిమన అందరికీ సంబంధించింది)
భవిష్యత్తు ఏమిటి?

ఏమైనా outsider గా నేనివన్నీ రాయటం ఎంతవరకు తగునో తెలియదు. మీరడిగారని చొరవచేసి రాస్తున్నాను.

3. ఎమర్జన్సీలో విరసం తనబాధ్యతను పూర్తిగా నెరవేర్చింది. సభ్యులు కొందరు జారిపోయారంటారా? అదీనిజమే. "సుఖాల్ని కామించేవాళ్ళు" జారిపోవటం సహజమే. ఎమర్జన్సీని "వామపక్ష నియంతృత్వమని భ్రమించానని" సిగ్గులేకుండా సమాధానం చెప్పిన విరసం అప్పటి అధ్యక్షుణ్ణి 'క్షమించి' ఊరుకోవటం సామాన్యమైన సాహిత్య విద్యార్థిగా నాకేమీ నచ్చలేదు. మిగిలిఉన్న వారితో విరసం సరికొత్త కాంతిని ప్రసరింప జేయగలదని నావిశ్వాసం.

4. ఎమర్జన్సీ తరువాత విరసంకు రాజకీయాలు లేకుండాపోతే నేనెంతో సంతోషిస్తాను. రచయితల సంఘం రాజకీయాల ఊబిలో దిగడం నేనిష్టపడను. దేశ పరిస్థితులను బాగుచేయటానికి ప్రజలను educate చేయటం అవసరమని నాతలంపు. సృజన పత్రికద్వారా సామాన్య ప్రజలకు దేశపరిస్థితులపై చక్కని అవగాహన, సాహిత్య రంగంలోని స్థితిగతులు- ఇంకా కవితలు, కథానికలు, వ్యాసాలు వగైరా ఉండేచాలు. రాజకీయాలు లేని 'విరసం' ఎందుకంటే- అది సాహిత్య సంస్థకు శక్తికిమించిన పని- సాహిత్య సంస్థకు కూడనిపని కూడా

తాను చెయ్యలేని త్యాగం రచయిత ఇతరులకు బోధించడం ఘోరం. 'పాపం' అంటే ఏమిటో నేను నిర్వచించలేనుగాని తానుచెయ్యలేని పనులను ప్రజలకు బోధించటం పాపమనే నేననుకుంటున్నాను.

5. విరసం ప్రజాసాహిత్యానికి, సంస్కృతికిచాల తోడ్పడింది. సృజనలో వెలువడిన కథలు, కవితలుఎంతో ఉత్తేజకరంగా వచ్చాయి. వ్యాసాలు చాలాబరువైన భాషలో వెలువడినాయని నేననుకుంటున్నాను. నాటకరంగానికి విరసం చేసినదేమీలేదు. జన నాట్యమండలి ప్రదర్శనలు పద్ధదర్శనలో ఉన్నంత శక్తిమంతంగా సాహిత్య విలువలతో లేవు. నిరక్షరాస్యులైన ప్రజలను కదిలించటంలో జన నాట్యమండలి చేసినకృషి ఎంతో మెచ్చదగినది.

సృజన పత్రికను ఎక్కువగా పొగడను. పొగడటంఅంటే నాకుచాల Uneasy గా ఉంటుంది. ఒక్కమాటలోచెప్తే సృజన నన్నుఎంతో educate చేసిన పత్రిక.

6 'విరసం' ఎట్లావుండాలో చెప్పటానికి విరసంసభ్యులు, కార్యవర్గసభ్యులు, ఉన్నారుగదా। నేనై చెప్పగలిగేది ప్రత్యేకంగా ఏమీలేదు. సృజన పత్రికలో అనువాదాలు- ముఖ్యంగా ఏదైనా నవలకో అనువాదాలు అన్ని పేజీలు- సీరియల్‌గా రావటం నాకు నచ్చలేదు. పాఠకునిగా ఇది నాలభిప్రాయం.

విరసం చిత్తశుద్ధితో, ప్రజాజీవనాన్ని బాగుచేసేవిధంగా, సాహిత్యరంగంలో పేరుకొనిఉన్న మాలిన్యాన్ని తొలగించి, శక్తిమంతంగా, నిండుగా నడవాలని నాకోరిక.

7. విరసం విస్తృత ప్రజాసామ్య వేదిక కావాలంటే విభిన్నమయిన అభిప్రాయాలను వ్యక్తంచేయటానికి అవకాశం ఉండాలి గిరిగీసుకొని ఉండకూడదు. రాజీనామాలిచ్చేసిన వాళ్లను తిరిగి చేర్చుకోనక్కరలేదు. అభిప్రాయ భేదాలను వ్యక్తం చేసినంత మాత్రాన ఎవర్నీ బహిష్కరించవద్దు. సాహిత్య ప్రక్రియ లన్నింటిమీదా కేంద్రీకరించండి. కేవలం నినాదప్రాయమైన కవితలను వేలం వెర్రిగా అచ్చువేయవద్దు.

నా అభిప్రాయాలు అడిగినందుకు మీకు నా ధన్యవాదాలు.

ఆలస్యమైనందుకు క్షమించండి.

మీ

రామమోహనరాయ్

1) విరసం ఏ పరిస్థితులలో పుట్టిందో అవి పూర్తిగా తెలీవు. అయినా సంస్థ పుట్టడం అవసరం అనిపించే పుట్టి వుంటుంది.

2) రచయితల సంస్థలు కొన్ని, రాజకీయ పార్టీల్లోకి తలలే దూరుస్తాయి. దేహాలుకూడా దూరిస్తే అవి ఆయా రాజకీయపార్టీల రచయితల విభాగంగా మారిపోతాయి. రెండో ప్రశ్నలో ఆరోపణ గురించి మాకు పూర్తి సమాచారం తెలీదు.

3) కొంతమంది విరసం వాళ్లని ఖైదులో పెట్టేరని మాత్రమే విన్నాము- మరేం తెలీదు.

4) ఆ అసంతృప్తి ప్రకటించిన వారే చెప్పాలి- రాజకీయాలు పోవు- పార్టీలతో సంబంధం వుంటే పోయివుండొచ్చు. వివరాలు మాకు తెలీవు.

5) భారత ప్రజలందర్నీ గాని, అలాగే ఆంధ్రుల నందర్నీగాని దృష్టిలో పెట్టుకుంటే విరసం కాదు అలాంటివి మరో పది సంస్థలున్నా సముద్రంలో హంసరెట్ట మాత్రమే- అతి ఎక్కువ ప్రజలు 'సాహిత్యం' 'సంస్కృతి' మాటలు వినివుండరు. విన్నా అర్థం ఏమిటో తెలియని వాళ్లూను.

6) రచయితల సంస్థ అంటే రచయితల సంస్థలాగ వుండాలి. పాఠశాలలు, పబ్లికుపన్యాసాలు, నాటకాలు వగైరా వెయ్యాలంటే తదనుగుణంగా పేరుమార్చుకోవాలి కాని నానా జాతి సమితి చేసేకూడదు. కేవలం రచయితల సంస్థగానే వుంటే 'చేతకాని వాడు రైటరు' అని గ్రహించగలిగే స్తోమత వుండాలి. రాజకీయ పార్టీలు తీసుకు

రాగలిగే తొందర మార్పులు రచయితలు తీసుకురాలేరు. రచనల వలన సమాజంలో మార్పులు ఆలస్యంగానే వస్తాయి. కాదు తొందరగా వచ్చేస్తాయనుకుంటే రాలేదని గ్రహించే వుంటారు. వ్యక్తులు, సంస్థలు తమకున్న అవగాహన ప్రకారం అందరికీ వుందనుకుంటారు. కొంతమంది థీరీ మరీ ఎక్కువగా వల్లిస్తారు. థీరీ తప్పా రైటా అన్నది వేరే ప్రశ్న.

7) ఎక్కువమంది సభ్యులని చేర్చుకోవాలి. 'విరసం' పేరులో 'వి' స్థానంలో మరో అక్షరమో లేక పూర్తి పేరుని మార్చుకోడమో చెయ్యాలి. ఇంజను కదలకుండా చక్రాలు మాత్రమే తిరిగితే, ఇంజనే కాదు మొత్తం రైలంతా పరిగెడుతూందనే భ్రమ కలిగించే పేర్లు పనికిరావు. రచనల్లో కవితలకి గుడ్‌బై కొట్టాలి. ఆల్రెడీ మహాకవు లయి పోయిన వాళ్ళకి ఆ బిరుదుకోసం conscious గాను, sub-conncious గాను తాపత్రయ పడేవారికి ఈ సూచన ఘాటుగా వున్నా దీనికి తిరుగులేదు. కేపిటలిజం చచ్చిపోకుండా కేపిటలిస్టులు ఎన్ని అవస్థలైనా ఎలా పడతారో అలాగే కవులు కూడా కవిత్వం చచ్చిపోకుండా చూస్తారు. వచన కవితలవాళ్లు రచన వచనంలోకి రావాలి. ఇహ పాటలంటే వాటి ప్రాణం సంగీతంలో వుంది. సంగీతం షుగర్ కోటింగ్‌ద్వారా పాటల్లో మాటలు సులువుగా బోధపడేటట్టువుండాలి. మాట్లాడుకునే భాషలో రాయడం అతికష్టం. ఆ భాషని మించిన 'సాహిత్యం' లేదు.

Secretary, President లాంటి designations వుంటే సంస్థకోసం ఎక్కువగా పనిచేసే వాళ్ళకే అవి వుండాలిగాని, ఈ అసమానవర్గ సమాజంలో ఎలాగో పేరుకొట్టేసి వాళ్ళకి పై designations అదనంగా తగిలించి వాళ్లకి మరింత పేరువచ్చే ప్రక్రియగా వుండకూడదు. సంస్థలో చేరడానికి నిబంధనలు పెట్టకూడదు. చేరేక చాలా మంది మారుతారు. బడిలో చేరేకే కద అఆ ఇఈలు నేర్చుకుంటారు? ఏ మార్క్స్‌ని చదవ కపోయినా ఆ భావాలు వాటంతట అవి పుట్టుకొచ్చే రోజులివి. సమ సమాజాన్ని కోరే వారు కూడా మార్క్స్‌ని హీరో వర్షిప్ చెయ్యకూడదు. అలాగే లెనిన్, స్టాలిన్, మావో లని కూడా.

నిజమైన సమసమాజం రావాలంటే కనీసం 90% ప్రజల సహకారం అవసరం. Individual genius, merit ఓ హంబగ్ అని గుర్తించ లేకపోయినా, సమసమాజా నికి వ్యక్తి ఘనత (ఏ రంగమైనా సరే) గొప్ప అడ్డుగా వుంటుంది.

— 21 స్ట్ సెంచరీ రైటర్స్

వాక్యాలు emphatic గా రాసినా ఇవి సూచనలు మాత్రమే.

ఏడవ ప్రశ్నకి ఎంతైనా రాయొచ్చుగాని, మా time ని మీ పత్రికలో జాగాని దృష్టిలో వుంచుకుని ఇంతటితో తెమిల్చేసేము.

— నిష్టల వెంకటరావు

1. విరసం ఆవిర్భవం నాటి చారిత్రిక పరిస్థితుల దృష్ట్యా విరసం ఏర్పడటం సరియైనదే. తెలంగాణా పోరాటం తర్వాత ఏ రచయితల సంఘమూ పీడితజన పోరాటాలను గాని, సమస్యలనుగాని, సంస్కృతినిగాని తమ రచనలద్వారా ప్రచారము చేయక పోగా బూర్జువావర్గ భావవాద కవిత్వంలో పూర్తిగా కూరుకొనిపోయాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాల ఊపుతో బూర్జువావర్గ వ్యాపార సంస్కృతిని ఎదిరించి పోరాడే ఒక రచయితల సంఘము సకాలంలో విరసంగా పుట్టి తన రచనలద్వారా పీడిత ప్రజల పోరాటాలను, సమస్యలను, సంస్కృతిని, కళలను వెలుగులోకితీసుకొచ్చే ప్రయత్నంలో అనేక ఒడుదుడుకులకు లోనవుతూ తన చారిత్రిక కర్తవ్యాన్ని కొంతవరకు నిర్వర్తించ గలిగింది.

2. ఎమర్జన్సీకి పూర్వం విరసం ఒక రాజకీయ పార్టీకి వేదికగా ఉపయోగపడిం దనుటలో కొంతవరకు నిజం వున్నదేమోననే అనుమానం వున్నది. అనంతపురం విరసం మహాసభలు జరిగినప్పుడు ప్రేక్షకులుగా మేము ఇవి విప్లవ రచయితల సభలా? లేక విప్లవ పార్టీల సభలా? అని అనుకోటం జరిగింది. ఒక విప్లవ పార్టీ డామినేషన్ ఆ సభలలో స్పష్టంగా కొట్టొచ్చినట్లు కన్పించింది. విరసం సెక్టేరియన్ ధోరణిలోకి కొట్టుకుపోతూంది అని బాధపడ్డాం. పై ధోరణుల నుండి విరసం బయటపడాలి.

3. ఎమర్జన్సీలో విరసంలో చురుకైన రచయితలందరూ జైళ్లలో వున్నందున విరసం చేయగలిగింది నామమాత్రమే. విరసంలో ఎందుకూ కొరగాని పోజులరాయుళ్ల సంఘంనించి బహిష్కరించ బడటం సంతోషించదగ్గ విషయం. ఎమర్జన్సీలో విరసం సంస్థగా మనగలగటం గొప్ప విశేషం. విరసం కొరకు అనేక కష్టనష్టాలకోర్చి వారి కుటుంబాలు ఇబ్బంది పడ్తున్నా, దాని అభివృద్ధి కొరకు పాటుపడిన విప్లవ రచయిత లందరూ ఇతర రచయితలకు ఆదర్శప్రాయులు.

4. విరసంకు రాజకీయాలు తప్పకుండా వుండాలి- అయితే అవి బూర్జువావర్గ రాజకీయాలా? పీడితవర్గ రాజకీయాలా? అన్నప్పుడు విరసం తప్పకుండా పీడితవర్గ రాజకీయాలను స్వీకరిస్తుంది- ఎందుకంటే దాని ఆవిర్భావపు పునాది అదే కాబట్టి. అయితే విరసం పాక్షిక రాజకీయ ధోరణులు విడనాడి "మార్క్సియన్" కమిట్మెంటు గల కవులందరికీ తనలో స్థానం కల్పించి సంస్థాపరంగా విస్తృత ప్రాతిపదిక మీద పనిచేయగలగాలి. అంటే వివిధ విప్లవ పార్టీల రాజకీయ ధోరణులు సంస్థలో తలెత్త గూడదు.

5. ప్రజా సాహిత్యానికి, సంస్కృతికి పాటుపడటంలో విరసం కొంత వరకు కృషి చేసింది. నాటకం, నాటిక, బుర్రకథలు, జానపద బాణీలు విరసం ఎక్కువగా సృష్టించవలసి వున్నది. మా భూమి, ముందడుగు, భూమికోసం వంటి నాటకాలు ఇంతవరకు రాయబడలేదు. సంస్థ పుట్టి 8 సంవత్సరాలైనా సరియైన నవలలు రాక పోవటం లోపమే. సామాన్య ప్రజల భాషను తమ రచనలలో వాడేవారు విరసంలో తక్కువ. ఆయా ప్రాంతాల జానపద బాణీలు రావలసి వున్నది. తెలంగాణా, విశాఖ లకు గద్దర్, వంగపండు ఆ లోటును తీర్చారు. కోస్తా జిల్లాల బాణీలు ఇంతవరకు రాలేదు. వచ్చినా బహు తక్కువ, అవి ప్రజలకు దూరంగానే వున్నాయి- ఆలోటును పూర్తి చేయాలి.

6. విరసంలోని ప్రతి సభ్యునికి ప్రవర్తనా నియమావళి వుండాలి. ముఖ్యంగా సభ్యుల నైతిక ప్రవర్తనను గమనించాలి. "మార్క్సియన్" కమిట్‌మెంటు అన్నపుడు ప్రతిసభ్యుడూ మార్క్సిస్టు ఫిలాసఫీకి మూడు ప్రధాన అంగాలయిన గతితార్కిక భౌతిక వాదము, చారిత్రిక భౌతికవాదము, వర్గపోరాటమూ అంటే ఏమిటో కనీసం తెలుసు కొని వుండాలి. అవి తెలియకుండా రచయిత విప్లవ రచయితగా విరసంలో వుండలేడు. ప్రతి సభ్యుడూ తన రచనలకు సంబంధించిన "వర్క్ రిపోర్టు" విరసంకు ఇవ్వాలి.

7. స్థానిక ప్రజా సమస్యలలో సభ్యులు పనిచేసి ఆ సమస్యలపై రచనలు తీసు కొని రావాలి. ప్రజా సమస్యలయెడ విరసం వైఖరి ఏమిటో ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలి. విరసం జాతీయ స్థాయి సంఘంగా వృద్ధి చెందటానికి కృషి చేయాలి. విరసం ఇతర ప్రజా సంఘాల, పార్టీల పలుకుబడులకు లోనుకాకూడదు. "మార్క్సియన్" కమిట్‌మెంటు గల కవులందరినీ సమీకరించటంలో విరసం తానుగా చొరవతో కృషిచేయాలి. అవసరమైతే ముఖాముఖి చర్చలు జరపాలి. విరసంకు "మార్క్సియన్" కమిట్‌మెంటు లేకపోతే అది కలగూర గంపగా మిగులుతుంది. అరుణోదయ, జననాట్య మండలుల విషయంలో విరసం వైఖరి ఏమిటో ప్రజలకు తెలియాలి. నాట్యమండలులు విరసంకు అనుబంధంగా వుండాలంటె ఒక కొత్తపేరు పెట్టాల్సిన అవసరముంది. విరసం విశాల ఐక్యవేదికకు ఏదీ అడ్డంకు కాకూడదు- (అంటే రెవల్యూషనరీ కంటెంటు పోకుండా).

– అడపాల వెంకటేశ్వర్లు
చీరాల

సృజన వద్ద దొరికే పత్రికలు

1.	అరుణతార - విరసం త్రైమాసిక (సంవత్సర చందా 10 రూపాయిలు)	3-00
2.	క్రాంతిపథం	0-50
3.	రాడికల్	0-50
4.	మార్పు - బులెటిన్	0-50

'పదునెక్కిన పరిజాకవి'

చెరబండరాజు పాటలు

జన్మ హక్కు

వెలువడింది

వెల : 1-50

ప్రతులకు: 1. చెరబండరాజు, 2-2-899, అంబర్ పేట
హైదరాబాద్ - 13

2. సృజన, హనుమకొండ 506 001

నగ్నముని, సిహెచ్. మధు, స్మైల్, చెరబండరాజు, కె. శివారెడ్డి, దేవిప్రియ, నిఖిలేశ్వర్, నందిని సిధారెడ్డి, శివసాగర్, సలంద్ర, నిజం, జ్వాలాముఖి, జైరాం, రామా చంద్రమౌళి, అల్లం రాజయ్య, ఎన్.కె., వడ్డెపల్లి సుధాకర్, నారా, టంకశాల అశోక్, వి.బి. గద్దర్, వరవరరావు- మరి 30 మంది రచయితల

కవితా సంకలనం

జలపాతం

సంపాదకుడు : కాళోజీ

నాలుగు రూపాయలు

ప్రతులకు: అశోక్
ప్రగతి సాహితి, 009 - కావేరి
జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ
న్యూ ఢిల్లీ - 67

SRJANA Telugu Monthly June 78 H/WL-10

Regd. No. with Registrar of News Papers 10953/67